ఐటీ హబ్‌గా విశాఖ
నేటి నుండే కాగ్నిజెంట్ కార్యకలాపాలు ప్రారంభం
#ChooseSpeedChooseAP
రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 129 | విజయవాడ, శుక్రవారం 12 డిసెంబర్ 2025 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 12 December 2025 | Rs

ఐటీ హబ్‌గా విశాఖ
నేటి నుండే కాగ్నిజెంట్ కార్యకలాపాలు ప్రారంభం
#ChooseSpeedChooseAP
రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

ఐటీ హబ్‌గా విశాఖ

నేటి నుండే కాగ్నిజెంట్ కార్యకలాపాలు ప్రారంభం

#ChooseSpeedChooseAP

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబు నాయుడు
గౌ॥ ఐటీ, ఎలక్ట్రానిక్స్ & విద్యాశాఖల మంత్రి
శ్రీ నారా లోకేష్ గార్లచే

విశాఖలో నేడు కాగ్నిజెంట్ కార్యాలయానికి ప్రారంభోత్సవం
మరియు 9 ఐటీ, ఐటీ ఆధారిత సర్వీస్ సంస్థల
నూతన కార్యాలయ భవనాలకు శంకుస్థాపన

తేదీ : డిసెంబర్ 12, 2025 సమయం : ఉదయం 9:00 గంటలకు
స్థలం : ఐటీ జోన్, మధురవాడ

ఈ సంస్థల ద్వారా
రూ.3,740.31 కోట్ల పెట్టుబడులు
41,967 ఉద్యోగాలు

cognizant · SATTVA · motherson · FLUENTGRID · ACN · Nonrel · Tech Tammina · imaginnovate · QUARKS

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు

అమరావతి బాలోత్సవం ముగింపు సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

పిల్లల ఆలోచనలకు అనుగుణంగా
తల్లిదండ్రులు వ్యవహరించాలి

- మాజీ ఎమ్మెల్సీ కెవిఎస్ లక్ష్మణరావు
- దేశభక్తి, జానపద నృత్యాలతో అలరించిన విద్యార్థులు
- విజయవాడ, విశాఖలో ముగిసిన బాలోత్సవాలు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం), కృష్ణాజిల్లా

పిల్లల అభిరుచి, ఆసక్తి, ఆలోచనలకు అనుగుణంగా తల్లిదండ్రులు వ్యవహరించాలని మాజీ ఎమ్మెల్సీ కెవిఎస్ లక్ష్మణరావు అన్నారు. అమరావతి బాలోత్సవం 8వ పిల్లల పండుగ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం విజయవాడలోని సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగింది. లక్ష్మణరావు మాట్లాడుతూ, నేడు రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు మార్కులు, గ్రేడ్, ర్యాంకులు, నీట్, ఐఐటిలపైనే శ్రద్ధ చూపుతున్నాయని, పిల్లల మానసిక వికాసానికి ప్రాధాన్యత ఇవ్వడంలేదని అన్నారు. పిల్లల్లో మానసిక వికాసాన్ని పెంపొందించడానికి అమరావతి బాలోత్సవం విశేష కృషి చేస్తోందని తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా నిరంతరం బాలోత్సవాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అమరావతి బాలోత్సవం స్ఫూర్తిగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా 40 చోట్ల బాలోత్సవాలను నిర్వహిస్తున్నారని, త్వరలో తెనాలి, పెదపాడు నందు బాలోత్సవాలను నిర్వహిస్తామని అన్నారు. మూడువేల మందితో ప్రారంభించిన బాలోత్సవం నేడు 16 వేల మంది విద్యార్థులతో నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. కొత్తగూడెం బాలోత్సవం వ్యవస్థాపకులు డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక వికాసనం, సజనాత్మకతను పెంపొందించడానికి బాలోత్సవం ఉపయోగపడతాయని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన బాలోత్సవం ప్రధాన కార్యదర్శి ఆర్ కొండలరావు మాట్లాడుతూ గతం కంటే ఈ ఏడాది ఎంతో భిన్నంగా జరిగాయన్నారు. అత్యధికంగా 16,500 మంది విద్యార్థులు వివిధ అంశాలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ గ్రహీత డాక్టర్ వెన్న వల్లభరావు, బాలోత్సవ్ గౌరవాధ్యక్షులు చలువాది మల్లికార్జునరావు, అధ్యక్షులు ఎస్‌పి రామరాజు , మంగళగిరి, తాడేపల్లి బాలోత్సవం అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, నిర్వహణ కమిటీ సభ్యులు పిన్నమనేని మురళీ కృష్ణ, డాక్టర్ విద్యాకన్నా, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం అధ్యక్షులు రావి శారద తదితరులు పాల్గొన్నారు.

విశాఖ నగరంలోని సెయింట్ ఆంథోనీ తెలుగు మీడియం ప్రైమరీ పాఠశాలలో విశాఖ బాలోత్సవం- 2025 మూడవ రోజు గురువారం కన్నుల పండుగగా ముగిశాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని బాలోత్సవ వేదికను రంగరించారు. పిల్లల్లో సృజనాత్మకత, చాతుర్యం, భాషా నైపుణ్యాలు, శాస్త్రీయ ఆలోచనలను వెలికితీయడంపై దృష్టి సారించే అంశాలపై నిర్వహించిన పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. సాంస్కృతిక విభాగంలో దేశభక్తి, జానపద, క్లాసికల్ నృత్యాలతో సందడి చేశారు.

'ఉపాధి' వేతనాల బకాయిలు తక్షణమే చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధి పథకం వేతనదారులకు బకాయిలు తక్షణమే అందజేయాలని, రెండుపూటల పని, ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌తో హాజరు నమోదు విధానాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వ్యవసాయ రంగంలో యంత్రాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక వలసలు వెళుతున్న వ్యవసాయ కార్మికులకు తక్షణమే ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం కింద పనులు ప్రారంభిచాలని సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన వినతి పత్రాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌కు మెయిల్ చేసినట్లు పేర్కొన్నారు.

మన రాష్ట్రంలో దాదాపు 62 లక్షల మంది పేద కుటుంబాలు ఉపాధి హామీ పథకంలో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాయన్నారు. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, ఈ చట్టానికి నిధులు తగ్గించడం, ఉపాధి హామీలో కొత్త కొత్త విధానాలను ప్రవేశపెట్టడంతో వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆరు నెలల కిందట చేసిన పనులకు నేటికీ వేతనాలు అందక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల వలే ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌తో హాజరు విధానం ప్రవేశపెట్టడం వల్ల కొండల్లో, గుట్టల్లో నెట్ సౌకర్యం లేక గంటల తరబడి వేచి చూసినప్పటికీ, కొన్ని సందర్భాలలో గైర్హాజరు అని నమోదు అవుతుందన్నారు. అతి తక్కువ వేతనం చెల్లిస్తూ రెండు పూటలా పని చేయాలని నిబంధనలు విధించడం వల్ల ఉదయం 6 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పని ప్రదేశంలో ఉండాల్సి వస్తుందని తెలిపారు. ఈ ఏడాది కాలంలో ఉపాధిలో తీవ్రైన విధానాలు ప్రవేశపెట్టడంతో లక్షలాది మంది ఈ పథకానికి దూరమవుతున్నారని చెప్పారు. పనికి రావడం లేదని 18 లక్షల మందికిపైగా జాబ్ కార్డులను రద్దు చేశారన్నారు. ఈ ప్రభుత్వాలు పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుందన్నారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, కమిషనర్‌ను అపాయిట్మెంట్ కోరగా రెండు నెలలుగా అనుమతి ఇవ్వలేదన్నారు. కార్మికుల సమస్యలపై స్పందిచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఇఆర్‌సి ప్రతిపాదనలపై సిఎం స్పందించాలి

- పిసిసి చీఫ్ వై.ఎస్ షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు చిత్తశుద్ధి ఉంటే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) రూపొందించిన ప్రతిపాదనలపై తక్షణమే స్పందించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రూ.15 వేల కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరిస్తున్నట్లు ప్రకటన చేయాలని కోరారు. గతంలో ప్రజలపై మోపిన మరో రూ.15 వేలు కోట్ల సర్దుబాటు ఛార్జీలను సైతం రద్దు చేయాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు. విద్యుత్ చార్జీల పెంపుపై ఎపిఇఆర్‌సి ప్రతిపాదనలకు, ముఖ్యమంత్రి ప్రకటనలకు పొంతన లేదన్నారు. రూ.15,651 కోట్ల మేర చార్జీల వడ్డనకు ఎపిఇఆర్‌సి సర్వం సిద్ధం చేస్తుంటే, బిల్లులు పెంపుపై ప్రజాభిప్రాయానికి ప్రకటన ఇచ్చినా, చార్జీల భారం పడదని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు. అధికారం చేపట్టిన ఏడాదిన్నరలోనే జనాలకు సర్దుబాటు పేరుతో గుండెపోటు తెప్పించారు. చంద్రబాబు మాటలు నమ్మి ఓట్లు వేసిన పాపానికి రాష్ట్ర ప్రజలకు ఏడాదికో హై టెన్షన్ షాక్ ఇస్తున్నారని విమర్శించారు.

గంజాయి నుంచి కాపాడుకుందాం

- యుటిఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'భావిభారత పౌరులను గంజాయి మహమ్మారి నుంచి కాపాడుకుందాం' పేరుతో యుటిఎఫ్ పోస్టర్‌ను ఆవిష్కరించింది. మాజీ ఎమ్మెల్సీ కెవిఎస్ లక్ష్మణరావుతో కలిసి ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ విజయవాడలో గురువారం ఆవిష్కరించారు. గంజాయి బారి నుంచి విద్యార్థులు, యువతను కాపాడడం ద్వారా రాష్ట్ర భవిష్యత్‌ను రక్షించుకుందామని వారు పిలుపునిచ్చారు. గతంలో చాటుగా సాగిన గంజాయి ఇప్పుడు రోడ్లపై వీరవిహారం చేస్తోందని, అభం, శుభం తెలియని పిల్లల్ని సైతం బలి తీసుకుంటోందని తెలిపారు. అడ్డొచ్చిన వారిపై గంజాయి మాఫియా దాడులు చేయడమే కాక ప్రాణాలు సైతం తీస్తోందని విమర్శించారు. గతంలో సిగరెట్ రూపంలో ఉండేదని, ఇప్పుడు చాక్లెట్, ఫెవికిక్ రూపంలో పాఠశాలలు, కళాశాలలు దగ్గరలో దొరకడం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో గంజాయి విక్రయాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న చర్యలు వారిని నిరోధించలేకపోతున్నాయన్నారు. విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని, గంజాయి అలవాటు నుంచి దూరం చేసి, మంచి పౌరులుగా మార్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. పాఠశాల పరిసరాల్లో ఎక్కడైనా విక్రయాలు జరిగితే స్థానిక పోలీసులకు, అధికారులకు చెప్పి నియంత్రించే బాధ్యత కూడా తీసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు ఎంత బిజీగా ఉన్నా పిల్లలతో స్నేహంగా ఉండాలని, వారి రోజువారీ వ్యాపకాలు, మిత్రులను పరిశీలించి, ఎలాంటి మార్పు కనిపించినా మాట్లాడాలని తెలిపారు. అవసరమైతే కౌన్సిలింగ్ ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎస్పి మనోహర్‌కుమార్, ప్రచురణల విభాగం చైర్మన్ ఎం హనుమంతరావు, సహాధ్యక్షులు ఎఎన్ కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్ఐ జాతా ప్రారంభం

గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ : మాజీ ఎంఎల్‌సి విఠపు

ప్రజాశక్తి - నెల్లూరు

గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలించేందుకు ఎస్ఎఫ్ఐ ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని భవిష్యత్తులో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభకు గంజాయి మాఫియా చేతిలో అమరుడైన కె.పెంచలయ్య స్మారక జ్యోతి, ప్రచార రథానికి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. తిరుపతిలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభ నేపథ్యంలో ఈ జాతా ఇక్కడ నుంచి బయలు దేరింది. నెల్లూరు నగరంలోని విఆర్‌సి సెంటర్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేడు యువత విద్యార్థి దశ నుంచి గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటోందన్నారు. మత్తుకు బానిసలు కావడం వల్ల విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతున్నారన్నారు. అనునిత్యం విద్యాసమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ భవిష్యత్తులో మరో అడుగు ముందుకు వేసి గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల మాఫియాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నెల్లూరు నగరంలో ఇటీవల గంజాయి మాఫియాల చేతిలో దారుణంగా హత్య చేయబడిన ప్రజానాట్యమండలి కళాకారుడు పెంచలయ్య స్మారక జ్యోతిని తిరుపతిలో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభకు తీసుకెళ్లి రాబోవు రోజుల్లో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించేందుకు అవసరమైన ఒక ప్రణాళికను రూపొందించేలా తీర్మానించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తీసుకున్న 'డ్రగ్స్, గంజాయి అంతం - ఎస్ఎఫ్ఐ పంతం' అనే నినాదంతో రాబోయే రోజుల్లో ప్రత్యేక ప్రణాళికతో జిల్లా విద్యార్థి లోకాన్ని చైతన్యపరిచేందుకు ఉద్యమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.త్రివిక్రమ్, వెన్ను నరేంద్ర, జిల్లా నాయకులు సుమంత్, అర్థం, పవన్, అస్మత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.పి.నరసింహ, ఎం.వి.రమణ, డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి జి.చైతన్య, రూరల్ నాయకులు రాజా, తదితరులు పాల్గొన్నారు. ఈ జాతా నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి, తిరుపతి చేరుకుంది.


జాతా ప్రారంభించి మాట్లాడుతున్న విఠపు బాలసుబ్రహ్మణ్యం

పెట్టుబడులు పెడతాం

- మంత్రి జనార్ధన్‌రెడ్డితో పలు సంస్థల ప్రతినిధులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డితో పలు సంస్థల ప్రతినిధులు భేటీ అయి, వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రిని త్సల్లా ఏరో స్పేస్, వెక్రోస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎక్సో డ్రోన్ సిస్టమ్స్ సంస్థల ప్రతినిధులు గురువారం కలిశారు. రాష్ట్రంలో డ్రోన్, ఏరో స్పేస్ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న ఈ సంస్థల ప్రతినిధులు పెట్టుబడి ప్రతిపాదనలు మంత్రికి సమర్పించారు. వచ్చే ఐదేళ్లలో రూ.500 కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు త్సల్లా ఏరో స్పేస్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. రాష్ట్రంలో డ్రోన్ ఉత్పత్తి యూనిట్, బేట్ స్టేషన్ ఏర్పాటుకు వెక్రోస్ టెక్నాలజీస్ సంస్థ ఆసక్తి చూపుతోంది. రాష్ట్రంలో డ్రోన్ శిక్షణ, ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు ఎక్సో డ్రోన్స్ సంస్థ ఆసక్తి కనబరుస్తోంది.

పార్టీని బలోపేతం చేయాలి

- టిడిపి నేతలతో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రతి పోలింగ్ బూత్‌లో బలాబలాలు చూసుకొని పార్టీని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. సమర్థవంతమైన నాయకత్వం ఉన్న చోట ఓట్లు ఎక్కువగా వస్తాయని చెప్పారు. టిడిపి కార్యాలయంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమానికి వచ్చిన టిడిపి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో కాఫీ కబుర్లు పేరుతో గురువారం ఆయన మాట్లాడారు. నేతలు, కార్యకర్తలను కలిసేందుకు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గతంలో టెక్నాలజీ ఉండేదని, ఇప్పుడు చాలా పీక్‌కు వెళ్లిందని అన్నారు. అన్నదాత సుఖీభవ, దీపం-2, స్త్రీశక్తి పథకం, తల్లికి వందనం పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. మెజారిటీ మహిళలు పార్టీకి ఓటు బ్యాంకులా మారేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని చెప్పారు. సమన్వయంతో పనిచేసి క్రమశిక్షణగా మెలగాలని తెలిపారు. ప్రతిపక్షంలో ఎంత పట్టుదలతో పనిచేశారో ఇప్పుడు అంతకుమించిన స్థాయిలో పనిచేయాలని, చేసిన పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. సమావేశం అనంతరం జిల్లా పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎంపికపై ఆయా జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులతో సమావేశమయ్యారు.

ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరించిన సిఎం

ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ ఆవిర్భవించి 50 ఏళ్లు అయిన సందర్భంగా నిర్వహిస్తున్న స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయానికి గురువారం విచ్చేసిన ముఖ్యమంత్రిని మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుఖ్ షుబ్లీ గురువారం కలిశారు. ఉర్దూ అకాడమీ ఏర్పడి 50 ఏళ్లయిన సందర్భంగా సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్ పేరుతో నిర్వహిస్తున్న వారోత్సవ కార్యక్రమాల వివరాలను మంత్రి ఫరూక్ సిఎం వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహించి ఉర్దూ భాషాభివృద్ధికి, ద్వితీయ భాషగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రణాళికా బద్ధమైన చర్యలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు.

పత్తి మిల్లులో భారీ అగ్నిప్రమాదం

రూ.కోట్లలో ఆస్తి నష్టం

కాలి బూడిదైన పత్తి నిల్వలు

ప్రజాశక్తి - ఆదోని (కర్నూలు జిల్లా)

కర్నూలు జిల్లా ఆదోని జిన్నింగ్ మిల్లుల్లో వరుసగా అగ్ని ప్రమాదాలు జరుగుతుండటంతో యజమానులు బెంబేలెత్తుతున్నారు. ఆదోని శివారులో ఉన్న ఎన్‌డిబిఎల్ పత్తి జిన్నింగ్ మిల్లులో గురువారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుదాఘాతంతో మిల్లులో మంటలు చెలరేగాయి. దీంతో భారీగా నిల్వ చేసిన పత్తిదూది బేళ్లు కాలి బూడిదయ్యాయి. యజమాని బత్తిని కుబేర్‌నాథ్ ఫైర్ సిబ్బందికి సమాచారమిచ్చారు. మంటలు విస్తరిస్తుండటంతో నాలుగు ఫైర్ ఇంజన్ల ద్వారా మంటలను అదుపు చేయించామని, అయినా మంటలు అదుపు చేయడం కష్టమైందని ఫైర్ ఆఫీసర్ రామాంజనేయులు తెలిపారు. సుమారు రూ.5 కోట్ల ఆస్తి నష్టం వాటిల్లి ఉండవచ్చని ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు తెలిపారు. రెండు రోజుల క్రితం బసాపురం రోడ్డులో ఉన్న హరి కాటన్ మిల్లులో జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.2 కోట్ల నష్టం జరిగింది. దీంతో వరుస ప్రమాదాలతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

కొనుగోళ్ల నిలుపుదల

ప్రస్తుతం ఫ్యాక్టరీలో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు నిలుపుదల చేసినట్లు అధికారులు తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న వారు ఇబ్బందులు పడకుండా మరో ఫ్యాక్టరీకి పంపి కొనుగోళ్లు చేయిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రమాదం వల్ల సిసిఐ ద్వారా కొనుగోలు చేసి నిల్వ ఉంచిన పత్తి బేళ్లకు ఎలాంటి నష్టమూ జరగలేదని, సురక్షితంగా బయటికి తరలించి మరోచోట నిల్వ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అధికారి శ్రీనివాసులు తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ : అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పార్థసారథి ఘటనా స్థలానికి చేరుకుని యజమాని కుబేర్‌నాథ్‌ను పరామర్శించారు. ప్రభుత్వం నుంచి త్వరగా సహాయం అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

జిన్నింగ్ మిల్లు పరిశీలన

సంఘటనా స్థలాన్ని ఇన్‌ఛార్జ్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ పరిశీలించారు. యాజమాన్యంతో మాట్లాడారు. ఎన్‌డిబిఎల్, విఘ్నేశ్వరి, శ్రీశ్రీరామ, లక్ష్మీ చెన్నకేశవ, అభిరామ్, ధారశ్రీ, భవానీ, ఐశ్వర్య కాటన్స్‌లో అగ్ని ప్రమాద నివారణకు తీసుకునే చర్యలు, అగ్ని ప్రమాద అనుమతులు, విద్యుత్ అనుమతులను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా అగ్ని మాపక అధికారి అవినాష్ జయ సింహా, తహశీల్దార్ రమేష్, మార్కెట్ యార్డు సహాయ కార్యదర్శి కె.శాంత కుమార్, సహాయ అగ్ని మాపక అధికారి రామాంజనేయులు, విద్యుత్ శాఖ డిఇఇ నాగభూషణం ఉన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన విజయవాడ జోజినగర్ బాధితులు

బాధితులకు అండగా ఉంటాం

- విజయవాడ జోజినగర్ బాధితులతో జగన్
- వచ్చే వారం పర్యటిస్తానని హామీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ జోజినగర్‌లో ఇళ్ల కూల్చివేతకు గురైన బాధితులకు అండగా ఉంటామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇటీవల జోజినగర్లో 42 ప్లాట్లను అధికారులు కూల్చివేశారు. తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో తనను కలిసిన బాధితులతో జగన్ మాట్లాడుతూ వారం రోజుల్లో జోజినగర్ ప్రాంతంలో ఇళ్లు కూల్చివేసిన ప్రాంతాన్ని సందర్శిస్తానని చెప్పారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ వదిలేది లేదని అన్నారు. ఈ సందర్భగా బాధితులు మాట్లాడుతూ రెక్కల కష్టంతో 25 సంవత్సరాల క్రితమే తాము ఇళ్లు నిర్మించుకున్నామని, ప్లాట్ రిజిస్ట్రేషన్, ప్లాను, ఇంటి పన్ను, కరెంటు బిల్లులూ ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ వరకూ ప్లాట్ల జోలికి రావద్దని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని, అయినా డిసెంబర్ 3వ తేదీ వేకువజామున వందల మంది పోలీసులు వచ్చి ఒక్కసారిగా కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎంపిగానీ, ఎమ్మెల్యేగానీ తమను పరామర్శించేందుకు రాలేదని పేర్కొన్నారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల పట్ల ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని తెలిపారు. సామాన్లు బయటకు తెచ్చుకునే అవకాశం కూడా లేకుండా కూల్చివేశారని పేర్కొన్నారు. విజయవాడ ఉత్సవాలను పర్యవేక్షించడానికి తపనపడిన ఎంపి ఇళ్లు కోల్పోయిన వారిని పరామర్శించేందుకు సమయం కేటాయించడం లేదని విమర్శించారు.

అప్పన్న వేమిరెడ్డి ఉద్యోగి : పుత్తా శివశంకర్‌రెడ్డి

అప్పన్న అనే వ్యక్తి వేమిరెడ్డి దగ్గర పనిచేస్తున్న ఉద్యోగని, రెండేళ్ల నుండి అతని వద్ద జీతం తీసుకుంటున్నారని వైసిపి అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ విపిఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుంచి ప్రతినెలా ఒకటో తేదీన క్రమం తప్పకుండా అప్పన్నకు వేతనం జమ చేస్తున్నారని చెప్పారు.

ఎపిఎస్‌పిడిసిఎల్‌లో...
25 మంది ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలో 25 మంది అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటూ ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-1, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు-5, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ అసిస్టెంట్ ఇంజనీర్-13, జూనియర్ ఇంజనీర్-1, లైన్ ఇన్‌స్పెక్టర్ -1, లైన్‌మెన్-1, అసిస్టెంట్ లైన్‌మెన్- 2. ఎనర్జీ అసిస్టెంట్-1లపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. తిరుపతి సర్కిల్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ పి.ఉత్తన్నకు 2 ఇంక్రిమెంట్లను (క్యుములేటివ్) నిలుపుదల చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. తిరుపతి సర్కిల్‌లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.వసంతయ్యకు 2 ఇంక్రిమెంట్లను (క్యుములేటివ్) నిలుపుదల, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు/అసిస్టెంట్ ఇంజనీర్లు వివిఎస్ గిరి, ఎస్.మెహబూబ్ బాషా, లైన్ ఇన్‌స్పెక్టర్ టి.డి.లక్ష్మీపతి, లైన్‌మెన్ ఎన్.రాధా కృష్ణ, అసిస్టెంట్ లైన్‌మెన్ బి.దామోదరం, ఎనర్జీ అసిస్టెంట్ కె.లోకేష్‌లకు ఒక్కో ఇంక్రిమెంటును (క్యుములేటివ్) నిలుపుదల చేశారు. తిరుపతి సర్కిల్లో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సి.రవిచంద్రబాబు, ఎం.మోహన్ రావు, బి.వెంకటరమణ, వై.బాలగున్నయ్యలకు, కర్నూలు సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్లు వై.గర్జప్ప, ఎన్.మద్దిలేటిలకు ఒక ఇంక్రిమెంటును (వితౌట్ క్యుములేటివ్) ఎందుకు నిలుపుదల చేయకూడదో తెలపాలంటూ షోకాజ్ నోటీసును జారీ చేశారు. తిరుపతి సర్కిల్‌లోని అసిస్టెంట్ ఇంజనీర్ ఎంఎస్.ప్రసాద్, అసిస్టెంట్ లైన్‌మెన్ జి.సాంబశివలకు, కర్నూలు సర్కిల్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.ఖాజావలికి షోకాజ్ నోటీసును జారీ చేశారు. నెల్లూరు సర్కిల్‌లో ఎసిబికి పట్టుబడిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.శివశంకరయ్యకు, కర్నూలు సర్కిల్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.విశ్వశాంతి స్వరూప్, నెల్లూరు సర్కిల్‌లోని డిస్ట్రిక్ట్ స్టోర్స్, గూడూరులో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శంకరయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ బి.మల్లికార్జునలకు, తిరుపతి సర్కిల్లో అసిస్టెంట్ ఇంజనీర్ ఎల్.చలపతికి ఆర్టికల్స్ ఆఫ్ చార్జ్‌ను జారీ చేశారు. నెల్లూరు సర్కిల్‌లో జూనియర్ ఇంజనీర్ వి.వెంకటేశ్వర్లుపై విచారణ అధికారిని నియమించారు. కడప సర్కిల్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.రాజశేఖర్ రెడ్డి కోర్టు కేసుకు సంబంధించిన అప్పీల్‌ను సకాలంలో ఫైల్ చేయకపోవడంతో వివరణను సమర్పించాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు. నెల్లూరు సర్కిల్‌లో ట్రైనింగ్ సెంటర్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.హంజా నవాజ్ ఖాన్‌పై నివేదికను సమర్పించాల్సిందిగా నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. దీంతో పాటు క్రమశిక్షణా చర్యలపై మరో ముగ్గురు ఉద్యోగుల అప్పీళ్లను తిరస్కరించారు.

తెలుగు వైభవాన్ని చాటిచెపుతాం

- భాషా సంఘం చైర్మన్ త్రివిక్రమరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగు భాషా ఔన్నత్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసేందుకు అధికార భాషా సంఘం సారధిగా, వారధిగా పని చేస్తుందని మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం నూతన చైర్మన్ పి.త్రివిక్రమరావు పేర్కొన్నారు. విజయవాడలోని బెర్మ్ పార్కు సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో సంఘం చైర్మన్‌గా త్రివిక్రమరావుతో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం త్రివిక్రమరావు మాట్లాడుతూ.. తెలుగు భాషని కాపాడుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ యంత్రాంగంలో తెలుగు భాష ఉపయోగాన్ని పెంచడం వంటి కార్యక్రమాలపై అందరి సలహాలు, సూచనలు తీసుకుని ముందుకు సాగుతానని తెలిపారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించిన తెలుగు భాషకు ప్రత్యేకమైన స్థానం తీసుకొచ్చిన మండలి వెంకట కృష్ణారావు పేరును అధికార భాషా సంఘానికి పెట్టడం తెలుగు భాష పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఎపి నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్, టిడిపి నాయకురాలు నన్నపనేని రాజకుమారి, వాసిరెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ జనన, మరణ ధ్రువపత్రాల జారీపై విచారణ

- డిఎంహెచ్ఓ ఆదేశం
- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో నకిలీ జనన, మరణ ధ్రువపత్రాల జారీపై ప్రజాశక్తి ప్రచురించిన వార్తకు స్పందించిన జనన మరణాల జిల్లా రిజిస్ట్రార్, డిఎంహెచ్ఓ డాక్టర్ పిజె.అమృతం గురువారం విచారణకు ఆదేశించారు. 2017, 2018 కాలంలో ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో జనన, మరణాల నమోదు విభాగంలో సబ్ రిజిస్ట్రార్‌గా పని చేసిన తుంపాల రాజగోపాల్ అవినీతికి పాల్పడి లక్షల రూపాయలు లంచాలుగా తీసుకుని 89 నకిలీ జనన ధ్రువపత్రాలు, ఏడు నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లు, వాటిపై విచారణ చేయాలని కోరుతూ ఓ వ్యక్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆ వార్త ప్రజాశక్తి గురువారం ప్రచురించింది. దీనిపై స్పందించిన డిఎంహెచ్ఓ గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎఓ డాక్టర్ ఆర్.గంగాభవాని, కార్యాలయ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎన్.ఆనంద్ కుమార్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎం.కిషోర్‌బాబులతో విచారణ బృందాన్ని నియమించి, ఈ నెల 16న విచారణ చేయాలని, మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు.దీనిపై డిఎంహెచ్ఓ డాక్టర్ అమృతంను వివరణ కోరగా విషయం తన దృష్టికి రాలేదన్నారు. అయితే 24 గంటల్లో విచారణకు ఆదేశించడం చూస్తుంటే కార్యాలయ సిబ్బంది కావాలనే ఫిర్యాదును పది రోజులపాటు అధికారి దృష్టికి తీసుకు రాలేదన్నట్లు తెలుస్తుంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న తుంపాల రాజగోపాల్ గతంలో నకిలీ సర్టిఫికెట్ల విషయంలో సస్పెన్షన్‌కు గురై తిరిగి పోస్టింగ్ పొందినట్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొందటమే కాక, తిరిగి రెండోసారి జనన, మరణాల నమోదు ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్‌గా పోస్టింగ్ పొందారు. అధికారులు సరైన విచారణ చేసి నిజానిజాలు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని, అవినీతి జరిగినట్లు రుజువైతే నేరస్తులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

ఎస్ఐఆర్ పేరుతో ‘ఓట్ చోరీ’

- ఓట్ల తొలగింపునకు మేము వ్యతిరేకం
- పారదర్శకత, విశ్వసనీయతకే సవాల్‌గా ఇసి వైఖరి
- మీరు చట్టాలను మార్చవచ్చు, కానీ ప్రజల గొంతును అణచలేరు
- రాజ్యసభలో ప్రతిపక్షాల విమర్శలు

6

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 129 | విజయవాడ, శుక్రవారం 12 డిసెంబర్ 2025 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 12 December 2025 | Rs

తిలక్ వర్మ పోరాటం వృథా

- రెండో టి20లో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఓటమి

10

రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ఏడాదిలోపు చూపాలి
- రికార్డులను బ్లాక్‌చైన్‌లోని క్లౌడ్‌లో స్టోర్ చేయండి
- రూ.9514.63 కోట్లతో 506 ప్రాజెక్టుల నిర్మాణానికి ఆమోదం
- కేబినెట్‌లో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రులకు, అధికార యంత్రాంగానికి సూచించారు. చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగింది. సమావేశ నిర్ణయాలను సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖమంత్రి కొలుసు పార్థసారధి విలేకరులకు వివరించారు. ‘రికార్డుల ట్యాంపరింగ్, కుటుంబ వివాదాలు, గత ప్రభుత్వం చేసిన భూముల సర్వేలో రెవెన్యూ సమస్యలు ఉన్నాయి. రెవెన్యూ అధికారులు ఏడాదిలోపు వీటికి శాశ్వత పరిష్కారం చూపాలి. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా సరిచేసిన రికార్డులను బ్లాక్‌చైన్‌లోని క్లౌడ్‌లో స్టోర్ చేయాలి. ఆయా జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు ఈ రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టిసారించాలి’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని పార్థసారధి తెలిపారు. గృహ విద్యుత్ వినియోగం 200 యూనిట్లలోపు కలిగిన 27.2 లక్షల మంది బిసి వినియోగదారులకు రూ.20వేలు సబ్సిడీ ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదించిందని చెప్పారు. 2కిలోవాట్ వరకు సామర్థ్యం గల రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం అందించే రాయితీతో పాటు అదనంగా రాష్ట్రప్రభుత్వం ఈ రాయితీ ఇస్తుందన్నారు. ఇటీవల మహిళల ప్రపంచ కప్ సాధించిన టీమిండియాలో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన శ్రీచరణికి రాష్ట్రప్రభుత్వం తరపున రూ.2.5కోట్ల నగదు బహుమతితో పాటు కడపలో ఇంటి స్థలం, గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కేంద్రప్రభుత్వం రూపొందించిన మోడల్ ప్రిజన్స్-2023 చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా ‘ది ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ యాక్ట్-2025’ ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపామని,

కేబినెట్ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

దీనిని రానున్న శాసనసభలో ప్రవేశపెడతామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులకు మార్చి 16వ తేదీన మంజూరు చేసిన 3.64శాతం డిఎను 2023 జనవరి 1 నుంచి 2023 జులై 1వ తేదీ వరకు అమలు చేసేందుకు ఆమోదం తెలిపామన్నారు. గిరిజన సంక్షేమశాఖలో 417 మంది భాషా పండితులకు ఉద్యోగోన్నతికి ఆమోదం తెలిపామని చెప్పారు. ఎపి రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు పునరుద్ధరణను ఆమోదించామన్నారు. పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రతిపాదించిన రూ.15వేల కోట్ల విలువైన 14 పెట్టుబడులను ఆమోదించామన్నారు. ఈ కంపెనీలకు ప్రభుత్వం నుంచి భూముల ధర తగ్గింపు, స్టాంప్ డ్యూటీ మినహాయింపు, రాష్ట్ర జిఎస్టి మినహాయింపు, పెట్టుబడి సబ్సిడీ వంటి పలు ప్రోత్సాహకాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అమరావతిలో 7 క్వాంటం కంప్యూటింగ్ ప్రాజెక్టులకు, విజయవాడలో మూడు ఐటీ క్యాంపస్ ప్రాజెక్టులకు, నాయుడుపేటలో ఎలక్ట్రానిక్స్ తయారీ ప్రాజెక్టుల ఏర్పాటుకు అనుమతిచ్చామన్నారు. ఈ 11 ప్రాజెక్టుల ద్వారా రూ.1421.2 కోట్ల పెట్టుబడి, 3,057 ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులకు కూడా ప్రభుత్వం నుంచి పలు రాయితీలు అందిస్తామని వివరించారు. చిత్తూరు జిల్లా కుప్పంలో పలార్ నదిపై చెక్‌డ్యామ్ మరమ్మతు, పునర్నిర్మాణ పనులకు గతంలో ఆమోదించిన రూ.10.24కోట్లను రూ.15.96 కోట్లుగా సవరించామన్నారు. ఆపెక్స్ కమిటీ ఆమోదించిన రాష్ట్ర జలచర్య ప్రణాళికకు సంబంధించిన 506 ప్రాజెక్టుల కోసం రూ.9514.63 కోట్ల వ్యయంతో సవరిస్తూ పరిపాలన ఆమోదం తెలిపామన్నారు. అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్ ప్రాంతంలో లోక్‌భవన్ (రాజ్‌భవన్) నిర్మాణానికి గతంలో పిలిచిన టెండర్‌లో ఎల్1 బిడ్‌ను ఆమోదించేందుకు సిఆర్‌డిఎ కమిషనర్‌కు అధికారం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. అదేవిధంగా రాజధాని సీడ్ యాక్సిస్ రోడ్డు నుంచి ఎన్‌హెచ్-16తో అనుసంధానించే బ్రిడ్జి నిర్మాణ టెండర్‌ను ఎల్1 బిడ్‌ను ఆమోదించే అధికారం అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు అప్పగించామని చెప్పారు. ఈ సమావేశంలో సమాచార, పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ కెఎస్ విశ్వనాథన్ పాల్గొన్నారు.

భూ కేటాయింపులు

- నెల్లూరు జిల్లాలో చెవూరు గ్రామంలో మల్టీ మోడల్ రైల్ కార్గో టెర్మినల్ స్థాపనకు న్యూఢిల్లీకి చెందిన రామాయపట్నం కార్గో రిసెప్షన్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 153.77 ఎకరాలు కేటాయింపు.
- అటానమస్ మారిటైం షిప్‌యార్డు అండ్ సిస్టం సెంటర్ స్థాపన కోసం నెల్లూరులోని జువ్వలదిన్నె షిప్పింగ్ హార్బర్‌లో వాటర్ ఫ్రంట్ భూమి 7.58 ఎకరాలు, హార్బర్ భూమి 22 ఎకరాలు సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కంపెనీకి కేటాయింపు.
- విండ్ పవర్ ప్రాజెక్టు కోసం హెటిరో విండ్ కంపెనీకి కడప జిల్లాలో కొప్పోలు, చమలూరు, కోడూరు గ్రామాల్లో మొత్తం 60 ఎకరాలు బదిలీ.
- విశాఖపట్నంలోని పరదేశీపాలెం గ్రామంలో 0.24 ఎకరాల ప్రభుత్వ భూమిని, 0.50 ఎకరాల ఎపి హౌసింగ్ బోర్డు భూమిని ఆమోదా పబ్లికేషన్స్ ప్రైవేట్ లిమిటేడ్‌కు కేటాయింపు.
- విశాఖపట్నంలోని మధురవాడలో పివిఆర్ హాస్పిటాలిటీస్ కంపెనీకి 3 ఎకరాలు, మెగ్‌లాన్ కంపెనీకి 5 ఎకరాలు చొప్పున భూములు కేటాయింపు.

పరిశోధనలకు కేంద్రంగా క్వాంటం వ్యాలీ

- ముఖ్యమంత్రి చంద్రబాబు

8

ఎస్‌సి పారిశ్రామికవేత్తలపై వివక్ష తగదు

- సబ్సిడీ నిధులు తక్షణమే విడుదల చేయాలి
- ఇండిగో సమస్యకు కేంద్రమే కారణం
- అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి
- విలేకరుల సమావేశంలో వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎస్‌సి పారిశ్రామికవేత్తలకు ఇవ్వాల్సిన సబ్సిడీ నిధులను వెంటనే విడుదల చేయాలని, వారిపై వివక్ష తగదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. విజయవాడలోని బాలోత్సవ భవన్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవితో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో దళిత పారిశ్రామికవేత్తలకు గత మూడేళ్లుగా రావాల్సిన పారిశ్రామిక సబ్సిడీలను విడుదల చేయడం లేదని చెప్పారు. దీంతో విసిగిపోయిన వారందరూ మంగళగిరిలోని ఎపిఐఐసి ప్రధాన కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారని పేర్కొన్నారు. మహిళలు, పిల్లలు అందరూ వచ్చి అక్కడ ఆందోళనలో పాల్గొంటున్నారని వివరించారు. అయితే మహిళలు వాష్‌రూముకు వెళ్లేందుకు కూడా అక్కడ అనుమతి ఇవ్వడం లేదని, దీనికి కారణమైన ప్రభుత్వంపైనా, బాధ్యులపైనా ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని అన్నారు. దీనిపై మానవ హక్కుల కమిషన్లో ఫిర్యాదు చేయాల్సి ఉందన్నారు. వారికి ఇవ్వాల్సిన బకాయిలు విడుదల చేస్తే అక్కడ ఆందోళన చేయాల్సిన అవసరం ఉండదని చెప్పారు. మరోవైపు మూడేళ్లుగా వీరికి సబ్సిడీ విడుదల చేయడంలో వైసిపి, టిడిపి పాలకులు తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. ఇంటికో పారిశ్రామివేత్త తయారవ్వాలని చెబుతున్న చంద్రబాబునాయుడు ఆచరణలో అటువంటిదేమీ చేయకపోగా పూర్తి

నిరుత్సాహపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఇటీవల రూ.1100 కోట్లు పారిశ్రామిక సబ్సిడీ విడుదల చేసిన ప్రభుత్వం కియాకు రూ.250 కోట్లు, మిగిలినవి ఎమామి ఆగ్రోటెక్, టిజి వెంకటేష్ కంపెనీలు, అపోలోటైర్స్, ఇసుజు, అమర్‌రాజా, కెసిపి, సీమెన్స్ వంటి కంపెనీలకు ఇచ్చారని తెలిపారు. కొత్త యూనిట్లు ప్రారంభించారనే పేరుతో అన్ని రకాల సబ్సిడీలూ అందజేశారని అన్నారు. మరోవైపు బలహీనవర్గాలు, దళితులు, గిరిజనులు, చదువుకున్న నిరుద్యోగులు అప్పులు కట్టలేక అవస్థలు పడుతూ బతకలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. నిజంగా పారిశ్రామిక సబ్సిడీలు అందరికీ ఇవ్వాలని అనుకుంటే 2022 నుండి సీనియారిటీ ప్రకారం ఇవ్వాలని, అలా కాకుండా వారు అనుకున్న వారికి ఇస్తున్నారని అన్నారు. దీనిలో ప్రధానంగా ఎస్‌సి, ఎస్‌టిల పట్ల వివక్షత కనిపిస్తోందని, ఇది చిన్నది కాదని, కులవివక్షతకు మించిన, అస్పృశ్యతకు మించిన అస్పృశ్యతని అన్నారు. పరిస్థితి మిగతా 6లో

ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో

ఎస్ఐఆర్ గడువు పెంపు

- బెంగాల్‌లో మార్పు లేదు

న్యూఢిల్లీ : ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు గడువును ఎన్నికల కమిషన్ గురువారం పొడిగించింది. కొత్త గడువు ప్రకారం తమిళనాడుకు ఓటర్ల జాబితా ముసాయిదాను డిసెంబరు 19న ప్రచురించాల్సి వుంది. అలాగే అండమాన్ నికొబార్ దీవులకు, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లకు డిసెంబరు 23న, ఉత్తరప్రదేశ్‌కు డిసెంబరు 31న ప్రచురించాల్సి వుందని సవరించిన షెడ్యూల్ పేర్కొంది. కాగా పశ్చిమ బెంగాల్ విషయంలో ఎలాంటి మార్పు చేయలేదు. దీంతో తమిళనాడు, గుజరాత్‌లకు ఎన్యూమరేషన్ ఫారం అందచేయాల్సిన తుది తేదీ డిసెంబరు 14గా వుంది. అండమాన్, నికొబార్ దీవులు, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లకు డిసెంబరు 18 కాగా, ఉత్తరప్రదేశ్‌కు డిసెంబరు 26గా వుంది. గతంలో కేరళ షెడ్యూల్‌ను సవరించామని, ఎన్యూమరేషన్ ఫారాలను అందచేసే తేదీ డిసెంబరు 18 కాగా, ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురణ డిసెంబరు 23గా వుందని ఇసి పేర్కొంది.

గోవా, గుజరాత్, లక్షద్వీప్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందచేసేందుకు చివరి తేదీ గురువారంతో ముగిసింది. డిసెంబరు 23నిక్కడ ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రచురించాల్సి వుంది. ఈ ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు గడువు గురువారం(11వతేదీ) తోనే ముగిసింది. డిసెంబరు 16న ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రచురించాల్సి వుంది.



నెల్లూరు జైలుకు పిన్నెల్లి సోదరులు

5

భారత్‌పై మెక్సికో 50 శాతం టారిఫ్‌లు

- ట్రంప్ బాటలో దక్షిణాసియా దేశాలపై సుంకాలు

8

కరేబియన్ తీరంలో ఆగని అమెరికా దాడులు

6

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభకు తిరుపతి ముస్తాబు

- నేటి నుంచి ప్రారంభం
- తొలిరోజు మహాప్రదర్శన, బహిరంగ సభ
- నెల్లూరు నుంచి చేరుకున్న పెంచలయ్య స్మారక జ్యోతి

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభకు ప్రముఖ యాత్రా స్థలమైన తిరుపతి వేదికైంది. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఈ మహాసభకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి పాఠశాలలు మొదలు యూనివర్సిటీ స్థాయి వరకూ దాదాపు 500 మంది విద్యార్థులు ప్రతినిధులుగా హాజరు కానున్నారు. మహాసభ ప్రారంభ సూచికగా తిరుపతి ఎస్‌వి ఆర్ట్స్ కాలేజీ నుంచి శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమయ్యే మహాప్రదర్శన నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ వరకూ సాగనుంది. దీనిలో రాష్ట్ర నలుమూలల నుంచి ఐదు వేల మందికిపైగా విద్యార్థులు పాల్గొననున్నారు. అక్కడ జరగనున్న బహిరంగ సభకు ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్ష, కార్యదర్శులు ఆదర్శ్ ఎం.సాజి, శ్రీజన్ భట్టాచార్య హాజరు కానున్నారు. అనంతరం తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో జరగనున్న ప్రతినిధుల ప్రారంభ సభకు తమిళనాడు హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ కె.చంద్రు, కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్ఎఫ్ఐ అఖిల భారత మాజీ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు హాజరై ప్రసంగిస్తారు. మహాసభ నేపథ్యంలో తిరుపతి నగరం అంతా ఎస్ఎఫ్ఐ జెండాలతో అలంకరించారు. స్వాగత సుమాంజలి బ్యానర్లు ఏర్పాటు చేశారు. 40 ఏళ్ల తర్వాత తిరుపతిలో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలో గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను టిడిపి కూటమి ప్రభుత్వ అమలు చేయకపోవడం, ఒక దఫా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఎగ్గొట్టడడం, రూ.6,400 కోట్ల పెండింగ్ బకాయిలు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తదితర అంశాలపై చర్చించనున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్నకుమార్ తెలిపారు. నాణ్యమైన, సమానమైన విద్య అందరికీ అందించాలన్న లక్ష్యంతో భవిష్యత్తు పోరాటాల రూపకల్పన చేయనున్నట్లు చెప్పారు. జాతీయ నూతన విద్యా విధానం వల్ల పేద విద్యార్థులకు విద్య అందకుండా పోతోందన్నారు. విద్యార్థుల్లో పెడధోరణులను, డ్రగ్స్‌ను, మద్యాన్ని ప్రభుత్వమే నివారించాలన్నారు. గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడిన నెల్లూరుకు చెందిన పెంచలయ్య స్ఫూర్తితో ‘డ్రగ్స్ అంతం - ఎస్ఎఫ్ఐ పంతం’ అని కీలక పిలుపు ఇవ్వనున్నట్లు తెలిపారు. నెల్లూరు నుంచి బయల్దేరిన పెంచలయ్య స్మారక జ్యోతి గురువారం సాయంత్రం తిరుపతి చేరుకుంది. ఈ ‘జ్యోతి’ని విప్లవ స్ఫూర్తితో ప్రసన్నకుమార్, ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, భగత్ తదితరులు అందుకున్నారు.

నెల్లూరు నుంచి వచ్చిన పెంచలయ్య స్మారక జ్యోతి వద్ద ప్రసంగిస్తున్న ప్రసన్నకుమార్

ఉమర్ ఖలీద్‌కు మధ్యంతర బెయిల్

- రెండు వారాల్లో లొంగిపోవాలని షరతు

న్యూఢిల్లీ : ఢిల్లీ అల్లర్ల కేసులో అరెస్టయిన జెఎన్‌యు మాజీ విద్యార్థి ఉమర్ ఖలీద్‌కు ఢిల్లీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. సోదరి వివాహం నేపథ్యంలో రెండు వారాల (ఈ నెల 16 నుంచి ఈ నెల 29 వరకూ) బెయిల్‌ను అదనపు సెషన్స్ జడ్జి సమీర్ బాజ్‌పాయి మంజూరు చేశారు. రూ.20 వేల వ్యక్తిగత పూచీకత్తు, ఇదే మొత్తానికి మరో ఇద్దరు పూచీకత్తులను సమర్పించాలని జడ్జి ఆదేశించారు. అలాగే, ఉమర్ ఖలీద్ తన నివాసంలోనూ లేదా పేర్కొన్న వివాహ వేడుకలు జరిగే ప్రదేశాల్లో ఉండాలని జడ్జి ఆదేశించారు. అదేవిధంగా ఏ సాక్షిని సంప్రదించకూడదని, మొబైల్ ఫోన్ నంబర్‌ను దర్యాప్తు అధికారికి అందచేయాలని కూడా ఉమర్ ఖలీద్‌కు ఇతర షరతులు విధించారు. ఈ నెల 29వ తేదీ సాయంత్రం జైలు అధికారుల ముందు లొంగిపోవాలని ఖలీద్‌కు కోర్టు స్పష్టం చేసింది. గత ఏడాదిలోనూ మరొక వివాహానికి హాజరయ్యేందుకు ఖలీద్‌కు ఏడు రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. 2022లోనూ ఖలీద్‌కు ఇలాంటి ఉపశమనం లభించింది. కాగా, ఇదే కేసులో ఉమర్‌ఖలీద్, ఇతర నిందితులు దాఖలు చేసిన బెయిల్ పిటీషన్‌పై తీర్పును సుప్రీంకోర్టు బుధవారం రిజర్వులో ఉంచిన సంగతి తెలిసిందే.

‘తిరుప్పరంకుండ్రం’ను మరో అయోధ్యగా మారుస్తాం

- ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ హెచ్చరిక..
- మత సామరస్య స్థలాన్ని వివాదాస్పదం చేసే యత్నం
- తమిళనాడుపై సంఘ్ పరివార్ కన్ను

తిరుచ్చి : తమిళనాడులోని మతసామరస్యానికి చిహ్నంగా ఉన్న ఒక ప్రాంతాన్ని వివాదాస్పదం చేయడానికి ఆర్‌ఎస్‌ఎస్ ప్రయత్నిస్తోంది. ఆ రాష్ట్రంలోని తిరుప్పరంకుండ్రం పట్టణంలోని ఒక కొండమీద వివిధ మతాలకు చెందిన ప్రార్థనాలయాలు ఉన్నాయి. అయితే ఆ ప్రాంతాన్ని రెండో అయోధ్యగా చెబుతున్న ఆర్‌ఎస్‌ఎస్ అక్కడ మహా దీపం వెలిగించడానికి ప్రయత్నాలు చేస్తోంది. కొద్దిరోజుల క్రితం బిజెపి నాయకులు వేసిన పిటిషన్‌ను విచారించిన మధురై జడ్జి వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చారు. దీనిపై ఆ రాష్ట్రంలో తీవ్ర అభ్యంతరాలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం తిరుచ్చిలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ దీన్ని మరింత వివాదాస్పదం చేశారు. ప్రస్తుతం సబ్-జుడీషియరీలో ఉన్న ఈ సమస్యను జాతీయ స్థాయిలో తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనికోసం హిందువులందరూ కదలాలన్నారు. తమిళనాడులో హిందువులు మేల్కొంటే ఈ సమస్య ఇక్కడే పరిష్కారమవుతుందని లేనిపక్షంలో ఉద్రిక్తతలు, హింస చోటు చేసుకుంటాయని ఆయన హెచ్చరించారు.

మతాల పేరుతో చిచ్చుపెట్టేందుకే పిటిషన్ : విమర్శల వెల్లువ

తిరుప్పరంకుండ్రంలో అనేక ఏళ్లుగా సామరస్యంగా జీవిస్తున్న వివిధ మతాల ప్రజల మధ్య చిచ్చుపెట్టడానికే బిజెపి నాయకులు ఈ పిటిషన్ వేశారు. వీరికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. జస్టిస్ స్వామినాథన్‌పై అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదించాలని ఇండియా వేదిక ఎంపిలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖను కూడా సమర్పించారు. రాజకీయ భావజాలం ఆధారంగానే జడ్జి తీర్పులు ఇస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 217 (ఆర్టికల్ 124తో కలిపి) జస్టిస్ స్వామినాథన్ తొలగింపు కోసం తీర్మానాన్ని ప్రతిపాదించాలని కోరారు.

అమెరికాలో శాశ్వత నివాసానికి

గోల్డ్ కార్డ్ వీసా విక్రయాలు ఆరంభం

వాషింగ్టన్ : అమెరికాలో శాశ్వత నివాసం కావాలనుకునేవారికి గోల్డ్ కార్డ్ వీసా విక్రయాలను ట్రంప్ ప్రభుత్వం ప్రారంభించింది. తద్వారా తన ఇమ్మిగ్రేషన్ విధానంలో మార్పును తీసుకువచ్చింది. అన్ని రకాల వలసలపై పెద్ద ఎత్తున ఆంక్షలు విధించి వారిని ఆయా దేశాలకు తరలిస్తున్న నేపథ్యంలో అధిక నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులకు ఇది ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం దరఖాస్తుల స్వీకరణకు ఆన్‌లైన్ పోర్టల్ సిద్ధమైంది. అభ్యర్థులు ముందుగా 15వేల డాలర్లను ప్రాసెసింగ్ ఛార్జీగా చెల్లించాల్సి వుంటుంది. ఆ తర్వాత 10లక్షల డాలర్లను (9.04 కోట్ల రూపాయలు) గోల్డ్ కార్డ్ వీసా కోసం ప్రభుత్వానికి చెల్లించాల్సి వుంటుంది. ఈ చెల్లింపులను కంట్రిబ్యూషన్ లేదా గిఫ్ట్‌గా ప్రభుత్వం చెబుతుంది. దరఖాస్తు చేసుకున్న వెంటనే వారి నేపథ్యాన్ని ఫెడరల్ అధికారులు దర్యాప్తు చేసి అంతా సవ్యంగా వుంటే వారికి శాశ్వత నివాస హోదాను అమెరికా కల్పించనుంది. ట్రంప్ స్వయంగా దీన్ని ప్రకటిస్తూ ‘ప్రాథమికంగా ఇది గ్రీన్ కార్డే. అంతకంటే ఇంకా మెరుగైనది, శక్తివంతమైనది, పటిష్టమైన పంథా కలిగినది కూడా’ అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే ఇది సంపన్నులకే ఉపయోగపడుతుందని, ఎగువ మధ్య తరగతికి డాలర్ డ్రీమ్స్ దూరమైనట్లేనని పలువురు భావిస్తున్నారు.

కడప మేయర్ వైసిపికి ఏకగ్రీవం

- పాకా సురేష్ ఎన్నిక

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

కడప నూతన మేయర్‌గా పాకా సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కడప కార్పొరేషన్ సమావేశం హాలులో గురువారం ఉదయం 11 గంటల సమయంలో కార్పొరేటర్లతో జిల్లా జాయింట్ కలెక్టర్ అతిదిసింగ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొమ్మిది మంది టిడిపి కార్పొరేటర్లు, వైసిపికి చెందిన ఒక కార్పొరేటర్ గైర్హాజరయ్యారు. వైసిపికి చెందిన 37 మంది కార్పొరేటర్లు హాజరయ్యారు. మేయర్ పదవికి పోటీలో 47వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ పాకా సురేష్ ఒక్కరే ఉన్నారని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఇతరులెవరైనా పోటీ చేసే ఆలోచన ఉంటే తెలియజేయాలని కోరారు. ఎవరూ ముందుకు రాకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. దీంతో, సురేష్ నూతన మేయర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. ఆయనకు వైసిపి కార్పొరేటర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత మేయర్ తన ఛాంబర్‌కు చేరుకుని వైసిపి పెద్దల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఆయనను వైసిపి జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, మాజీ డిప్యూటీ సిఎం ఎస్‌బి అంజాద్ బాషా, డిప్యూటీ మేయర్-2 నిత్యానందరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, స్నేహితులు సన్మానించారు. ఆరు నెలల కిందట కడప ఎమ్మెల్యే ఆర్.మాధవికి కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో అప్పటి మేయర్ కె.సురేష్‌బాబు కుర్చీ ఏర్పాటు చేయక పోవడంపై వివాదం నెలకొంది. మేయర్ నిబంధనలను ఉల్లఘించారంటూ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఎమ్మెల్యే అప్పట్లో ఫిర్యాదు చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ యాక్టు-1955ను కూడా అతిక్రమించారని, ఆయన కుటుంబీకులు కాంట్రాక్టు పనులు చేస్తున్నారని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ చేపట్టింది. మేయర్ కుటుంబీకులు రూ.40 లక్షల మేర కాంట్రాక్టు పనులు చేపట్టినట్లు నిర్ధారించింది. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదించింది. ఈ నేపథ్యంలో సురేష్‌బాబును మేయర్ పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత నుంచి డిప్యూటీ మేయర్-1 ముంతాజ్ బేగం తాత్కాలిక మేయర్‌గా వ్యవహరించారు. ఇటీవల రాష్ట్ర ఎన్నికల కమిషన్ మేయర్ ఎన్నికపై నోటిఫికేషన్ విడుదల చేసింది. జాయింట్ కలెక్టర్ గురువారం ఈ ఎన్నిక నిర్వహించారు.

పాకా సురేష్

సంపాదకీయం

కనీస గౌరవమేదీ?

ముప్పయ్ ఏళ్లకు పైగా ప్రభుత్వ, ప్రైవేటురంగ సంస్థల్లో సేవలందించి, ఉద్యోగ విరమణ అనంతరం కేవలం పింఛను మీదనే ఆధారపడి జీవించే వారి పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అమానుషంగా ఉంది. వయసు పెరిగి, ఆరోగ్య భద్రత అవసరాలు పెరిగిన తరుణంలో పాలకులు కనీస ఆసరా అందించని దుస్థితి శోచనీయం. ఏ దేశంలోనైనా సీనియర్ సిటిజన్లు ఎంత ఆరోగ్యంగా, ఎంత ఆనందంగా జీవిస్తే– ఆ దేశం అంత ఉన్నత సమాజంగా రూపుదిద్దుకున్నట్లు భావించవొచ్చు. మన దేశంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో పనిచేసి, రిటైరైన వారు పొందుతున్న కనీస పింఛను వెయ్యి రూపాయలు. ఇంత తక్కువ మొత్తంతో ఏ ఒక్కరైనా నెల రోజుల కనీస అవసరాలు తీర్చుకోగలరా? ఆరోగ్య సంరక్షణ చేసుకోగలరా? ఈ కనీస మొత్తాన్ని కాస్త పెంచమని ఏళ్ల తరబడి పింఛనుదారులు మొర పెట్టుకుంటున్నా– మోడీ సర్కారు కనికరించటం లేదు. ఈ అభ్యర్థన తమ పరిశీలనలో ఉందని నిన్నమొన్నటి దాకా సానుకూల సంకేతాలు ఇచ్చిన ప్రభుత్వం – అలాంటి ఆలోచనే లేదని తాజాగా తేల్చి చెప్పేయటం తీవ్రమైన బాధ్యతారాహిత్యం. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌కి తగినంత ఆదాయం లేదని, అందువల్ల పెంపు సాధ్యం కాదని కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే ప్రకటించటం లక్షలాది మంది పింఛనుదారులకు తీవ్ర ఆశాభంగం కలిగించింది. హక్కులను హరించి, కార్పొరేట్లకు దాస్యం చేయించటమే పనిగా పెట్టుకున్న బిజెపి సర్కారు ఇది శ్రమజీవులకు చేసిన మరొక నమ్మక ద్రోహం.

ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తేనే సంస్థలు నడుస్తాయి. అభివృద్ధి దారులు పరుచుకుంటాయి. అలా పనిచేసే శ్రమజీవుల మూల వేతనం నుంచి కొంత, యాజమాన్యం వాటా నుంచి కొంత వేరు పరచి, ఉద్యోగుల భవిష్య నిధిలో భద్రపరచటం 1952 నుంచీ అమలులో ఉంది. ఉద్యోగులు అలా దాచిన సొమ్ములో కొంత ఉద్యోగ విరమణ తరువాత ప్రావిడెంటు ఫండ్‌గా పొందుతారు. పెన్షన్ స్కీములో జమ అయిన సొమ్ము నుంచి నెలనెలా పింఛను అందుకుంటారు. నెలనెలా కనీసం ఇద్దరి జీవనానికి భరోసాగా ఉపయోగపడాల్సిన ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రహసనంగా మార్చేసింది. పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా కనీస పింఛను ఇవ్వాల్సింది పోయి, వెయ్యి రూపాయల తక్కువ మొత్తంతో పరిహాసం చేస్తోంది. పదకొండేళ్ల క్రితం నిర్ణయించిన పరిమితితోనే ఈ పథకాన్ని కొనసాగిస్తోంది. బిహెచ్‌పివి, పోర్టు, బిహెచ్ఇఎల్ వంటి ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థల్లోనూ, వివిధ ప్రైవేటు సంస్థల్లోనూ పనిచేసిన వారందరికీ దాదాపుగా వెయ్యి నుంచి రెండున్నర వేలకు మించకుండానే పింఛను దక్కుతోంది. ప్రస్తుతం ఇపిఎఫ్ఒలో 20 కోట్ల మంది చందాదారులు ఉండగా, ఇపిఎస్‌లో 5.40 లక్షల మంది పింఛనుదారులు ఉన్నారు. ఇందులో 47 శాతం మంది వెయ్యి రూపాయల కనీస పింఛనుతోనే కన్నీళ్లు తుడుచుకోవాల్సి వస్తోంది. మొత్తంగా చూసినప్పుడు 85 శాతం మంది పింఛనుదారులకు నెలనెలా అందుతున్న ఆసరా రూ. 2500ల లోపే కావటం దయనీయ స్థితికి దాఖలా.

పింఛనుదారుల పరిస్థితి ఇంత అధ్వానంగా ఉండగా, కొంచెం కొంచెం విదుల్చుతున్న ఇపిఎఫ్ఒ మాత్రం రూ.25 లక్షల కోట్ల ఖజానాగా వర్థిల్లుతోంది. ఆ మొత్తంలోని అత్యధిక భాగం ప్రభుత్వ రంగ సంస్థల అభ్యున్నతికి ఉపయోగపడుతోంది. పింఛనుదారుల జీవన ప్రమాణాల పట్ల పట్టింపు, కనికరం ప్రదర్శించటం కేంద్ర ప్రభుత్వ కనీస బాధ్యత. ఇప్పుడు చాలా రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సామాజిక పింఛను పథకమే రూ. 3 వేల నుంచి రూ.15 వేల వరకూ ఉంది. అలాంటిది ఏళ్ల తరబడి తమ సొమ్ము జమ చేసుకున్న శ్రమజీవులకు అవసరాలకు తగ్గట్టుగా కనీస పింఛను ఇవ్వటం న్యాయబద్ధమైనది. వణికిస్తున్న చలిగాలుల మధ్య దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ఢిల్లీ చేరి బుధవారం నాడు తమ గోడు వినిపించిన పింఛనుదారుల పట్ల కేంద్ర ప్రభుత్వం ఇకనైనా మానవత్వంతో వ్యవహరించాలి. వారు కోరుతున్నట్టుగా కనీస పింఛనును రూ.9 వేలకు పెంచాలి. ఉచిత వైద్య, ఆరోగ్య సేవలు అందించాలి. గతంలో వలె రైలు ప్రయాణంలో రాయితీని పునరుద్ధరించాలి. ఇపిఎస్ పెన్షన్‌దారులకు కూడా ఆయా రాష్ట్రాలు అందించే సామాజిక పింఛన్లను వర్తింపచేయాలి. దేశ ప్రగతికి దోహదపడిన నాటి పనిమంతులకు గౌరవప్రదమైన జీవనాన్నివ్వడం పాలకుల కనీస మర్యాదగా గుర్తెరగాలి.

మహనీయుల మాట



డబ్బుతో కొనే వస్తువులను కొనడం మంచిదే. కానీ, డబ్బుతో కొనలేని వస్తువులను పోగొట్టుకోవడం మాత్రం మంచిది కాదు.

- షేక్స్పియర్,
ప్రపంచ ప్రసిద్ధ రచయిత.

William Shakespeare

టెట్ ఒత్తిడిలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు

విశ్లేషణ

కె.యస్.లక్ష్మణరావు

భారతదేశ ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 2025 సెప్టెంబర్ 1వ తేదీన ఇచ్చిన తీర్పు ఫలితంగా దేశవ్యాప్తంగా 25 లక్షల మంది, ఆంధ్రప్రదేశ్‌లో లక్ష మంది ఉపాధ్యాయులు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారు. తమిళనాడు నుంచి 'టెట్' పరీక్ష గురించి వచ్చిన కేసులు, మహారాష్ట్ర నుంచి మైనారిటీ విద్యాసంస్థల నుంచి 'టెట్' గురించి కేసులు విచారించి తీర్పు చెప్పిన సందర్భంలో సుప్రీంకోర్టు నిర్ణయం 'ఇన్–సర్వీస్ ఉపాధ్యాయులకు' వేదనగా మారింది. ఈ తీర్పు ప్రకారం జాతీయ విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చిన 2010 ఏప్రియల్ 1కి ముందు నుంచి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు కూడా టెట్‌లో తప్పనిసరిగా అర్హత పొందాలి. సుప్రీంకోర్టు తీర్పులో ప్రమోషన్‌కే కాదు, సర్వీసులో కొనసాగాలన్నా కూడా తప్పనిసరిగా టెట్ పాస్ కావాలని, అయితే 5 సంవత్సరాలపైన సర్వీస్ ఉన్నవారికి 2 సంవత్సరాల గడువు ఇస్తున్నట్లు, ఈలోగా టెట్ అర్హత సాధించాలని, 5 సంవత్సరాల లోపు సర్వీస్ ఉన్న వారికి మినహాయింపు ఇస్తున్నట్లు, ప్రమోషన్ కావాలంటే మాత్రం 5 సంవత్సరాల లోపు సర్వీస్ ఉన్న వారు కూడా టెట్ పాస్ కావాలని తీర్పులో పేర్కొన్నారు. 5 సంవత్సరాలకు పైగా సర్వీస్ వున్నవారు 2 సంవత్సరాల లోపు టెట్ పాస్ కాకపోతే...సర్వీస్‌లో వున్నవారికి వారి సర్వీస్ ఆధారంగా పెన్షనరీ బెనిఫిట్లు ఇచ్చి ఉద్యోగ విరమణ చేయించాలని పేర్కొన్నారు. ఈ తీర్పు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులలో తీవ్ర ఆందోళన రేకెత్తించింది.

జాతీయ విద్యా హక్కు చట్టం-టెట్ నిబంధనలు

అనేక ఉద్యమాలు మరియు ఉన్నికృష్ణన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, మోహన్‌జైన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్ణాటక కేసులలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల ఫలితంగా 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 21ఎ ను రాజ్యాంగం ప్రాథమిక హక్కులలో చేర్చి, ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించారు. దీనిని అమలు చేయటానికి తొమ్మిదేళ్ల తరువాత పార్లమెంటులో 2009 జాతీయ విద్యాహక్కు చట్టం చేయగా ఆ చట్టం 2010 ఏప్రియల్ 1 నుంచి అమలులోకి వచ్చింది. ఆ చట్టాన్ని విద్యావేత్తలు, విద్యారంగ నిపుణులు, మేధావులు ఆహ్వానించారు. కాని ఆ చట్టంలోని కొన్ని నిబంధనలు ఇబ్బందికరంగా మారాయి. వాటిలో టెట్‌కు సంబంధించిన నిబంధనలు సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ఇన్–సర్వీస్ ఉపాధ్యాయులకు ఇబ్బందిగా మారాయి.

జాతీయ విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23(2) ప్రకారం ఉపాధ్యాయ నియామకాలలో సాధారణ విద్యార్హతలతో పాటు టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణత పొందాలని పొందుపరిచారు. దీనికనుగుణంగా నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్.సి.టి.ఇ) 2010 ఆగష్టులో నోటిఫికేషన్ ఇచ్చి 1 నుంచి 5 తరగతులు బోధించే ఉపాధ్యాయులు టెట్ పేపర్–1 పాస్ కావాలని, 6 నుంచి పైతరగతులు బోధించే ఉపాధ్యాయులు డిగ్రీ, బిఇడితో పాటు టెట్ పేపర్–2 పాస్ కావాలని పేర్కొన్నారు. చట్టంలో మరియు సెక్షన్ 23(2)లో విద్యాహక్కు చట్టానికి ముందు నియమించబడిన ఉపాధ్యాయులు 5 సంవత్సరాలలోపు టెట్ అర్హత పొందాలని ప్రతిపాదించారు. ఆ గడువును 2015లో మరో నాలుగేళ్లు పొడిగించారు. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2011 ఏప్రియల్ 16న జారీ చేసిన జీవో నెం.51 ద్వారా డి.ఎస్.సి ద్వారా లేదా ఇతర కాంపిటెంట్ అథారిటీ చేత నియమించబడిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించింది. 2010 తరువాత ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయులకు టెట్ పాస్ కావటం తప్పనిసరి చేశారు. 2012, 2014, 2018, 2025లలో జరిగిన డి.ఎస్.సి ద్వారా నియమితులైన ఉపాధ్యాయులందరూ టెట్ అర్హత కలిగి ఉన్నారు.



సుప్రీంకోర్టు తీర్పు - ప్రతిస్పందనలు

జాతీయ విద్యాహక్కు చట్టం అమలులోకి రావటానికి ముందు నియమించబడిన ఉపాధ్యాయులు కూడా టెట్ ఉత్తీర్ణత కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు 25 లక్షల మంది ఉపాధ్యాయులలో తీవ్ర ఆందోళనకు కారణమైనది. రేపో, మాపో ప్రమోషన్లు వచ్చేవారు ఎక్కడ ప్రమోషన్ ఆగిపోతుందోనని ఆందోళన చెందుతున్నారు. తీర్పు వచ్చిన వెంటనే తమిళనాడు, బెంగాల్ వంటి ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో 'రివ్యూ' పిటిషన్లు వేశాయి. జాతీయ స్థాయిలో యు.టి.ఎఫ్ భాగస్వామిగా ఉన్న స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.టి.ఎఫ్.ఐ) వంటి సంస్థలు రివ్యూ పిటిషన్లు వేశాయి. ఇప్పటికి సుప్రీంకోర్టులో 27 రివ్యూ పిటిషన్లు దాఖలు అయ్యాయి. దేశవ్యాప్తంగా, మన రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనలు చేస్తున్నాయి. యుటిఎఫ్ రాష్ట్రంలో దశలవారీ ఆందోళనలకు పిలుపు ఇచ్చింది. 2026 జనవరి 29వ తేదీన ఢిల్లీలో జంతర్‌మంతర్ దగ్గర ధర్నా చేయటానికి ప్రణాళికలు రూపొందించాయి. 2025 డిసెంబర్ 10న ఢిల్లీలో ఎనిమిది జాతీయ ఉపాధ్యాయ సంఘాలు సమావేశమై జాతీయ స్థాయి ఉద్యమానికి పిలుపు ఇచ్చాయి.

> **ఈ తీర్పు ప్రకారం జాతీయ విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చిన 2010 ఏప్రియల్ 1కి ముందు నుంచి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు కూడా టెట్‌లో తప్పనిసరిగా అర్హత పొందాలి. సుప్రీంకోర్టు తీర్పులో ప్రమోషన్‌కే కాదు, సర్వీసులో కొనసాగాలన్నా కూడా తప్పనిసరిగా టెట్ పాస్ కావాలని, అయితే 5 సంవత్సరాలపైన సర్వీస్ ఉన్నవారికి రెండు సంవత్సరాల గడువు ఇస్తున్నట్లు, ఈలోగా టెట్ అర్హత సాధించాలని, 5 సంవత్సరాల లోపు సర్వీస్ ఉన్న వారికి మినహాయింపు ఇస్తున్నట్లు, ప్రమోషన్ కావాలంటే మాత్రం 5 సంవత్సరాల లోపు సర్వీస్ ఉన్న వారు కూడా టెట్ పాస్ కావాలని తీర్పులో పేర్కొన్నారు. 5 సంవత్సరాలకు పైగా సర్వీస్ వున్నవారు 2 సంవత్సరాల లోపు టెట్ పాస్ కాకపోతే సర్వీస్‌లో వున్నవారికి వారి సర్వీస్ ఆధారంగా పెన్షనరీ బెనిఫిట్లు ఇచ్చి ఉద్యోగ విరమణ చేయించాలని పేర్కొన్నారు. ఈ తీర్పు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులలో తీవ్ర ఆందోళన రేకెత్తించింది.**

> **సుప్రీంకోర్టు తీర్పు, ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యంగా విద్యామంత్రి నారా లోకేష్ స్పందించాలి. కేంద్రం దగ్గర తమకుగల రాజకీయ పలుకుబడి ఉపయోగించి జాతీయ విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23(2) సవరించే విధంగా ఒత్తిడి తేవాలి. ఒకవేళ పార్లమెంట్ సమావేశాలు ముగిసినట్లయితే, ఆర్డినెన్స్ ద్వారా సవరణ చేయించాలి. దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు నిర్వహించే ఆందోళనల్లో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి**

కొంతమంది పార్లమెంటు సభ్యులు ఈ తీర్పుపై ఉపాధ్యాయుల ఆందోళన పట్టించుకోవాలని సభలో, సభ వెలుపల ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇన్–సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి, సుప్రీంకోర్టు తీర్పు నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా జాతీయ విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23(2) సవరణ చేయాలని, ఆ మేరకు బిల్లు ప్రతిపాదించాలని దేశవ్యాప్త డిమాండ్ వ్యక్తమౌతున్నది. కేంద్ర ప్రభుత్వం నుంచిగానీ, దేశ విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నుంచిగానీ ఇప్పటి వరకు స్పందన లేదు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ఈ తరుణంలోనే చట్ట సవరణ చేయటం సులభంగా ఉంటుంది.

క్లిష్టమైన టెట్ పరీక్ష

ఇన్–సర్వీస్ ఉపాధ్యాయులు 25 సంవత్సరాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. గణనీయమైన బోధనా అనుభవాన్ని సంపాదించారు. 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులు డి.ఎస్.సి పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా ఎంపికయ్యారు. పాఠశాల విద్యాశాఖ నిర్వహించే అనేక శిక్షణా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేలు తీసుకోవాలంటే కచ్చితంగా ఈవో, జీవో టెస్టులు కూడా క్వాలిఫై అవుతున్నారు. టెట్‌లో సిలబస్‌కు సంబంధించిన అంశాలు సంక్లిష్టమైనవి. ఉపాధ్యాయులు ఇప్పుడు బోధిస్తున్న సబ్జెక్టు నుండి కాక ఇతర సబ్జెక్టుల నుండి ప్రశ్నలు అడుగుతున్నారు. సిలబస్ ఎంత మాత్రం హేతుబద్ధంగా లేదు. ఉదాహరణకు బయాలజీ అసిస్టెంట్‌గా పని చేస్తున్నవారు టెట్ రాస్తే మ్యాథ్స్ సబ్జెక్టు కూడా చదవవలసి ఉంటుంది. టెట్ సిలబస్, ప్రశ్నలు ఉపాధ్యాయల బోధనకు గాని, నైపుణ్యాలు పెంచటానికి గాని ఎంత మాత్రం ఉపయోగపడేవి కావు. అనేక సంవత్సరాల నుండి టెట్ సిలబస్‌ను మార్చి, హేతుబద్ధీకరణ చేయాలనే డిమాండ్లు ఉన్నాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం పాఠశాలల మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయ–విద్యార్థి నిష్పత్తి, లైబ్రరీలు, లాబొరేటరీలు, ఆటస్థలాలు మొదలైన సౌకర్యాలు కల్పించి, విద్యా ప్రమాణాలు పెంచవలసిన అవసరమున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాచివేత ధోరణి

ఆంధ్రప్రదేశ్‌లో సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా లక్ష మంది ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారు. అనేక ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని, విద్యామంత్రి నారా లోకేష్‌ను కోరాయి. ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం గాని, విద్యాశాఖగాని స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వంపై రాజకీయంగా ఆధారపడి ఉన్నది. విద్యామంత్రి నారా లోకేష్ సుప్రీంకోర్టు తీర్పు తరువాత మూడు సార్లు ఢిల్లీ వెళ్లి అనేక మంది మంత్రులను కలసి విజ్ఞాపన ప్రతాలు ఇచ్చారు. కాని టెట్ మినహాయింపు గురించిగాని విద్యా హక్కు చట్ట సవరణ గురించిగాని కేంద్ర విద్యామంత్రికి కనీసం మౌఖికంగా కూడా విజ్ఞప్తి చేసినట్లు సమాచారం లేదు. రాష్ట్ర ప్రభుత్వ స్పందన సుప్రీంకోర్టు తీర్పు పట్ల చాలా నిరాశాజనకంగా ఉన్నది.

పైగా సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్ జీవో నెం.36ను జారీ చేసి, గతంలో టెట్ నుండి ఇన్–సర్వీస్ టీచర్లకు మినహాయింపు ఇచ్చిన జీవో నెం.51ని, ఆ తర్వాత విడుదల చేసిన సంబంధిత ఉత్తర్వులను రద్దు చేయడం జరిగింది. దీని అర్థం ఇన్–సర్వీస్ ఉపాధ్యాయలను టెట్ రాయమని రాష్ట్ర ప్రభుత్వం పరోక్షంగా ఆదేశించటమే. ఈ చర్య ఉపాధ్యాయుల ఆవేదనను మరింతగా పెంచింది.

సుప్రీంకోర్టు తీర్పు, ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యంగా విద్యామంత్రి నారా లోకేష్ స్పందించాలి. కేంద్రం దగ్గర తమకుగల రాజకీయ పలుకుబడి ఉపయోగించి జాతీయ విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23(2) సవరించే విధంగా ఒత్తిడి తేవాలి. ఒకవేళ పార్లమెంట్ సమావేశాలు ముగిసినట్లయితే, ఆర్డినెన్స్ ద్వారా సవరణ చేయించాలి. దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు నిర్వహించే ఆందోళనల్లో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

/ వ్యాసకర్త జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి మాజీ సభ్యులు, సెల్: 8309965083 /

అయ్యారే...అరుపుల అర్నబ్ గప్‌చుప్!

- పీపీ

గత పది రోజులుగా ఇండిగో విమానాల సంక్షోభం దేశాన్ని కుదిపేస్తున్నది కదా. అయితే ఇండిగో దేశీయ ప్రయాణాల విమానాలు రద్దు చేసినట్టు ప్రపంచ స్థాయి విమానాలను రద్దు చేయలేదట. ఎందుకంటే లాభాలు ఎక్కువ గనక. పైలట్ల పని గంటల పరిమితి పాటించాలని ఆదేశించి రెండేళ్ల తర్వాత అమలు చేయమంటే ఇంత నాటకం నడిచింది. ఇప్పటికీ వారు అమలు చేయలేదు. ఫిబ్రవరి వరకూ అధికారికంగానే గడువు పొడగించారు. ఒక్క దెబ్బతో జ్ఞానోదయమైనట్లు ఈ ఒక్క కుదుపుతో ప్రజలకు ప్రైవేటు రంగం అంటే మరోసారి తెలిసి వచ్చింది. రామాయణంలో పిడకల వేటలాగా ఈ కథలో పిట్టకథ అర్నబ్ గోస్వామిది. 'ద నేషన్ వాంట్స్ టు నో' అని కేకలేసే ఈ స్టార్ ఎడిటర్ ఇండిగో సంక్షోభానికి సంబంధిత శాఖమంత్రి కింజారపు రామ్మోహన నాయుడే కారణమని చెలరేగిపోయాడు. ఎన్‌డిఎ భాగస్వాములుగా అప్పటి వరకూ అర్నబ్‌ను మోస్తున్న టిడిపి నేతలకు దీంతో పెద్ద పెద్ద షాక్ తగిలింది. తర్వాత మోడీ పరోక్షంగా ఇండిగోకు ఊరట కలిగించే మాటలే చెప్పారు. చాలా పరిమిత చర్యలే తీసుకున్నారు. కరోనా కల్లోలంలోనూ మత రాజకీయాలకు పాల్పడిన అర్నబ్ ఇప్పుడు గప్‌చుప్. మోడీతో, కార్పొరేట్లతో పని మరి!

ఎ.ఐ కాపీ కొట్టినా..ఇచ్చిందే తీసుకుందాం..

సమాచారం, విజ్ఞానం వీటిపై గుత్తాధిపత్యం తమదేనంటూ బడా సంస్థలు హడావుడి చేస్తుంటాయి. ఓపెన్ సోర్స్ పద్ధతిలో అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే స్వేచ్ఛా సంస్థలంటే వాటికి గిట్టదు. తమ వరకూ వచ్చేసరికి కథ వేరంటే వేరు. ఎ.ఐ అనే కృతిమ మేధ వచ్చాక సమచారాన్ని ఎక్కడ నుంచైనా ఇష్ట ప్రకారం తీసేసుకుని అడిగినవారికి చెబుతుంటాయి. ఏ సమాచారంపై కాపీ రైట్ వుంది? దేనిపై వుండదు? అనేది తెలుసుకోవడం కొంచెం కష్టం. దానికి ఎల్.ఎల్.ఎం లు అంటే లార్జ్ లెర్నింగ్ మెషిన్లు కావాలి. అవైనా పొరబడవచ్చుగాని కొంచెం మెరుగు. ఎల్.ఎల్.ఎం లు వినియోగించిన సమాచారానికి పరిహారం లేదా పారితోషికం ఎంత తీసుకోవాలనే దానిపై తర్జనభర్జనలు చాలానే జరిగాయి. ఎట్టకేలకు ఇప్పుడిప్పుడే ఒక అవగాహనకు వచ్చామని భారత దేశ ప్రతినిధులు అంటున్నారు. ఇందులో రెండు లాజిక్‌లు వున్నాయంటున్నారు. మొదటిది మీరు అడ్డుకున్నా ఆంక్షలు పెట్టినా ఎ.ఐ తీసుకోగలుగుతుంది. రెండవది ఎ.ఐ అసంఖ్యాకమైన వనరుల నుంచి తీసుకుంటుందే తప్ప ఒకదాని నుంచి మక్కీకి మక్కీగా అనుసరించదు. అది దాని పద్ధతికే విరుద్ధం. కనుక ఏదైనా తీసుకుని ఎంతో కొంత చెల్లిస్తే అదే మహద్భాగ్యం అనుకోవడం మంచిదని మీడియాలో వ్యాఖ్యానాలు వస్తున్నాయి. చేయగలిగింది లేనప్పుడు చేతులు కలపడమే మంచిదనే ఫార్ములా అన్నమాట, ఇంకా తుది నిర్ణయం ఎప్పుడు ఎలా వెలువడుతుందో చూడాలి మరి.

మాజీల మరో న్యాయం

విషయం ఏదైనా అధికారంలో వున్నవారిని వెనకేసుకు రావడం కొందరికి అలవాటు, ఏ రంగంలోనైనా సరే. న్యాయమూర్తులు కూడా ఇందుకు మినహాయింపు కాదని మరోసారి తేలిపోయింది. పౌరసత్వంపై విచారణ సందర్భంగా సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ రోహింగ్యాలను ఉద్దేశించి చేసిన కొన్ని వ్యాఖ్యలు అభ్యంతరకరంగా వున్నాయని మాజీ సీనియర్ న్యాయమూర్తులు చాలామంది సంయుక్త ప్రకటన చేశారు. అందులో ఆయనపై గౌరవం తప్ప తక్కువ చేసింది లేదు. రోహింగ్యాలకూ హక్కులివ్వమంటారా అని ఆయన వేసిన ప్రశ్న అవసరం ఇప్పటికే వారిపై సాగుతున్న ప్రతికూల ప్రచారాన్ని మరింత పెంచుతుందని వారి ఆవేదన. ఆ విధమైన అసహనం దేశంలో చూస్తూనే వున్నా నేరుగా సిజెఐ నుంచి వస్తే ఎలా అన్నది ప్రశ్న. దీనిపై మళ్లీ కొందరు సీనియర్లు సిజెఐకి పూర్తి వంత పాడుతూ పోటీ ప్రకటన చేశారు. గతంలో మాజీ జడ్జి సుదర్శనరెడ్డి ఉపరాష్ట్రపతిగా పోటీ చేసినప్పుడు ఆయన ఎప్పుడో ఇచ్చిన తీర్పు ఆధారంగా హోం మంత్రి విషం కక్కితే చాలామంది సీనియర్ న్యాయమూర్తులు అభ్యంతరం తెలిపారు. ఆ సమయంలోనూ ఇలాంటి మాజీలు షాను బలపరుస్తూ జస్టిస్ రెడ్డిపైనే అనుచిత దాడి చేశారు. ఇప్పుడు మదురై హైకోర్టు బెంచిలో జస్టిస్ స్వామినాథన్ మతాల మధ్య వివాదం పెంచే విధంగా ఆదేశాలివ్వడంపై విమర్శలు, అభిశంసన నోటీసు వస్తే దానిపైనా ఎ.పి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దాడికి దిగారు. అసలు తప్పును కప్పిపుచ్చి ఇదేదో కుహనా లౌకిక వాదమని తిట్టిపోస్తున్నారు. వృత్తిగతంగా న్యాయమూర్తుల పాత్రపై విమర్శ వేరు. రాజకీయ కోణంలో వారిని భుజాన వేసుకోవడం వేరు అనేదే ఇక్కడ కీలకాంశం.

ఆరెస్సెస్ గానంలో అమిత పరవశం

హోం మంత్రి, బిజెపి ద్వితీయుడు అమిత్‌షా పార్లమెంటులో వందేమాతరం, సర్ వివాదాలపై చర్చలో రెచ్చిపోయారు. నిజానికి ఈ రెండూ చర్చ చేయడానికి ఒక ఒప్పందం కుదుర్చుకోవలసి వచ్చింది. చర్చలో ఎవరి వాదన వారు తీవ్రంగా చెప్పడమే గాక అంతకు మించి అవతలివారిపై దాడి చేశారు. ఓకె. కానీ ఈ క్రమంలో అమిత్ షా, ఇతరులు మాట్లాడిన తీరు దురహంకారానికి పర్యాయపదంగా మారింది. వందేమాతరం గీతంలో రెండు చరణాలే తీసుకోవడం రాజ్యాంగ పరిషత్తులో హేమాహేమీలు సమిష్టిగా చేసిన పని కానీ నెహ్రూకే అంటగట్టారు. తద్వారా గాంధీజీతో సహా స్వాతంత్ర్య పోరాట నాయకులందరినీ తీసిపారేశారు. అంతటితో ఆగక ప్రధాని మోడీ ఆరెస్సెస్‌తో సంబంధం వున్నవారే. నేనూ అక్కడి నుంచే వచ్చాను. ఏం రాకూడదా? అలా ఎక్కడ రాసి వుంది? అని తగాదాకు దిగారు. ఇదే మాట గత మూడు ఎన్నికలలోనూ సూటిగా చెప్పి ఓట్లు అడిగి వుంటే ఏ గొడవ వుండేది కాదు కదా. అప్పుడేమో ఆరెస్సెస్ సాంస్కృతిక సంస్థ అనీ రాజకీయ రహితమనీ వాదించారు. ఆ వ్యూహంలో తమను తక్కువ చేయడం, పక్కన పెట్టడం జరుగుతున్నదని ఆరెస్సెస్ బాసులు కినుక వహించారు. ప్రధాన మంత్రికే వర్తమానం పంపించారు. అందుకే నేరుగా మోడీ నాగపూర్ వెళ్లి బుజ్జగించి సాగిలపడి వచ్చారు. వీలైన ప్రతిసారీ మోహన్ భగవత్‌ను సంతోష పెట్టడం విధానంగా మార్చుకున్నారు. ఇవన్నీ పదవిలో కొనసాగడానికి మోడీ, తర్వాత కర్చీఫ్ వేసేందుకు అమిత్‌షా పడుతున్న తంటాలేనని పరిశీలకుల ఉవాచ. ★



> **పైలట్ల పని గంటల పరిమితి పాటించాలని ఆదేశించి రెండేళ్ల తర్వాత అమలు చేయమంటే ఇంత నాటకం నడిచింది. ఇప్పటికీ వారు అమలు చేయలేదు. ఫిబ్రవరి వరకూ అధికారికంగానే గడువు పొడగించారు. ఒక్క దెబ్బతో జ్ఞానోదయమైనట్లు ఈ ఒక్క కుదుపుతో ప్రజలకు ప్రైవేటు రంగం అంటే మరోసారి తెలిసి వచ్చింది. రామాయణంలో పిడకల వేటలాగా ఈ కథలో పిట్టకథ అర్నబ్ గోస్వామిది. 'ద నేషన్ వాంట్స్ టు నో' అని కేకలేసే ఈ స్టార్ ఎడిటర్ ఇండిగో సంక్షోభానికి సంబంధిత శాఖమంత్రి కింజారపు రామ్మోహన నాయుడే కారణమని చెలరేగిపోయాడు. ఎన్‌డిఎ భాగస్వాములుగా అప్పటి వరకూ అర్నబ్‌ను మోస్తున్న టిడిపి నేతలకు దీంతో పెద్ద పెద్ద షాక్ తగిలింది. తర్వాత మోడీ పరోక్షంగా ఇండిగోకు ఊరట కలిగించే మాటలే చెప్పారు. చాలా పరిమిత చర్యలే తీసుకున్నారు. కరోనా కల్లోలంలోనూ మత రాజకీయాలకు పాల్పడిన అర్నబ్ ఇప్పుడు గప్‌చుప్. మోడీతో, కార్పొరేట్లతో పని మరి!**

కవిత

జోహార్లు పెంచలయ్యా...

పల్లవి: పెంచలయ్యను చంపి
అడ్డు తొలగించామని
సంఘవిద్రోహులారా
విర్రవీగకండిరా
హతుడై తాను హితుడై
ప్రజల గుండెల్లో చేరాడు
ప్రజా గొంతుకై తన పాటతో
చెడుని చెండాడుతాడు

చరణం:
మంచి సమాజం కోసం పరితపించాడు
సమ సమాజం కోసం బ్రతుకునిచ్చాడు
చీడపట్టిన చెట్టుకు పురుగుమందయ్యాడు
పూలు ఫలములు కాయించి జీవితాన్నిచ్చాడు
చీడపీడకు తాను కంటకింపయ్యాడు
దారి కాచి కిరాతకులు క్రూరంగా చంపారు

చరణం 2
క్షుద్ర రాజకీయ అండతో యువకులు
వ్యసనాల బాటలో పయనిస్తూ ఉన్నారు
గంజాయి కొకైన్ మాదక ద్రవ్యాలు
సరఫరా గ్యాంగ్‌కు పావులవుతున్నారు
అడ్డుతగిలిన వారినంతమొందిస్తున్నారు
అధికార పార్టీల పంచ చేరుతున్నారు

చరణం 3
ఊరూర కీచకులు మాఫియా గ్యాంగులు
నేతల అండతో చెలరేగుతున్నారు
ప్రజల మేలు కోరే పాలకులు రావాలి
సంఘవిద్రోహుల ఆట కట్టించాలి
పెంచలయ్య హత్య కనువిప్పు కావాలి
కార్యోన్ముఖులై ప్రజలంతా కదలాలి.

నీ బాటే మా బాట మా పెంచలయ్య
అందుకో జోహార్లు నిన్ను మరువమయ్యా

- బి. దశరథ

ఆదిలోనే కుట్రలు

భారత కార్మికవర్గంపై పెట్టుబడి దోపిడి తీరు

మన దేశంలో ఆధునిక కార్మిక వర్గం పూర్తిస్థాయిలో ఆవిర్భవించకముందే పెట్టుబడిదారుల కుట్రలకు గురైందా? ఈ ప్రశ్నకు పరిశోధకులు అవుననే జవాబుచెబుతున్నారు. ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు, చరిత్రకారుడు సుకోమల్ సేన్ రాసిన 'భారత కార్మికోద్యమ చరిత్ర (1830-201)' లో దీనికి సంబంధించిన ఎన్నో ఉదాహరణలను పేర్కొన్నారు. అంతేకాదు, 'భారతదేశంలోని కార్మికవర్గంపై సాగినంత క్రూరమైన దోపిడి అభివృద్ధి చెందిన పెట్టుబడిదారి దేశాల్లో ఎక్కడా జరగలేదు' అని ఆయన స్పష్టం చేశారు. అంత క్రూరమైన దోపిడి ఎలా జరిగింది? దానికి కారణాలు ఏమిటి? అసలు పెట్టుబడిదారి విధానం ఎలా అభివృద్ధి చెందింది? ఆధునిక కార్మిక వర్గం ఎప్పుడు, ఎలా పుట్టింది అన్న వివరాలు క్లుప్తంగా :

గ్రామాలలో దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తూ, అనేక కష్టనష్టాలను ఎదుర్కుంటున్న అట్టడుగు వర్గాలకు చెందిన వారు తొలుత భారతీయ ఆధునిక పరిశ్రమల్లో కార్మికులుగా చేరారు. వీరి జీవన ప్రమాణాలు దారుణంగా వున్నాయి. భారతదేశాన్ని తమ ఆధీనంలో ఉంచుకున్న వలసవాదులు ఈ ప్రమాణాలను పెంచదలుచుకోలేదు. గుత్త పెట్టుబడిదారుల ఆదేశాల ప్రకారం భారతదేశంలోని ప్రముఖ పెట్టుబడిదారీ సంస్థలు సైతం అదే జీవన ప్రమాణాలను కొనసాగించాయి. వేతనాలను గ్రామీణ స్థాయిలోనో వీలైతే అంతకన్నా తక్కువగానో నిర్ణయించేవారు. ఈ మొత్తం వస్తూత్పత్తి కోసం కార్మికులు వెచ్చించే శ్రమ విలువ కన్నా చాలా తక్కువగా ఉండేది. భయంకరమైన ఈ దోపిడి జరుగుతున్న తీరును సాక్ష్యాధారాలతో సహా ప్రముఖ సంఘ సంఘ సంస్కర్త రాజారామమోహనరాయ్ 1833లో ఈస్టిండియా కంపెనీకి అందచేశారు అంతేకాదు, గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వచ్చి స్థిరపడుతున్న కార్మికులలో చైతన్యం ఏమాత్రం పెరగకుండా కూడా పెట్టుబడిదారులు జాగ్రత్త పడేవారు. గ్రామాల నుండి వచ్చిన వారిలో అనేక మూఢనమ్మకాలు ఉండేవి. ఈ పరిస్థితులను పెట్టుబడిదారులు అవకాశంగా తీసుకున్నారు. భారతీయ సంప్రదాయాల పేరిట వారు భారత కార్మికవర్గంలో మూఢ నమ్మకాలను, ఆచారాలను విశేషంగా ప్రచారం చేశారు. వీలైన అన్ని చోట్ల విభజించే ప్రయత్నం చేశారు. భారత కార్మికవర్గం పూర్తిగా ఉనికిలోకి రాకముందే వారిపైన జరిగిన కుట్ర ఇది!

'పెట్టుబడి' వృద్ధి...ఆధునిక కార్మికవర్గం ఆవిర్భావం

యూరపులో పెట్టుబడిదారీ విధానం ఫ్యూడల్ వ్యవస్థ అవశేషాలపై అభివృద్ధి చెందింది. మన దేశంలో బ్రిటిషు సామ్రాజ్యవాదులు ప్రాచీన ఆర్థిక వ్యవస్థను నాశనం చేసినప్పటికి, దాని స్థానంలో ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థను స్థాపించలేదు. పాత వ్యవస్థ అవశేషాలతో తమ పాలనను కొనసాగించాలని భావించారు.. కానీ, తమ వలస దోపిడీ విధానాన్ని సుస్థిరం చేసుకునేందుకు చేపట్టిన కొన్ని చర్యల ఫలితంగా పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థ అభివృద్ధి అనివార్యమైంది. ఇంగ్లండు నుండి దిగుమతి చేసుకున్న సరుకులను వివిధ రేవుల నుండి దేశం నలుమూలలకూ రవాణా చేయడానికి, దేశంలో వివిధ ప్రాంతాల నుండి ముడి సరుకులను రేవులకు చేర్చడానికి, భారత ప్రజానీకం సాగిస్తున్న పోరాటాలను అణచివేసేందుకు మిలటరీని శీఘ్రంగా తరలించడానికి రైళ్లను ప్రవేశపెట్టడం వారికి తప్పనిసరైంది. "ఇంగ్లండులోని మిల్లు యజమానులు తమ పరిశ్రమలకు కావలసిన పత్తి తదితర ముడి సరుకులను చౌకగా సమకూర్చుకోవాలనే సంకుచిత బుద్ధితో మాత్రమే భారతదేశంలో రైల్వేలను అభివద్ధి చేయదలచుకున్నారని నాకు తెలుసు. కాని ముఖ్యంగా బొగ్గు, ఇనుము కలిగివున్న దేశాల్లో యంత్రాలను ప్రవేశ పెడితేవాటి విస్తరణను అరికట్టడం అసాధ్యం. రైల్వేలకు సంబంధించిన వివిధ తక్షణ అవసరాలను సమకూర్చేందుకు పారిశ్రామికీకరణ అనివార్యమవుతుంది. అందువలన భారతదేశంలో రైల్వేలు ఆధునిక పారిశ్రామిక అభివద్ధికి 'నాంది' పలుకుతాయి.' అని ఈ పరిణామంపై కారల్ మార్క్స్ వ్యాఖ్యానించారు. ఈ రైల్వేల నిర్మాణంతోనే ఆధునిక భారత కార్మికవర్గం అవతరించింది. రైలు మార్గాల నిర్మాణంతో బాటు బొగ్గు తవ్వకం కూడా వేగంగా విస్తరించింది. 1843లో బెంగాల్ కోల్ కంపెనీ స్థాపించబడింది. 1895 నాటికి ఝరియాలోని పెద్ద బొగ్గు గనులలో త్రవ్వకం ప్రారంభమైంది, ఇలా రైళ్లు, బొగ్గు పరిశ్రమ భారత కార్మికవర్గ అవతరణకు దోహదం చేశాయి. 1893లో 'అస్సాం టీ' పేరిట మొట్టమొదటి బ్రిటీషు టీ కంపెనీని స్థాపించారు. ఈ టీ తోటలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు, బానిసల కూ మధ్య పెద్ద తేడాలేదు. ఈ అర్ధ బానిసలు కూడా అభివ ద్ధి చెందుతున్న భారత కార్మికవర్గంలో ఒక భాగమయ్యారు. ఇదే సమయంలో జనపనార పరిశ్రమ కూడా అభివృద్ధి చెందింది.

బ్రిటీష్ పాలనా కాలంలో రైలు పట్టాలు వేస్తున్న కార్మికులు

1854లో కోల్‌కత్తాకు సమీపంలో మొట్టమొదటి జనపనార మిల్లును ఏర్పాటు చేశారు. దీనిలో పెట్టుబడులు అధికంగా కేంద్రీకృతమయ్యాయి. ఫలితంగా పెట్టుబడిదారీ విధాన అభివృద్ధికి జౌళి మిల్లుల ఆవిర్భావం ప్రధానాంశమైంది. ఇండియాలోని యూరప్ సంస్థల దళారీలు, వడ్డీ వ్యాపారులు, జమిందారులు భారతదేశంలో అవతరించిన మొదటి బూర్జువావర్గం. భారత బూర్జువావర్గం అధీనంలో నడుస్తున్న ఈ పరిశ్రమల్లో పెద్ద సంఖ్యలో కార్మికులు చేరారు. దీనితో భారతదేశంలో శ్రామికవర్గం సంఖ్యాపరంగా మరింత అభివృద్ధి చెందింది. వాణిజ్య కార్యకలాపాలు ముమ్మరం కావడంతో 19వ శతాబ్దాంతానికి కోల్‌కత్తా, ముంబాయి, చెన్నై వంటి పెద్ద నగరాలు విస్తరించాయి. నగరాలు, రేవు పట్టణాలను కేంద్రంగా చేసుకొని భారత కార్మికవర్గం ఒక సంఘటిత వర్గంగా అభివృద్ధి చెందింది.

పోరాటం ఫలితమే - ఎనిమిది పనిగంటలు
కార్పొరేట్ కామందుల కడుపులోన మంటలు
కృత్రిమ మేధ అడుగులు - పూడుతున్న కొలువులు
సాంకేతిక ప్రగతి జ్యోతి అట్టడగున నీడలు

బిటి రణదివే



జననం : 19.12.1904
మరణం : 6.04.1990

శ్రామికవర్గ ఛాంపియన్‌గా ప్రసిద్ధి చెందారు. 1928లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ముంబాయి గిర్ని కామ్‌గిర్ యూనియన్, రైల్వే యూనియన్‌లలో చురుకుగా పాల్గొన్నారు. నేవీ తిరుగుబాటుకు సంఘీభావంగా సమ్మె నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులతో సహా , కార్మికవర్గం నిర్వహించిన అనేకపోరాటాలకు మార్గనిర్దేశం చేశారు. 1964లో సిపిఎం తొలి పొలిట్‌బ్యూరో సభ్యులుగా ఎన్నికయ్యారు. 1970లో సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మరణించేవరకు ఆ పదవిలో కొనసాగారు.

సిఐటియు అఖిలభారత మహాసభ జయప్రదానికి విస్తృత ప్రచారం

కరపత్రాలు పంపిణీ - వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

CITU
18[th] ALL INDIA CONFERENCE
2025 DEC 31 - 2026 JAN 4, VISAKHAPATNAM

ప్రజాశక్తి - యంత్రాంగం

విశాఖలో ఈ నెల 31 నుంచి జనవరి నాలుగు వరకు జరగనున్న సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను సిఐటియు నాయకులు ఆవిష్కరించారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి మాట్లాడుతూ... మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ద్వారకా తిరుమలలో మహాసభ పోస్టర్లు ఆవిష్కరించారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు పట్టణంలో వి.పేట, దుంపగడప రైస్ మిల్లుల కూడలి వద్ద రైస్‌మిల్లు కార్మికులతో ప్రచారం చేపట్టారు. మొగల్తూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద చలో విశాఖ వాల్‌పోస్టర్‌ను అంగన్‌వాడీలతో కలిసి సిఐటియు నేతలు ఆవిష్కరించారు. విశాఖలో జివిఎంసి 59వ వార్డు పరిధి ములగాడ, హౌసింగ్ కాలనీల్లో సిఐటియు నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మల్కాపురం జోన్ కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. అనకాపల్లి జిల్లా చోడవరంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కె.కోటపాడు మండలం ఆనందపురంలో ఆటో కార్మికులు రూ.1000 విరాళం అందజేశారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం పైడిభీమవరం, నంద్యాల జిల్లా వెలుగోడు, ప్రకాశం జిల్లా దోర్నాలలోని ఐసిడిఎస్ కార్యాలయంలో, గుంటూరు జిల్లా తాడేపల్లిలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

మహాసభ జయప్రదానికి విజయవాడలో ర్యాలీ నిర్వహిస్తున్న బిల్డింగ్ వర్కర్క్ నాయకులు

విజయవాడ బీసెంట్ రోడ్డులోని మహంతి మార్కెట్ వద్ద మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్ మాట్లాడుతూ.. ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిత్యం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి బి.గోవిందు పాల్గొన్నారు.

ముంపు సమస్య పరిష్కరించండి

- మంత్రికి ఏపి రైతు సంఘం విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కడప జిల్లా పోరుమామిళ్ల చెరువు నీటి కారణంగా ముంపునకు గురవుతున్న 10 గ్రామాల పంటల పొలాలను ముంపు నుంచి కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. లేనిపక్షంలో 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, అక్టోబరు నెలలో ముంపు కారణంగా దెబ్బతిన్న పంటలకు తక్షణ సాయంగా రూ.40 వేలు చొప్పున ఇవ్వాలని కోరింది. ఈ మేరకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు, సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకర్‌రెడ్డి గురువారం వినతిపత్రాన్ని సమర్పించారు. జిల్లాలోని పోరుమామిళ్ల చెరువు కింద టేకూరు, టేకూరుపేట, తిరంగలాపురం, సూరుసిద్ధిపల్లె, దాసరిపల్లె, తిమ్మారెడ్డిపల్లె, కలవకుంట్ల, తొకలపల్లె, ఎర్రసాల, కొర్రపాటిపల్లె, తదితర 10 గ్రామాలకు సంబంధించి 1,139 ఎకరాల వ్యవసాయ పంట భూములు బ్రహ్మాసాగర్ జలాశయం నుంచి వచ్చిన నీటితో ఈ ఏడాది అక్టోబరు చివరి వారంలో పూర్తిగా మునిగిపోయాయని తెలిపారు. వరి, మొక్కజొన్న, కూరగాయలు తదితర పంటలు పూర్తిగా మునిగిపోయి రైతులు పెట్టిన పెట్టుబడులు మొత్తం కోల్పోయారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఒక్కో రైతు ఎకరాకు సగటున రూ.30 వేల నుంచి 40 వేలు పెట్టుబడిగా పెట్టారని తెలిపారు. బద్వేలు, దిగువున ఉన్న చెరువులకు నీళ్లు ఇచ్చేందుకు పోరుమామిళ్ల చెరువులో సామర్థ్యానికి మించి నీటిని నిల్వ చేశారని చెప్పారు.

మంత్రి నిమ్మల రామానాయుడుకు వినతిపత్రం అందజేస్తున్న వి.కృష్ణయ్య, ప్రభాకర్‌రెడ్డి

కల్యాణ దుర్గం మున్సిపల్ ఛైర్మన్ పీఠం టిడిపి కైవసం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్ (అనంతపురం జిల్లా)

కల్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ స్థానాన్ని టిడిపి కైవసం చేసుకుంది. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి వసంతబాబు ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికలో టిడిపి అభ్యర్థి తలారి గౌతమికి 11 మంది కౌన్సిలర్లు, ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఓటేశారు. వైసిపి అభ్యర్థి లక్ష్మన్నకు 11 ఓట్లు రాగా, ఇద్దరు వైసిపి కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. 13 ఓట్లతో విజయం సాధించిన గౌతమికి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రం అందజేశారు. పట్టణంలో టిడిపి విజయోత్సవ ర్యాలీ నిర్వహించింది.

[illegible auction notice]
IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427

హస్త కళలకు మరింత ప్రోత్సాహం

- మంత్రి సవిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో హస్త కళలకు మరింత ప్రోత్సాహం అందించనున్నట్లు చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. జాతీయ హస్తకళల వారోత్సవాల్లో భాగంగా రెండు రోజుల కిందట ఢిల్లీలో భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ 2023, 2024 సంవత్సరాలకు సంబంధించి ప్రకటించిన అవార్డుల్లో ఎపికి చెందిన ఐదుగురు హస్త కళాకారులు అవార్డులు అందుకోవడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2023కు సంబంధించి మహిళల విభాగంలో తోలుబొమ్మల తయారీలో డి.శివమ్మకు శిల్పగురు అవార్డు లభించిందని తెలిపారు. కలంకారీ హ్యాండ్ పెయింటింగ్‌లో విజయలక్ష్మిని జాతీయ హస్తకళా అవార్డు వరించిందన్నారు. 2024కు సంబంధించి ఏటికొప్పాక బొమ్మల తయారీలో గొర్సా సంతోష్‌కు జాతీయ అవార్డు, తోలు బొమ్మల తయారీలో కందాయ్ అంజనప్పకు, క్రాఫ్ట్‌లో తోలుబొమ్మల తయారీ విభాగంలో ఖండే హరనాథ్‌కు ప్రత్యేక ప్రస్తావన అవార్డులు లభించాయని తెలిపారు. అవార్డు అందుకున్న కళాకారులకు మంత్రి అభినందనలు తెలిపారు. జాతీయ హస్త కళల వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 13న శ్రీకాళహస్తిలో అవార్డు గ్రహీతలకు సన్మానించనున్నట్లు మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా వంద మంది కళాకారులకు ఒక్కొక్కరికీ రూ.10 వేల విలువ చేసే టూల్ కిట్లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.

నకిలీ మద్యం కేసులో జయచంద్రారెడ్డి అరెస్టు

ప్రజాశక్తి-బి.కొత్తకోట



రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ములకలచెరువు నకిలీ మద్యం కేసులో టిడిపి బహిష్కృత నేత జయచంద్రారెడ్డిని ఎక్సైజ్ పోలీసులు గురువారం బెంగళూరులో అరెస్టు చేశారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె కోర్టుకు ఆయనను తరలించినట్లు సమాచారం. అనంతరం మదనపల్లె ఎక్సైజ్ కార్యాలయంలో విచారించనున్నట్లు తెలిసింది. ఈ కేసులో ఇప్పటి వరకు 31 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. జయచంద్రారెడ్డి అరెస్టుతో ఆ సంఖ్య 32కు చేరింది. నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న అద్దేపల్లి జనార్ధన్‌రావుకు జయచంద్రారెడ్డి ఆర్థిక సహకారం, అండదండలు అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. మద్యం తయారీ వ్యవహారమంతా ఆయన కనుసన్నల్లోనే సాగినట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం కావడంతో అటు రాజకీయంగానూ ఇటు అధికారుల్లోనూ గుబులు రేగుతోంది. ఈ కేసుతో తమకు ఎటువంటి సంబంధం లేదని రుజువు చేసుకోవడానికి కొందరు నానా తంటాలు పడుతున్నారు. కేసులో ఉన్న నిందితుల ద్వారా పలు రకాల ప్రకటనలు గుప్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

నలుగురు విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - అనంతపురం

అనంతపురం నగరంలోని కెఎస్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న నలుగురు విద్యార్థినులు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన గురువారం వెలుగు చూసింది. ప్రస్తుతం నలుగురు విద్యార్థినులు అనంతపురం సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. తోటి విద్యార్థుల కథనం ప్రకారం... తాడిపత్రి మండలం ముచ్చుకోట గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థినులు నగరంలోని ఎస్‌సి బాలికల వసతి గృహంలో ఉంటూ కెఎస్‌ఆర్ జూనియర్ కళాశాలలో ఎంపిడబ్ల్యుహెచ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఈ నలుగురిలో ముగ్గురు అక్కచెల్లెళ్లు కాగా, ఒకరు అదే గ్రామానికి చెందిన బాలిక. నలుగురు విద్యార్థినులు సరిగా చదువుకోవడం లేదని కళాశాల ప్రిన్సిపల్ రెండు రోజుల క్రితం మందలించారు. దీంతో మనస్తాపం చెందిన నలుగురు విద్యార్థినులు బుధవారం సాయంత్రం హెయిర్ కలర్ ఆయిల్‌ను తాగారు. ఈ విషయం బయటకు చెప్పకుండా గొంతునొప్పిగా ఉందని హాస్టల్ సిబ్బందికి చెప్పడంతో వారు గొంతు నొప్పి మాత్రలు ఇచ్చారు. రాత్రికి కడుపు నొప్పి ఎక్కువ కావడంతో వెంటనే చికిత్సనిమిత్తం సర్వజన ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించగా ఏదో ద్రావకం తాగినట్లు తేలింది. అప్రమత్తమైన వైద్యులు, హాస్టల్ సిబ్బంది సర్వజన ఆసుపత్రిలోని ప్రత్యేక వార్డుకు తరలించి వారికి వైద్యమందించారు. ప్రస్తుతం నలుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్టు వైద్యులు తెలిపారు. తల్లిదండ్రులకు సమాచారం తెలపడంతో వారు ఆసుపత్రి వద్దకు చేరుకుని వారి పిల్లల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

ధర్మవరంలో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

- సుపరిపాలన అందించిన నేత : మధ్యప్రదేశ్ సిఎం

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్ (శ్రీ సత్యసాయి జిల్లా)

దేశంలో సుపరిపాలన అందించిన నేత మాజీ ప్రధాని వాజ్‌పేయి అని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ కొనియాడారు. ధర్మవరంలో వాజ్‌పేయి విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ యాదవ్ సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మోహన్ యాదవ్, పలువురు కూటమి ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ యాదవ్ మాట్లాడుతూ... దేశానికి సుపరిపాలన అందించి భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా వాజ్‌పేయి నిలిచారన్నారు. ప్రజల అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ కుమార్తె... సంస్కృతి స్వచ్ఛంద సంస్థ పేరుతో 1,098 మంది విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి యోజన పథకం కింద గృహ నిర్మాణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

అటల్-మోడీ యాత్ర ప్రారంభం

వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన అటల్-మోడీ సుపరిపాలన యాత్రను ధర్మవరంలో ప్రారంభించారు. జనవరి ఐదు వరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్.మాధవ్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రవ్యాప్త రథయాత్రను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు.

నెల్లూరు జైలుకు పిన్నెల్లి సోదరులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి/మాచర్ల

సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. వారికి మాచర్ల కోర్టు న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. తరువాత వారిని నెల్లూరు జైలుకు తరలించారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలో ఇటీవల జరిగిన టిడిపి నేతల జంట హత్య కేసులో కుట్రదారులుగా ఆరోపణల ఎదుర్కొంటున్న వారికి ఇటీవల హైకోర్టులో మంజూరైన బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. 15 రోజుల్లో లొంగిపోవాలని ఇటీవల సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగిపోయారు. పిన్నెల్లిని కలిసేందుకు వెళ్తున్న వైసిపి నాయకులు అంబటి రాంబాబు, విడదల రజనీ, నూరిఫాతిమా, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, అన్నాబత్తుని శివకుమార్‌లను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేశారు.

kotak
[illegible]
www.kotak.com
[illegible]
22-[illegible]-2025 [illegible] 11.00 [illegible]

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
GLN3886176	[illegible]	[illegible]	[illegible]	[illegible]	483.70
GLN4094023	[illegible]	[illegible]	[illegible]	[illegible]	215.60
GLN3909987	[illegible]	[illegible]	[illegible]	[illegible]	246.70
GLN3879524	[illegible]	[illegible]	[illegible]	[illegible]	202.70
GLN4046354	[illegible]	[illegible]	[illegible]	[illegible]	101.70
GLN4103003	[illegible]	[illegible]	[illegible]	[illegible]	99.50
GLN4102990	[illegible]	[illegible]	[illegible]	[illegible]	101.10
GLN3965840	[illegible]	[illegible]	[illegible]	[illegible]	77.50
GLN3882834	[illegible]	[illegible]	[illegible]	[illegible]	61.40
GLN3929100	[illegible]	[illegible]	[illegible]	[illegible]	55.15
GLN3918930	[illegible]	[illegible]	[illegible]	[illegible]	58.50
GLN3934205	[illegible]	[illegible]	[illegible]	[illegible]	53.30
GLN4063265	[illegible]	[illegible]	[illegible]	[illegible]	46.00
GLN4082240	[illegible]	[illegible]	[illegible]	[illegible]	46.30
GLN3920599	[illegible]	[illegible]	[illegible]	[illegible]	38.90
GLN3874235	[illegible]	[illegible]	[illegible]	[illegible]	38.80
GLN3844159	[illegible]	[illegible]	[illegible]	[illegible]	41.00
GLN4121233	[illegible]	[illegible]	[illegible]	[illegible]	31.50
GLN3861191	[illegible]	[illegible]	[illegible]	[illegible]	39.90
GLN4090857	[illegible]	[illegible]	[illegible]	[illegible]	33.00
GLN3878132	[illegible]	[illegible]	[illegible]	[illegible]	45.00
GLN3867080	[illegible]	[illegible]	[illegible]	[illegible]	35.40
GLN4088844	[illegible]	[illegible]	[illegible]	[illegible]	26.20
GLN3844724	[illegible]	[illegible]	[illegible]	[illegible]	29.60
GLN3965855	[illegible]	[illegible]	[illegible]	[illegible]	28.60
GLN3852922	[illegible]	[illegible]	[illegible]	[illegible]	22.80
GLN3965860	[illegible]	[illegible]	[illegible]	[illegible]	22.80
GLN3882888	[illegible]	[illegible]	[illegible]	[illegible]	26.68
GLN4118128	[illegible]	[illegible]	[illegible]	[illegible]	16.20
GLN3531223	[illegible]	[illegible]	[illegible]	[illegible]	28.40
GLN3909586	[illegible]	[illegible]	[illegible]	[illegible]	15.90
GLN4052258	[illegible]	[illegible]	[illegible]	[illegible]	13.95
GLN3880602	[illegible]	[illegible]	[illegible]	[illegible]	15.10
GLN3882906	[illegible]	[illegible]	[illegible]	[illegible]	17.00
GLN3859118	[illegible]	[illegible]	[illegible]	[illegible]	14.90
GLN4036998	[illegible]	[illegible]	[illegible]	[illegible]	11.70
GLN3882845	[illegible]	[illegible]	[illegible]	[illegible]	12.10
GLN3818734	[illegible]	[illegible]	[illegible]	[illegible]	11.50
GLN4016805	[illegible]	[illegible]	[illegible]	[illegible]	10.98
GLN4097387	[illegible]	[illegible]	[illegible]	[illegible]	9.80
GLN3882912	[illegible]	[illegible]	[illegible]	[illegible]	13.70
GLN3009538	[illegible]	[illegible]	[illegible]	[illegible]	8.30
GLN3848392	[illegible]	[illegible]	[illegible]	[illegible]	6.40

[illegible]


పినరయి విజయన్

కేరళ స్థానిక సంస్థల ఎన్నికలు

- కన్నూర్‌లో ఓటేసిన సిఎం పినరయి విజయన్

తిరువనంతపురం : కేరళ స్థానిక సంస్థల ఎన్నికలు డిసెంబర్ 9, 11 తేదీల్లో రెండు దశల్లో జరుగుతున్నాయి. గురువారం రెండో దశ పోలింగ్ జరుగుతుంది. ఈ సందర్భంగా కన్నూర్ గ్రామ పంచాయతీలోని చెరికల్ జూనియర్ బేసిక్ పాఠశాలలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా, తాజాగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో సానుకూల స్పందన ఉందని, కచ్చితంగా ఈ ఎన్నికల్లో అన్ని ప్రాంతాల్లో ఎల్‌డిఎఫ్ చారిత్రాత్మక విజయం సాధిస్తుందని సిఎం విజయన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎస్‌ఐఆర్ పేరుతో 'ఓట్ చోరీ'

- ఓట్ల తొలగింపునకు మేము వ్యతిరేకం
- పారదర్శకత, విశ్వసనీయతకే సవాల్‌గా ఇసి వైఖరి
- మీరు చట్టాలను మార్చవచ్చు, కానీ ప్రజల గొంతును అణచలేరు
- రాజ్యసభలో ప్రతిపక్షాల విమర్శలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) పేరుతో 'ఓట్ చోరీ'కి పాల్పడుతున్నారని ప్రతిపక్ష నేతలు విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో పౌరుల ఓట్లను తొలగింపుకు తాము వ్యతిరేకమని, రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కుకు భంగం వాటిల్లితే తాము చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం వైఖరి పారదర్శకత, విశ్వసనీయతకే సవాల్‌గా మారిందని అన్నారు. గురువారం రాజ్యసభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో ప్రతిపక్షనేతలు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరుతెన్నులపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎంపి అజయ్ మాకెన్ మాట్లాడుతూ భారత్ ప్రజాస్వామ్యానికి తల్లి వంటిదని మనం అంటున్నాం, కానీ ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం సజీవంగా లేదనడానికి అనేక రుజువులున్నాయని అన్నారు. అన్ని పార్టీలకు సమాన అవకాశాలు, పారదర్శకత, విశ్వసనీయత వంటి మూడు అంశాలు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని ఆయన అన్నారు.

2024 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారని, ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తరువాత మాత్రమే వాటిని అనుమతించారని ఆయన పేర్కొన్నారు. అదే బిజెపి బ్యాంక్ ఖాతాల జోలికి పోగలరా? అని ప్రశ్నించారు. హర్యానాలో ఎన్నికల సంఘం చేసిన వివిధ ప్రకటనలలో ఓటింగ్ శాతం స్థిరంగా లేదన్నారు. పారదర్శకతకు సంబంధించిన ఆందోళనలను కూడా ఆయన వ్యక్తం చేశారు. ఎన్నికల బూత్‌ల సిసిటివి ఫుటేజ్‌లను ఇకపై యాక్సెస్ చేయలేని విధంగా సవరణను తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. ఏ తప్పు జరగకపోతే, ఎన్నికల అధికారులను ఎందుకు తొలగిస్తున్నారని ప్రశ్నించారు. ప్రతిపక్షం మహిళలకు చెల్లింపులు చేయాలని ప్రయత్నించినప్పుడు, దానిని లంచంగా పరిగణించి మోడల్ కోడ్ ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తారని, కానీ అధికార పార్టీ అలా చేసినప్పుడు, ఎందుకు దాన్ని అమలు చేయటం లేదని ప్రశ్నించారు. మీరు చట్టాలను మార్చవచ్చు, కానీ ప్రజల గొంతును అణచవేయలేరని అని ఆయన అన్నారు.

ఎన్నికల వ్యవస్థలో చాలా సమస్యలను ఈవిఎంలు కలిగిస్తున్నాయని డిఎంకె ఎంపి ఎన్ఆర్ ఎలాంగో అన్నారు. నేడు మన దగ్గర పారదర్శక ఎన్నికల వ్యవస్థ లేదన్నారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన ఈవిఎం డిజైన్ చాలా సమస్యలను కలిగిస్తోందని తెలిపారు. పారదర్శకత లేకపోవడం, సాంకేతిక సవాళ్లను ఈవిఎంలతో ఉత్పన్నం అవుతున్నాయని తెలిపారు. ఓటరు, కంట్రోల్ యూనిట్ మధ్య ప్రత్యక్ష సంబంధం లేదని ఆయన నొక్కి చెప్పారు. సింబల్ లోడింగ్ యూనిట్లలో ఏముందో ఎవరికీ తెలియదని ఆయన అన్నారు. టిఎంసి ఎంపి డోలా సేన్ మాట్లాడుతూ ఎన్నికల సంస్కరణలను తాము వ్యతిరేకించడం లేదని, ఓటర్లను జాబితాను తొలగించడంతో తయారు చేసే జాబితాలను తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటు చోరీ అంగీకరించమని, దేశ ప్రజల హక్కులను హరిస్తే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. అన్నాడిఎంకె ఎంపి తంబిదురై మాట్లాడుతూ ఎస్ఐఆర్ అంశం విచారణలో ఉందని, దాని గురించి తాము మాట్లాడలేమని అన్నారు. ఆప్ ఎంపి సంజయ్ సింగ్, వైసిపి ఎంపి వైవి సుబ్బారెడ్డి, బిజెపి ఎంపి సుదాన్షు త్రివేది, బిజెడి ఎంపి సుభాషిష్ ఖుంటియా తదితరులు చర్చలో పాల్గొన్నారు. చర్చ నేడు (శుక్రవారం) కూడా కొనసాగనుంది

అమిత్ షా ఒత్తిడిలో ఉన్నారు

- ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఒత్తిడికి గురైనట్లు ఉన్నారని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. గురువారం పార్లమెంట్ ఆవరణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఓటు చోరీపై తన విలేకరుల సమావేశంలో లేవనెత్తిన అంశాలపై పార్లమెంట్‌లో చర్చించాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను నేరుగా సవాలు చేసినప్పటికీ, ఎటువంటి సమాధానం రాలేదని అన్నారు. 'ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చ సమయంలో పార్లమెంటులో అమిత్ షా చాలా ఆందోళనగా కనిపించారు. ఆయన చేతులు వణుకుతున్నాయి. ఆయన వాడిన భాష కూడా సరిగా లేదు. అమిత్ షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు. ఇది నిన్న దేశమంతా చూసింది. ఆయన ఏ ప్రశ్నకూ సరైన సమాధానం ఇవ్వలేదు. వేటికీ ఆధారం చూపలేదు. మీడియా సమావేశంలో అమిత్ షాని నాతో చర్చకు రావాలని సవాల్ విసిరాను. దానికి కూడా ఆయన నుంచి ఎలాంటి స్పందనా రాలేదు' అని అన్నారు.

కాలుష్యంతో నిండిన ఢిల్లీ నుంచి పార్లమెంట్ సమావేశాలు మార్చాలి

కాలుష్యంతో నిండిన ఢిల్లీ నుంచి పార్లమెంట్ సమావేశాలను వేరొక ప్రాంతానికి మార్చాలని బిజెడి రాజ్యసభ ఎంపి మానస్ రంజన్ మంగరాజ్ కోరారు. గురువారం రాజ్యసభలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. దేశ రాజధాని కాలుష్య సంక్షోభాన్ని మానవ నిర్మిత విపత్తుగా అభివర్ణించారు. గాలి నాణ్యత మెరుగుపడే వరకు పార్లమెంట్ శీతాకాల, బడ్జెట్ సమావేశాలను ఢిల్లీ వెలుపలికి మార్చాలని డిమాండ్ చేశారు. ఎంపిలు, పార్లమెంట్ అధికారులు, డ్రైవర్లు, పారిశుధ్య కార్మికులు, భద్రతా సిబ్బంది ప్రతిరోజూ విషపూరిత గాలికి గురవుతున్నారని అన్నారు. కాలుష్యం ఎక్కువగా ఉన్న నెలల్లో కీలకమైన పార్లమెంటరీ సమావేశాలను నిర్వహించడం వల్ల అనవసరంగా ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నామని పేర్కొన్నారు. భువనేశ్వర్, హైదరాబాద్, గాంధీనగర్, బెంగళూరు, గోవా, డెహ్రాడూన్ వంటి అనేక నగరాలను ప్రత్యామ్నాయాలుగా ఆయన సూచించారు

విశాఖ నగరంలో పెరుగుతున్న కాలుష్యం

- వైసిపి ఎంపి గొల్ల బాబూరావు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

విశాఖపట్నం నగరంలో పెరుగుతున్న కాలుష్యం అంశాన్ని వైసిపి ఎంపి గొల్ల బాబూరావు లేవనెత్తారు. గురువారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక కేంద్రంగా విశాఖ నగరం వేగంగా అభివృద్ధి చెందడం పట్ల సంతోషించాలా లేక పెరుగుతున్న కాలుష్యం గురించి ఆందోళన చెందాలా? అని అన్నారు. వాహనాలతో పాటు పారిశ్రామిక కాలుష్యం, రోడ్డు దుమ్ము కూడా ఈ పెరుగుదలకు రెండు కారణాలని ఆయన అన్నారు.

లోక్‌సభలో మాట్లాడుతున్న ఎంపి లావు శ్రీ కృష్ణ దేవరాయలు

పత్తి రైతులను కేంద్రం ఆదుకోవాలి
టిడిపి ఎంపి లావు శ్రీ కృష్ణ దేవరాయలు

ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ వల్ల పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని, సంక్షోభంలో ఉన్న పత్తి రైతులను కేంద్రం ఆదుకోవాలని టిడిపి ఎంపి లావు శ్రీ కృష్ణ దేవరాయలు కోరారు. గురువారం లోక్‌సభలో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఈ తుఫాన్ వల్ల సుమారు 1.8 లక్షల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిందని, 1.25 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి పంట రంగు మారటం కానీ, పాడవ్వటం జరిగిందని అన్నారు. ఏపిలోని పల్నాడు, గుంటూరు, కృష్ణా , బాపట్ల జిల్లాల్లో ఎక్కువగా పంట దెబ్బతిందన్నారు. ఈ ఏడాది కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) తీసుకొచ్చిన స్లాట్ సిస్టమ్ వల్ల రైతులు పత్తిని అమ్ముకునేందుకు మరీ ఇబ్బంది పడుతున్నారని, ఈ స్లాట్‌లని మరింత పెంచాలని కోరారు. పల్నాడులోని పిడుగురాళ్ల, నడికుడి, నరసరావుపేటలో ఉన్ననాలుగు జిన్నింగ్ మిల్స్‌లో 5,450 క్వింటాల్ల ప్రత్తి ప్రాసెస్ చేయగల సామర్థ్యం ఉండి కూడా కేవలం 3,550 క్వింటాల్లను ఈ స్లాట్ సిస్టమ్ వల్ల ప్రాసెస్ చేస్తున్నాయని అన్నారు. కేంద్రం చొరవ చూపి సమస్యను పరిష్కారం చేయాలన్నారు. రైతులు తమ పత్తిని అమ్ముకోవడానికి వీలుగా సిసిఐ అన్ని జిన్నింగ్ మిల్లుల్లో స్లాట్లను పొడిగించాలన్నారు. అలాగే వర్షం వల్ల రంగు మారిన, తేమ ఉన్న పంటను రేటు తక్కువ అయినా కొనుగోలు చేయాలని కోరారు. సిసిఐ పత్తి తేమ విషయంలో విధించిన నిబంధనలను 18 శాతానికి సడలించాలని కోరారు.

గోవా నైట్‌క్లబ్ ఘటన

థాయిలాండ్‌లో యజమానుల అరెస్టు

పనాజీ : గోవా నైట్‌క్లబ్ అగ్నిప్రమాదం కేసులో ప్రధాన నిందితులు, క్లబ్ యజమానులు సౌరభ్ లూథ్రా, గౌరవ్ లూథ్రాలను థాయ్‌లాండ్‌లో గురువారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. వీరిని వీలైనంత త్వరాగా థాయిలాండ్ నుంచి భారత్‌కు తీసుకునివస్తామని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తెలిపారు. ఈ విషయంలో గోవా పోలీసులు, సిబిఐ బృందం ముమ్మరంగా కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే, ఈ అగ్ని ప్రమాదం కేసులో స్థానిక పంచాయితీ అధికారి ఒకరు దర్యాప్తునకు సహకరించడం లేదని ఆయన్ను కూడా అరెస్టు చేస్తామని చెప్పారు. అగ్ని ప్రమాదం తరువాత విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలపై ముగ్గురు ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేశామని, వీరిలో ఇద్దరు షామిలా మోంటెరో, సిద్ధి హలార్‌ంకర్ దర్యాప్తునకు సహకరిస్తున్నాని తెలిపారు. మూడో అధికారి, పంచాయితీ కార్యదర్శి రఘువీర్ బాగ్కర్ సహకరించడం లేదని చెప్పారు.

లూథ్రా సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్ల కొట్టివేత

గోవా నైట్‌క్లబ్ అగ్నిప్రమాదం కేసులో సౌరభ్ లూథ్రా, గౌరవ్ లూథ్రాలు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను ఢిల్లీ కోర్టు గురువారం తిరస్కరించింది. థాయిలాండ్ నుంచి భారత్‌కు తిరిగి వచ్చిన వెంటనే అరెస్టు చేయకుండా ఉండటానికి నాలుగు వారాల ట్రాన్సిట్ ముందస్తు బెయిల్ పిటీషన్‌ను వీరు బుధవారం కోర్టులో దాఖలు చేశారు. అదనపు సెషన్స్ జడ్జి వందన ఈ పిటిషన్ తోసిపుచ్చారు.

సహ-యజమాని అజయ్ గుప్తాకు ఏడు రోజుల కస్టడీ

ఈ కేసులో అరెస్టయిన క్లబ్ సహ-యజమాని అజయ్ గుప్తాకు గోవాలోని కోర్టు ఏడు రోజుల పోలీసుకస్టడీ విధించింది. అజయ్ గుప్తాను ఢిల్లీలో అరెస్టు చేసిన గోవా పోలీసులు ట్రాన్సిట్ రిమాండ్‌పై రాష్ట్రానికి తీసుకొచ్చారు. కోర్టులో హాజరు పర్చిన తరువాత అంజునా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు.

ఈనెల 6న రాత్రి 11.45 గంటల సమయంలో ఉత్తర గోవాలోని బిర్చ్ బై రోమియో లేన్ క్లబ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 25 మంది మరణించారు. క్లబ్ యజమానులు సౌరభ్ లూథ్రా, గౌరవ్ లూథ్రాలు ఈ 7న ఉదయం 5.30 గంటలకు ఓ విమానంలో థాయ్‌లాండ్‌లోని పుకెట్‌కు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. వారి పాస్‌పోర్టులు సస్పెండ్ అయిన నేపథ్యంలో ఆ దేశంలో ఉండటం చట్టవిరుద్ధం. దాంతో అక్కడి అధికారులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని 24 గంటల్లో భారత్‌కు తరలించే అవకాశం ఉందని సమాచారం.

ఆఫ్ఘన్‌పై పాక్ దాడులను ఖండిస్తున్నాం: భారత్

వాషింగ్టన్ : ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడటాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. చిన్నారులు, మహిళలు, క్రికెటర్లపై దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని పేర్కొంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో జరిగిన చర్చలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ ఈ విషయాన్ని తెలిపారు. చర్చలో ఆయన మాట్లాడుతూ.. 'ఐక్యరాజ్య సమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాలను భారత్ గౌరవిస్తుంది. అమాయకులైన పౌరుల రక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

చాలా ఏళ్లుగా బలహీన పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రజలపై ఇలాంటి దాడులు చేయడం సరికాదు. క్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్న ఆఫ్ఘనిస్తాన్‌పై బహిరంగ బెదిరింపులు, యుద్ధచర్యలు వంటివి అంతర్జాతీయ చట్టాన్ని స్పష్టంగా ఉల్లంఘించడమే. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం' అని అన్నారు. ఆఫ్ఘనిస్థాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను తాము సమర్థిస్తున్నామని ఉద్ఘాటించారు. అక్కడి భద్రతా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఆఫ్ఘన్ ప్రభుత్వంతో సంబంధాలు పెంచుకోవడంపై భారత వైఖరిని ఉద్ఘాటించారు.

కరేబియన్ తీరంలో ఆగని అమెరికా దాడులు

- వెనిజులా ఆయిల్ ట్యాంకర్ స్వాధీనం
- ఇది సముద్ర దొంగతనమే : మదురో ఆగ్రహం

వాషింగ్టన్ : కరేబియన్ తీరంలో అమెరికా దాడులను కొనసాగిస్తుంది. . తాజాగా వెనిజులాకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్‌పై దాడి చేసి దానిని స్వాధీనం చేసుకుంది. అధ్యక్ష భవనంలో విలేకరులతో స్వయంగా ట్రంప్ ఈ విషయాన్ని తెలిపారు. 'మేము ఇప్పుడే వెనిజులా తీరంలో ఒక ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్నాము. అది చాలా పెద్ద ట్యాంకర్. ఇప్పటి వరకూ మేము స్వాధీనం చేసుకున్న ట్యాంకర్లలో ఇదే అత్యంత పెద్దది' అని చెప్పారు. ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్న దృశ్యాలతో ఉన్న వీడియోను అటార్నీ జనరల్ పామ్ బాండీ విడుదల చేశారు. ఆంక్షలను ఎదుర్కొంటున్న ట్యాంకర్ వెనిజులా నుంచి ఇరాన్‌కు ముడి చమురును రవాణా చేస్తోందని తెలిపారు. ఎఫ్‌బిఐ, రక్షణ శాఖ, హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం, అమెరికా తీరగస్తీ దళం సంయుక్తంగా ఈ దాడికి పాల్పడినట్లు వివరించారు. 'వెనిజులా ఆయిల్ ట్యాంకర్ విదేశీ ఉగ్రవాద సంస్థలకు మద్దతుగా అక్రమంగా చమురును రవాణా చేస్తోంది. ఈ ట్యాంకర్‌పై అమెరికా అనేక సంవత్సరాలుగా నిషేధం విధిస్తోంది' అని చెప్పారు. ట్యాంకర్‌లోని చమురును ఏం చేస్తారని విలేకరులు అడిగిన ప్రశ్నకు ట్రంప్ సమాధానమిస్తూ దానిని తమ వద్దే ఉంచుకుంటామని చెప్పారు.

దాడి జరిగిందిలా...

ట్రంప్ విడుదల చేసిన వీడియో ఫుటేజ్ ప్రకారం...అమెరికా సైనిక హెలికాప్టర్ ఓ పెద్ద నౌక పైన చక్కర్లు కొట్టింది. అందులోని సైనికులు తాళ్ల సాయంతో నౌకపై దిగారు. వారు తుపాకులు పట్టుకొని నౌకలో తిరిగారు. నౌకను స్వాధీనం చేసుకున్నారు. యుద్ధ విమాన వాహక నౌక యూఎస్ఎస్ గెరాల్డ్ ఫోర్డ్ నుంచి హెలికాప్టర్ బయలుదేరిందని సీనియర్ సైనికాధికారి ఒకరు తెలిపారు. ఈ వాహక నౌకను గత నెలలోనే అమెరికా ప్రభుత్వం కరేబియన్‌లో మోహరించింది. ఇందులో రెండు హెలికాప్టర్లు, పది మంది తీర గస్తీ సభ్యులు, పది మంది నౌకాదళ సభ్యులతో పాటు ప్రత్యేక దళాలు కూడా ఉంటాయి. కాగా ఇలాంటి మరిన్ని దాడులకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధపడుతున్నదని సమాచారం.

సముద్రపు దొంగలు...హంతకులు : వెనిజులా

అమెరికా చర్యను వెనిజులా తీవ్రంగా ఖండించింది. దీనిని అంతర్జాతీయ సముద్ర దొంగతనంగా అభివర్ణించింది. దేశాధ్యక్షుడు నికొలస్ మదురోపై ఒత్తిడిని పెంచడానికి ట్రంప్ చేస్తున్న తాజా ప్రయత్నమని విమర్శించింది. తన వద్ద ఉన్న అపారమైన చమురు నిల్వలను దోచుకోవడానికి అమెరికా కుట్ర పన్నుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికాను హంతకురాలిగా, దొంగగా, సముద్ర దొంగగా వెనిజులా ఆంతరంగిక శాఖ మంత్రి డయాస్‌డడో కాబెల్లో అభివర్ణించారు. ప్రపంచంలో అనేక యుద్ధాలను అమెరికా ఇలాగే మొదలు పెట్టిందని గుర్తు చేశారు. కాగా, వెనిజులా ఎన్నడూ 'చమురు కాలనీ' కాబోదని అధ్యక్షుడు నికొలస్ మదురో ఇప్పటికే స్పష్టం చేశారు. మదురో బుధవారం ఒక ర్యాలీలో ప్రసంగిస్తూ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న అమెరికన్లకు సందేశాన్ని ఇచ్చారు. 'వెనిజులాతో యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న అమెరికన్లకు నేనే ఓ సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నాను. బాగా పేరు తెచ్చుకున్న పాటను మీకు గుర్తు చేస్తున్నాను. బాధపడకండి...సంతోషంగా ఉండండి అనేదే ఆ పాట' అని అన్నారు. ఇదిలావుండగా అమెరికా ఆంక్షలు విధించిన 30కి పైగా నౌకలు వెనిజులాలో వ్యాపారాలు చేసుకుంటున్నాయి. ఇప్పుడు వాటిని లక్ష్యంగా చేసుకొని అమెరికా చర్యలు చేపట్టే అవకాశం ఉన్నదని విశ్లేషకులు హెచ్చరించారు.

పెరిగిన ధరలు

చమురు ట్యాంకర్‌ను అమెరికా స్వాధీనం చేసుకున్నదన్న వార్తల నేపథ్యంలో సరఫరాలకు అంతరాయం కలుగుతుందన్న ఆందోళన కారణంగా బ్రెంట్ క్రూడ్ ధరలు పెరిగిపోయాయి. అమెరికా చర్య సరకు రవాణాదారులను భయపెడుతోందని, వెనిజులా చమురు ఎగుమతులకు మరింత విఘాతం ఏర్పడే ప్రమాదం ఉన్నదని విశ్లేషకులు హెచ్చరించారు.

ఎస్‌సి పారిశ్రామికవేత్తలపై వివక్ష తగదు

(మొదటిపేజి తరువాయి)

ఇలా ఉంటే వారు ఎలా బతకాలని ప్రశ్నిం చారు. ఇది పారిశ్రామివేత్తల పట్ల వివక్ష కాదని, ఎస్‌సి, ఎస్‌టిలపట్ల వివక్ష అని అన్నారు. దీనికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని, వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. విశాఖపట్నంలో గూగుల్ వస్తుందని రూ.22 వేల కోట్ల సబ్సిడీ ఇస్తున్నారని, అది అదానీ కంపెనీ అని అన్నారు. ఇప్పటికే విశాఖలో అదానీ కంపెనీకి 400 ఎకరాలు ఇచ్చారని అన్నారు. ఇప్పుడు గూగుల్‌ను అడ్డం పెట్టుకుని వేల కోట్ల సబ్సిడీలు పొందుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అదానీ, అంబానీని తాకట్టు పెట్టేందుకే టిడిపి పరిపాలన చేస్తుందా అని ప్రశ్నించారు.

అంగన్‌వాడీలతో చర్చించి సమస్య పరిష్కరించాలి

అంగన్‌వాడీలు ఆందోళనకు సిద్ధమవుతున్నారని, రెండేళ్లకు పూర్వం జరిగిన ఆందోళనకు అప్పటి ప్రభుత్వం దిగివచ్చి అనేక హామీలు ఇచ్చిందని, తెలుగుదేశం నాయకులు చంద్రబాబునాయుడు కూడా తాము అధికారంలోకి వస్తే పరిష్కరిస్తామని చెప్పారని, ఇప్పటికీ పరిష్కారం చేయలేదని అన్నారు. అంగన్‌వాడీల వేతనాలు కూడా పెంచలేదని తెలిపారు.

వాస్తవంగా అంగన్‌వాడీ సెంటర్లలో ఎక్కువగా పేదల పిల్లలే ఉన్నారని, వారికి అంగన్‌వాడీలు ఎంతో ఉపయోగంగా ఉంటే వారిని మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. పైగా అక్షయపాత్రలో కలిపేస్తున్నారని, వారు కనీసం గుడ్డు కూడా పెట్టరని తెలిపారు. అలా అయితే పోషకాలు ఎలా అందుతాయని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీ సెంటర్లను బలోపేతం చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. గుజరాత్ హైకోర్టు అంగన్‌వాడీలకు రూ.20 వేలు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని రాష్ట్రంలో మాత్రం కనీస వేతనం ఇవ్వడం లేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారికి కనీస వేతనాలు ఇవ్వాలని, ఆందోళనకు ముందే వారితో చర్చించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.అంగన్‌వాడీలు ఫోన్లు పనిచేయడం లేదని, తిరిగి ఇచ్చేస్తేనే ప్రభుత్వం రూ.70 కోట్లతో ఫోన్లు కొని ఇస్తోందని, ప్రభుత్వానికి దయకలిగి చేయడం లేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ఇండిగో సమస్యకు కేంద్రమే కారణమని సరైన నియంత్రణ, పాలనా లేకుండా ఇండిగోకు పెద్దఎత్తున అనుమతులు ఇచ్చిన కేంద్రమే దీనికి బాధ్యత వహించాలని శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికలకు ఫండ్ ఇచ్చారనే పేరుతో ఏమి చేసినా పట్టించుకోలేదని, దీనివల్ల సంక్షోభం ఏర్పడిందని అన్నారు. దీన్నుండి బయటపడేందుకు వందేమాతరం అంశాన్ని ముందుకు తెచ్చారని, దానికి మతం రంగు పులుముతున్నారని అన్నారు. వాస్తవంగా స్వాతంత్ర్య పోరాటకాలంలో వందేమాతరం హిందూ, ముస్లిం ఐక్యతకు ప్రతీకగా ఉందని తెలిపారు. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించిందని తెలిపారు. అలాగే ఇంక్విలాబ్ జిందాబాద్, జైహింద్ అనే నినాదాలు కూడా స్వాతంత్ర్య పోరాటకాలంలో చైతన్యాన్ని రగిల్చాయని, అవి వారసత్వ నినాదాలని తెలిపారు. వీటిని మతానికి కలిపి మత ఘర్షణలు సృష్టించేలా ఉపయోగించడాన్ని ప్రజలు సహించకూడదని తెలిపారు.

దళితవాడల్లో భారీగా బెల్టుషాపులు

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికీ 1200 కేంద్రాలు మినీ కేంద్రాలుగా ఉన్నాయని, అంటే అన్ని పనులూ అంగన్‌వాడీలే చేసుకోవాలని తెలిపారు. వారు ఎదుర్కొంటున్న జీతాల సమస్యను పరిష్కరించలేదని పేర్కొన్నారు. మరోవైపు దళితవాడల్లో బెల్టుషాపులు ఎక్కడికక్కడ పెద్దఎత్తున వ్యాపారం చేస్తున్నాయని వివరించారు.

కుటుంబాలు చిద్రమవుతున్నాయని, వీటిల్లో ఎక్కువగా దళితుల కుటుంబాలే ఉన్నాయని తెలిపారు. ఎసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న వారికి చాలా చోట్ల వారికి పరిహారం ఇవ్వడం లేదని వివరించారు. అసైన్డ్ భూములనే పేరుతో తుఫాన్లలో దెబ్బతిన్న వారికి పరిహారం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. 25 వేల కోట్ల పొదుపు గ్రూపుల డబ్బులు బ్యాంకుల్లో ఉన్నాయని తెలిపారు. దళితవాడల్లో మహిళలు రుణాలు కట్టకపోతే అన్ని గ్రూపులకూ వసూలు బాధ్యత అప్పగిస్తున్నారని అన్నారు. ఆకివీడులో డ్వాక్రా మహిళ ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని, బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలని, పొదుపు గ్రూపుల రుణాల పేరుతో మహిళలపై వేధింపులు ఆపాలని కోరారు.

భారత్‌లోనే ఆదాయ అసమానతలు ఎక్కువ !

- ఒక్క శాతం వద్ద 40 శాతం సంపద
- 10శాతం మంది వద్ద 58శాతం ఆదాయం
- 50శాతం మంది వద్ద 15శాతం ఆదాయం
- గత పదేళ్లలో మార్పులేని మహిళా కార్మిక ప్రాతినిధ్యం
- ప్రపంచ అసమానతల నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ : భారతదేశంలో ఆదాయ అసమానతలు ప్రపంచ దేశాల్లోకెల్లా అత్యధికంగా వున్నాయి. కేవలం 10శాతం మంది దేశ ఆదాయంలో 58శాతాన్ని సముపార్జిస్తున్నారు. అదే సమయంలో కిందనున్న 50శాతం మంది కేవలం 15శాతం ఆదాయాన్నే సంపాదించుకోగలుగుతున్నారు. ఆర్థికవేత్తలు లూకాస్ చాన్సెల్, రికార్డో గోమెజ్-కారెరా, రొవాడియా మోషరీఫ్, థామస్ పికెటిలు రూపొందించిన, తాజాగా విడుదలైన ప్రపంచ అసమానతల నివేదిక 2026 ఈ విషయాలను తేటతెల్లం చేసింది.



సంపదలో అసమానతలు.

భారతదేశం సంపదలో అసమానతలు మరింత ఎక్కువగా వున్నాయని నివేదిక స్పష్టం చేసింది.. సంపన్నులైన కేవలం 10శాతం మందికి దేశంలోని మొత్తం సంపదలో దాదాపు 65శాతంపై ఆధిపత్యం చెలాయిస్తున్నారు. ఒక శాతం మంది కుబేరుల వద్ద దాదాపు 40శాతం సంపద పోగుపడి వుంది. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ ల్యాబ్ బుధవారం ఈ నివేదికను విడుదల చేసింది. సంపన్నుల వద్దే సంపద పోగుపడుతూ వుంటే నిరుపేదలు మరింతగా దారిద్ర్యంలో కునారిల్లుతున్నారని నివేదిక స్పష్టం చేసింది. ఈ పరిస్థితులను మార్చాలంటే ప్రభుత్వాలు విధానపరమైన మార్పులు తీసుకురావాలని పేర్కొంది. విద్య, సార్వజనీన ఆరోగ్య సంరక్షణ, నగదు బదిలీలు, పెన్షన్లు వంటి పున:పంపిణీ కార్యక్రమాల్లో ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాలని సూచించింది. ప్రగతిశీల పన్నుల విధానం, సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరింది. 2022లో విడుదలైన అప్పటి ప్రపంచ అసమానతల నివేదిక ప్రకారం టాప్ 10శాతం మంది వ్యక్తుల దగ్గర 57శాతం మేరా జాతీయ ఆదాయం వుంది. అదేసమయంలో కింది స్థాయిలో 50శాతం మంది వాటా 2021లో కేవలం 13శాతంగా వుంది.

సగటు వార్షిక ఆదాయం దాదాపుగా 6200 యూరోలుగా వుంటే, సగటు సంపద 28వేల యూరోలుగా వుంది. మహిళా కార్మికుల ప్రాతినిధ్యం చాలా తక్కువగా అంటే 15.7శాతంగా వుంది. గత దశాబ్ద కాలంలో ఎలాంటిపురోగతి లేదు. మొత్తమ్మీద, ఆదాయాలు, సంపద, లింగ వైవిధ్యత వంటి పలు అంశాల్లో భారతదేశంలో అసమానతలు చాలా లోతుగా పాతుకుపోయాయని, వీటివల్ల ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న వ్యవస్థాగతమైన విభేదాలను ఆ నివేదిక ప్రముఖంగా పేర్కొంది. ఆర్థికవేత్తలు జయతి ఘోష్, జోసెఫ్ స్టిగ్లిట్జ్‌లు ఈ నివేదికకు ముందు మాట రాశారు.

అంతర్జాతీయంగా సంపద చారిత్రక ఎత్తులకు చేరుకుంది. కానీ అత్యంత అసమానమైన రీతిలో పంపిణీ అవుతోంది. అగ్ర స్థానంలో వున్న 0.001శాతం మంది అంటే 60వేల కన్నా తక్కువమంది కోటీశ్వరులు కింది స్థాయిలోని మానవాళి వద్ద మొత్తంగా గల సంపద కన్నా మూడు రెట్లు ఎక్కువ సంపదను కలిగి వున్నారు. వారి వాటా నిలకడగా పెరుగుతూ 1995లో దాదాపు 4శాతం నుండి ఈనాడు 6శాతానికి పైగా చేరుకుంది. పైగా అంతర్జాతీయ స్థాయిలో అసమానతలు పెచ్చరిల్లడం, బహుళపక్షవాదం బలహీనపడడం వంటి పరిణామాల నేపథ్యంలో ఈ ధోరణి చోటు చేసుకుందని నివేదిక పేర్కొంది.

మహిళల వాటా కేవలం 25 శాతమే..

1980ల్లో అంతర్జాతీయంగా మధ్య తరగతి ఆదాయ గ్రూపుల్లో భారత్ సాపేక్షంగా పెద్ద వాటా కలిగి వుంది. కానీ 2025 వచ్చేసరికి, దాదాపు భారత్‌లోని జనాభా అంతా ఆదాయ పంపిణీలో కింది స్థాయిలోని 50శాతంలో వున్నారు. అదే సమయంలో చైనా ఎగువ మధ్య తరగతి వర్గాల్లోకి చేరింది.

ఇక లింగ సమానతకు వచ్చినట్లైతే, భారతదేశంలో మహిళా కార్మికుల ప్రాతినిధ్యం అత్యంత తక్కువగా 15.7శాతం దగ్గరే నిలిచిపోయింది. గత పదేళ్ళలో ఎలాంటి మెరుగుదల లేదు. ఇక అంతర్జాతీయంగా చూసినట్లైతే, గంటకు పురుషుడు సంపాదించే దానిలో 61శాతాన్నే మహిళలు సంపాదిస్తున్నారు. అన్‌పెయిడ్ లేబర్‌ను కూడా చేర్చినట్లైతే ఇది 32శాతానికి పడిపోతుంది. అంతర్జాతీయంగా మొత్తం కార్మిక ఆదాయంలో మహిళల వాటా కేవలం 25శాతంగానే వుంది. 1990 నుండి దీంట్లో ఎలాంటి మార్పు లేకుండా పోయింది.

అమరవీరుల సన్మాన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డి.రాజా

ఫాసిస్టు శక్తులను ప్రతిఘటిద్దాం

• సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు అదే స్ఫూర్తితో ఫాసిస్టు శక్తులను ప్రతిఘటించాలని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా పిలుపునిచ్చారు. అనంతపురం లలిత కళా పరిషత్‌లో పార్టీ జిల్లా కమిటీ నేతృత్వంలో 250 మంది సిపిఐ అమరవీరుల కుటుంబాలను శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా డి.రాజా మాట్లాడుతూ... ప్రస్తుతం పార్లమెంట్‌లో మతాల మధ్య విభజన పెంచే ఉద్దేశంతో వందేమాతరం వంటి విషయాలపై చర్చను బిజెపి ముందుకు తీసుకురావడం విచారకరమన్నారు. స్వాతంత్రోద్యమంలో ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర లేదని చరిత్ర చెబుతోందన్నారు. ప్రధాని మోడీ బయటకు గాంధీ జపం చేస్తున్నా, ఆయన మనసులో గాంధీ హత్యకు బాధ్యుడైన నాథూరామ్ గాడ్సేనే ఉన్నారని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం విలువలను రాజ్యాంగ పీఠికలో అంబేద్కర్ పొందుపరిచారని, మతవాదులతో ఎప్పుడూ రాజీపడలేదన్నారు. కార్మికులు, కష్టజీవుల ప్రయోజనాలకు మోడీ విధానాలు పనికిరావని, అంబాని, ఆదానిల ప్రయోజనాల కోసం అవి పనికొస్తాయని విమర్శించారు. కమ్యూనిస్టుల పునరేకీకరణతో దేశ సమైక్యత సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ... డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.90 చేరిందని, త్వరలోనే అది వంద రూపాయలకు చేరనుండడం మోడీ సాధించిన ఘనత అని ఎద్దేవా చేశారు. హిందూ, ముస్లిం, క్రైస్తవులకు మధ్య తగాదాలు పెట్టి అల్లర్లు సృష్టిస్తున్న బిజెపికి అధికారంలో కొనసాగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, కార్యవర్గసభ్యులు సి.జాఫర్, జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై చలో విజయవాడ

• ఎపిడబ్ల్యూజెఎఫ్ నిర్ణయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

లేబర్ కోడ్ల అమలును ఉపసంహరించుకోవాలని, వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలను పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు పింఛన్ మంజూరు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని తదితర సమస్యలపై జనవరి నెలాఖరులో చలో విజయవాడ కార్యక్రమం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్రకార్యవర్గం నిర్ణయించింది. విజయవాడ బాలోత్సవ భవన్‌లో నిర్వహించిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం నిర్ణయాలను ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫెడరేషన్ మహాసభను విశాఖపట్నంలో ఫిబ్రవరి నెలలోగా నిర్వహించాలని, ముఖ్యమంత్రిని ముఖ్యఅతిథిగా ఆహ్వానించాలని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను అతిథులుగా పిలవాలని సమావేశం నిర్ణయించింది. పెండింగ్‌లో ఉన్న మిగిలిన జిల్లాల మహాసభలను రాష్ట్ర మహాసభలోపు నిర్వహించాలని జిల్లా శాఖలను ఆదేశించింది. జర్నలిస్టుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించేలా ఉన్న డిజిటల్ ప్రైవసీ చట్టానికి సంబంధించిన అంశంపై రౌండ్‌టేబుల్ గానీ సదస్సు గానీ ఈ నెలాఖరులోగా విజయవాడలో నిర్వహించాలని నిర్ణయించింది.

పాతికేళ్లుగా నిర్లక్ష్యం

• పడకేసిన గుర్లగెడ్డ ప్రాజెక్టు నిర్మాణం • అప్పుడప్పుడు రివైజ్డ్ అంచనాలతో సరి
• ఏటా పెరుగుతున్న బడ్జెట్ వ్యయం • నీరుగారుతున్న మూడు వేల ఎకరాల ఆయకట్టు లక్ష్యం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

గుర్ల గెడ్డ కాలువను కప్పేసి చదును చేసి వేసిన రియల్ ఎస్టేట్ వెంచరు

విజయనగరం జిల్లా మెంటాడ మండలం గుర్ల, అనంతగిరి మండలం రొంపల్లి పంచాయతీల పరిధిలో గుర్ల గెడ్డ జలాశయాన్ని 2000లో అప్పటి టిడిపి ప్రభుత్వం రూ.4.28కోట్ల అంచనా వ్యయంతో చేపట్టింది. 2,978 ఎకరాలకు సాగునీరు అందించాల న్నది దీని లక్ష్యం. వాస్తవానికి జలాశయం గట్టు పొడవు, ఎత్తు పెంచితే సుమారు 8వేల ఎకరాల వరకు సాగునీరు అందించవచ్చని సాగునీటి పారుదల శాఖ ఇంజినీర్లు అప్పట్లో చెప్పారు. ఇందుకు అనుగుణంగా ప్రాజెక్టు డిజైన్‌ను అప్‌గ్రేడ్ చేసి తగిన నిధులు కేటాయించాలని అప్పట్లో సిపిఎం నాయకులు ఆర్.కుప్పానాయుడు ఆధ్వర్యాన రైతులు పెద్దపోరాటమే చేశారు. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ సంగతి కాస్త అటుంచితే... నాటి బడ్జెట్‌తో జలాశయం ప్రధాన గట్టును దాదాపు నిర్మించినప్పటికీ, కొండవరకు ఉన్న 150 మీటర్ల మేర గట్టును అటవీశాఖ అనుమతులు లేవనే సాకుతో అసంపూర్తిగా వదిలేసింది. ఇప్పటికీ అటవీశాఖ అనుమతులు లేవనే చెబుతున్నారు. మరో వైపు ఎడమ కాలువ ద్వారా నీటిని మళ్లించేందుకు జలాశ యం నుంచి సుమారు కిలోమీటరు పొడవున అక్విడెక్టు నిర్మించారు. బడ్జెట్ సరిపోకపోవడం, రాజకీయ చిత్తశుద్ధి లేకపోవడం వంటి కారణాలతో కుడికాలువ పనులు ఆది లోనే హంసపాదులా నిలిచిపోయాయి. ఇదంతా 2004 ఎన్నికలకు ముందు మాట. ఆ తరువాత ప్రభుత్వం దీని గురించి పట్టించు కోకపోవడంతో అక్విడెక్టు మరమ్మ తులకు గురైంది. రెండు చోట్ల పిల్లర్స్ కూడా విరిగిపో యాయి. అసంపూర్తిగా వున్న జలాశయ గట్టు కూడా అటవీశాఖ అడ్డుపుల్ల వల్ల పూర్తికాలేదు. దీంతో, రూ.కోట్ల ఖర్చు చేసినప్పటికీ జలాశయం ద్వారా చుక్క సాగునీరు కూడా అందని పరిస్థితి. జలాశయానికి పైనవున్న కొండకోనల నుంచి వచ్చిన నీరు గుర్లగెడ్డ ద్వారా చంపావతి నది ద్వారా వృథాగా సముద్రంలోకి పోతోంది. ఈ సమస్యను సిపిఎం, ఎపి రైతు సంఘం నాయకులు మారిన ప్రతి ప్రభుత్వానికీ విన్నవిస్తునే ఉన్నారు. అంతే కాదు... ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు కూడా స్థానిక ఎమ్మెల్యే లేదా మంత్రులను కలిసి వినతిపత్రాలు కూడా సమర్పిస్తున్నారు. ఆయా సందర్భాల్లో ప్రజాప్రతినిధులు హామీలు ఇవ్వడం, ఆ తరువాత ప్రభుత్వానికి లేఖలు రాయడం మినహా ఒత్తిడి చేయలేదు. దీంతో, ఈ సాగునీటి ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. ఎన్నికల సమయాల్లో మాత్రం దీనిపై హామీలు గుప్పిస్తూ వస్తున్నారు. అప్పుడప్పుడు మొక్కుబడిగా స్పందిస్తున్న మంత్రులు రివైజ్డ్ అంచనా నివేదికల తయారీకే పరిమితమౌతున్నారు. 2023లో అప్పటి వైసిపి ప్రభుత్వంలో రూ.16కోట్ల అంచనా రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. అది కూడా అమలుకు నోచుకోలేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక 2024 జులైలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, అప్పటి కలెక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు రైతు సంఘం ఆధ్వర్యాన రైతులు మరోసారి వినతి అందచేశారు. మంత్రి స్పందిస్తూ నివేదిక అందజేయాలంటూ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. దీంతో, అదే నెలలో అప్పటి డిఇలు గోవిందరావు, పాండురంగారావు ప్రాజెక్టును సందర్శించి నివేదిక అందజేశారు. ఆ తరువాత అది ఏమైందో అధికారులు, ప్రజాప్రతినిధులకే ఎరుక. పాతకేళ్లగా పాలకుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకున్న ఎటోర్ సిటీ అనే ఓ ప్రైవేటు యాజమాన్యం ఈ ప్రాజెక్టు ఎడమకాలువను కప్పేసి వెంచర్ వేసేసింది. అంతటితో ఆగలేదు. ప్రాజెక్టు మిగులు భూములను కూడా ఆక్రమించింది. దీంతో, అందులో పోడు వ్యవసాయ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులు ఉపాధి కోల్పోయారు. కొండ నాలుక్కి మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయిందన్న చందాన ప్రాజెక్టు వస్తే పుష్కలంగా పంటలు పండించుకోవచ్చన్న ఆశతో భూములు త్యాగం చేస్తే, ప్రభుత్వ నిర్లక్షం వల్ల నీరు రాలేదు సరికదా ఉన్న భూములు కూడా కోల్పోవాల్సివచ్చిందని అమాయక గిరిజనులు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి-పూసపాటిరేగ

విజయనగరం జిల్లా పూసపాటిరేగ పోలీసు స్టేషనులో 2023లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు పూసపాటిరేగ మండలం పెద పతివాడ గ్రామానికి చెందిన మైనపు హరీష్ (19)కు విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి 20ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 3,500 జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.ఐదు లక్షలు మంజూరు చేస్తూ గురువారం తీర్పు వెల్లడించారని ఎస్‌పి ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. పెదపతివాడ గ్రామానికి చెందిన మైనపు హరీష్ 2023 జులై 4న అదే గ్రామానికి చెందిన బాలిక పాఠశాలకు వెళ్తున్న సమయంలో కిడ్నాప్ చేసి బలాత్కారం చేశాడు.

మహిళల పట్ల నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

• డిజిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహిళలు, బాలికల పట్ల నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. తాడేపల్లిలో ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ నూతన కార్యాలయాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతకు శక్తి టీమ్స్ నిరంతరం పహారా కాస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిలు రవిశంకర్ అయ్యన్నార్, ఆర్కె మీనా, ఉజాలా త్రిపాఠి, ఆదనపు డిజి మధుసూదన్ రెడ్డి, ఉమెట్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఇన్‌చార్జి బి.రాజకుమారి ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ జయమంగళ రాజీనామాపై హైకోర్టు విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

ఎమ్మెల్సీ పదవికి వైసిపికి చెందిన జయమంగళ వెంకటరమణ సమర్పించిన రాజీనామా లేఖపై నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేసి తుది నిర్ణయం తీసుకోవాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు చేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అప్పీల్ పిటిషన్ తరపు సీనియర్ న్యాయవాది వాదనలు వినిపించేందుకు వీలుగా విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఎన్. జయసూర్యతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం ముందుగా మండలి చైర్మన్ తరుపున న్యాయవాది వై.రాజారత్నం వాదిస్తూ, సింగిల్ జడ్జి ఉత్తర్వులు రాజ్యాంగానికి, సుప్రీంకోర్టు తీర్పుకి వ్యతిరేకమన్నారు. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలనే ఉత్తర్వులు చెల్లవన్నారు. ఇదే తరహాలో ఒక ఎమ్మెల్సీ చేసిన రాజీనామాను తర్వాత ఉపసంహరించుకున్నారని చెప్పారు. కేసులో సీనియర్ న్యాయవాది వాదనలు వినిపిస్తారని, కాబట్టి కేసు విచారణను వాయిదా వేయాలని కోరారు. దీనికి జయమంగళ వెంకటరమణ తరపున న్యాయవాది అశ్వినీ కుమార్ ప్రతివాదన చేస్తూ, ఎమ్మెల్సీ పదవికి గత ఏడాది నవంబర్ 23న రాజీనామా చేశారని, ఏడాది కాలంగా రాజీనామాను ఆమోదించకుండా మండలి చైర్మన్ కాలయాపన చేయడం చెల్లదని అన్నారు. కోర్టు ఆదేశాల మేరకు మండలి చైర్మన్ రాజీనామా చేసిన ఎమ్మెల్సీలను పిలిచి స్వయంగా విచారణ జరిపారని, కానీ రాజీనామాపై నిర్ణయాన్ని వెల్లడించలేదని తెలిపారు. మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు నిర్ణయం వెల్లడించకపోవడం వల్లే సింగిల్ జడ్జి ఉత్తర్వులు ఇచ్చారని, ఆ ఉత్తర్వులు చట్టబద్ధమేనని ప్రకటించాలని కోరారు.

ధర్మవరంలో స్క్రబ్ టైఫస్ కేసు నమోదు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

ధర్మవరం పట్టణంలో స్క్రబ్ టైఫస్ కేసు నమోదు అయ్యింది. పట్టణంలో శాంతి నగర్‌కు చెందిన చౌడమ్మ (79)కి స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకిందని ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్ తెలిపారు. చౌడమ్మ ఈనెల 4వ తేదీన జ్వరం, వాంతులు, కాళ్ల నొప్పులతో ప్రభుత్వాసుపత్రిలో చేరారు. జ్వరం తగ్గకపోవడంతో అనుమానంతో ఈ నెల ఎనిమిది రాపిడ్ టెస్ట్ చేయగా స్క్రబ్ టైఫస్ అనుమానిత లక్షణాలు బయటపడ్డాయన్నారు. తదుపరి పరీక్షల నిమిత్తం అనంతపురం మెడికల్ కళాశాలకు పంపగా 10న స్క్రబ్ టైఫస్ నిర్ధారణ అయ్యిందన్నారు. ప్రస్తుతం ఆమెకు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఐదు రోజుల కంటే ఎక్కువగా జ్వరం రావడం, శరీరంపై నల్ల మచ్చ, తలనొప్పి, ఒళ్లునొప్పులు, శ్వాసలో ఇబ్బంది లాంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు.

SBFC ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్)
రిజిస్టర్డు ఆఫీస్: యూనిట్ నెం.103, మొదటి అంతస్తు, సి&బి స్క్వేర్, సంగమ్ కాంప్లెక్స్, విలేజ్ చకాల, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (తూర్పు), ముంబై-400059.

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మేము, తెలియజేయునది ఏమనగా ఆర్థిక సహాయం పొందినప్పటికీ, బకాయి తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో రుణగ్రహీతలు/తాకట్టుదారులు వివిధ డిఫాల్ట్ చెందియున్నారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం ఎస్‌బిఎఫ్‌సి పుస్తకాల్లో దిగువ పేర్కొన్న సంబంధిత తేదీలలో ఖాతాను నాన్-పర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. పరిణామంగా, ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ...

పై పేర్కొన్న పరిస్థితుల్లో, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు తదుపరి మరియు వర్తించు చార్జీలతో పైన పేర్కొన్న బాకీపడిన బకాయిలను చెల్లించమనీ పై పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడుతున్నది విఫలం చెందినచో, సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు అందులోని వర్తించు రూల్స్ క్రింద రుణగ్రహీతలు & తాకట్టుదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనం తీసుకొనుటతోపాటుగా సెక్యూర్డు అసెట్స్ పై ఈ నోటీసు 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడును.
సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డు క్రెడిటర్ వ్రాతపూర్వక అనుమతి లేకుండా నోటీసులో సూచించిన అతని సెక్యూర్డు అసెట్స్‌లో బదిలీ, లీజు లేదా ఇతరత్రా రూపంలో రుణగ్రహీత బదిలీ చేయలేరని దయచేసి గమనించగలరు.

తేది: 12-12-2025
ప్రదేశం: విజయవాడ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్.
సం/- అధీకృత అధికారి, ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

TATA టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ — **డిమాండ్ నోటీసు**
సంప్రదించవలసిన చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి 400013 సంప్రదించాల్సిన నం. (022) 66069383.

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద.

ఏదైతే టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క ఆధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు చట్టం క్రింద మరియు రూల్స్ యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికారాలను అధ్యయనం చేస్తూ రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతల(లు)/హామీదారు(లు) (ఒక్కరు లేదా "అబ్లిగర్స్/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) జాబితా దిగువ ఇవ్వడమైనది, సంబంధిత డిమాండ్ నోటీసులో ...

క్ర. సం.	లోన్ అకౌంట్ నెం.	ఆబ్లిగర్స్/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(లు) పేరు	దిగువ తేదీ ప్రకారం ఉన్న పూర్తి మొత్తం బకాయిలు (రూ.)	డిమాండ్ నోటీసు తేదీ మరియు ఎన్‌పిఎ తేదీ
4.	TCHHL09450 00100304961 & TCHIN094500 0100311185.	దాసరి వెంకట రావు కృష్ణ (రుణగ్రహీత) శ్రీమతి.దాసరి రూన్సీ (సహ రుణగ్రహీత)	03-12-2025 నాటికి రూ. 8,40,315/-	03-12-2025 & 02-12-2025

... చేయడంలో సదరు అబ్లిగర్స్ విఫలంచెందినట్లయితే, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ అస్సెట్(లు)/స్థిరాస్తు(లు) ఎదురుగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ తదుపరి చర్యలు సిద్ధమవుతుంది మరియు ఖర్చులు మరియు తదుపరి పర్యావసనాలకు అబ్లిగర్స్/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) వర్తించే నియమాలకు మొత్తం బాధ్యత వహిస్తారు. అబ్లిగర్స్/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధప్రతినిధు(లు) టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ వారి ముందస్తు అనుమతి లేకుండా ఏవిధంగాను అమ్ముట, విక్రయించుట లేదా ఇతర ఏ రకంగాను ముందు చెప్పిన సెక్యూర్డ్ అస్సెట్(లు)/స్థిరాస్తు(లు) బదిలీ చేయడం చట్టం క్రింద నిషేధించబడింది. చట్టం యొక్క నిబంధనలను లేదా దానిపై చేసిన నిబంధనలను ఉల్లంఘించే లేదా ప్రోత్సహించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం అందించిన విధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడతాయి.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 12.12.2025
సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ — IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభందనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఎ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది ...

క్ర. సం.	లోను అకౌంట్ నెం.	లోను రకం	రుణగ్రహీతల పేర్లు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1	5254281,5254443, 6309403 & 14052499	ఆస్తిపై రుణం	1. శ్రీ రాయల్ ఫ్యాబ్రిక్స్, 2. భాస్కరరావు ఎస్., 3. సురాజ్యం కదిరి	04.12.2025	INR 6,85,70,414.38/-

తేది :12.12.2025
ప్రదేశం : కృష్ణ, ఆంధ్రప్రదేశ్
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: చోళ క్రెస్ట్, సి54 & 55, సూపర్ బి-4, తిరు వై కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032, టి.ఎన్.
ఇ-వేలం అమ్మకపు నోటీసు (ఇ-బిడ్డింగ్ ద్వారానే అమ్మకము)
భద్రతా వడ్డీ (అమలు) నియమాలు 2002లోని నియమం8(6) మరియు 9(1) కింద జారీ చేయబడిన స్థిరాస్తుల అమ్మకపు నోటీసు.

కాలమ్(సి)లో వివరించిన విధంగా నిర్మాణాత్మక ఆస్తిని తీసుకున్న కాలమ్(డి)లో వివరించిన విధంగా కాలమ్(సి)లో వివరించిన విధంగా తనఖా పెట్టబడిన/ సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ఛార్జ్ చేయబడిన కాలమ్(డి)లో వివరించిన విధంగా క్రింద పేర్కొన్న వివరాల ప్రకారం "ఎక్కడ ఉందో అలాగే", "ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఏది ఉందో అలాగే"లలో విక్రయించబడుతుందని కాలమ్(ఎ)లో సూచించిన విధంగా ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసు ఇవ్వబడింది:- కాలమ్(ఎ)లో యు/ఎస్‌లో సూచించబడిన విధంగా సంబంధిత రుణగ్రహీత(లు)/ తనఖా పెట్టబడిన(లు) యొక్క చట్టపరమైన ప్రతినిధులు (తెలిసిన లేదా తెలియని), కార్యనిర్వాహకుడు(లు), నిర్వాహకుడు(లు), వారసుడు(లు) మరియు కేటాయించిన(లు)కు నోటీసు ఇవ్వబడింది. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్9(1). అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు & షరతుల కోసం, దయచేసి చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్‌లో అందించిన లింక్‌ను చూడండి అంటే https://www.cholamandalam.com & www.auctionfocus.in

	[A]	[B]	[C]	[D]	[E & F]	[G]
క్ర సం.	రుణ ఖాతా సంఖ్య / రుణగ్రహీతల పేర్లు / తనఖాదారు(లు) / హామీదారు(లు)	ఓ/ఎస్. వసూలు చేయబడిన బకాయిలు (సెక్యూర్డ్ అప్పులు)	స్థిరాస్తి / సురక్షిత ఆస్తి యొక్క వివరణ	స్వాధీనం రకం	రిజర్వ్ ధరం (రూ.లలో) / ఎర్నస్ట్ మనీ డిపాజిట్ (రూ.లలో)	వేలం తేదీ & సమయం
1.	Loan A/C. No(S).: X0HLVJI00002063496 ...	Rs. 32,46,681/-	...		Rs.19,00,000/- / Rs.1,90,000/-	30.12.2025
2.	Loan A/C. No(S).: HL05VJI000052604 ...	Rs.20,22,030/-	...		Rs.17,20,000/- / Rs.1,72,000/-	30.12.2025

+ రుణ ఒప్పందం పరంగా వర్తించే వడ్డీతో పాటు, యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి. చెల్లింపు తేదీ వరకు మరియు / లేదా దాని అమలుకు సంబంధించినవి. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదైనా సహాయం కోసం, లేదా బిడ్ డాక్యుమెంట్ పొందడానికి మరియు
ఏవైనా ఇతర ప్రశ్నల కోసం, దయచేసి శ్రీ పరిమి శ్రీధర్‌ను వారి మొబైల్ నంబర్. 7337482233, ఈ-మెయిల్ ఐడి: Parimisv@chola.murugappa.com/ శ్రీ బి.గంగాధరం 8885615656 / శ్రీమతి కోమల్ శర్మ - 8870464652 నంబర్లలో సంప్రదించండి. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ అధికారికి తెలిసినంతవరకు మరియు పైన పేర్కొన్న స్థిరాస్తులు / సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి ఎటువంటి భారాలు లేవు.
సం/-
తేది: 11.12.2025
స్థలం : కృష్ణ, ఆంధ్రప్రదేశ్
ఆధీకృత అధికారి, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు
ICICI Bank శాఖా కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు - 560068.

దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంకు అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపల దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు లాంఛనాప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ లోన్ ఖాతా పేరు	ఆస్తి వివరణ/ లాంఛానాప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	జెవిఆర్ చిల్లీస్ ట్రేడర్స్ & ... 058905500461.	గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప జిల్లాలో ఉన్న ఆస్తి, 861 చదరపు గజాల స్థలంలో 44.5 చదరపు గజాల స్థలం అవిభక్త, విభజించలేని మరియు పేర్కొనబడని విస్తీర్ణంలో ఉంది. నల్లపాడు గ్రామం, GMC పరిమితులలోని S.No. 71-C లో ఉన్న మరియు ...	February 14, 2025 Rs. 2,60,51,155.28/-	గుంటూరు
2.	... 058905009174	...	January 13,2025 Rs. 1,03,65,747.14/-	గుంటూరు

తేది: 12 డిసెంబర్, 2025, ప్రదేశం : గుంటూరు
అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్ తరుపున

క్యాబినెట్‌కూ లేటేనా..?

- మంత్రుల తీరుపై చంద్రబాబు సీరియస్
- పనిచేసే మూడ్ పోతోందంటూ ఆగ్రహం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర పాలనలో అత్యంత కీలకమైన మంత్రివర్గ సమావేశానికి కూడా లేటుగా వస్తారా! మీ వల్ల నాకు పనిచేసే మూడ్ కూడా పోతోంది అంటూ సహచర మంత్రులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయినట్లు సమాచారం. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశానికి మంత్రులు వాసంశెట్టి సుభాష్, గుమ్మిడి సంధ్యారాణి, ఆనం రామనారాయణ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్‌తోపాటు మరో ఇద్దరు ఆలస్యంగా వచ్చినట్లు తెలిసింది. సమాచార లోపం వల్ల ఆలస్యం జరిగిందని కొంతమంది చెప్పేందుకు ప్రయత్నించగా, చంద్రబాబు అడ్డుకుని సాకులు చెప్పవద్దని అన్నట్లు సమాచారం. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలపైనా చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎక్కువ సమస్యలు ఆ శాఖ నుంచే వస్తున్నాయని, జిల్లాల్లో భూ కేటాయింపులు, రెవెన్యూపై వస్తున్న సమస్యలపై ఆయా జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. వాటిని పరిష్కరించకుండా తన దృష్టికి తీసుకువస్తున్నారని ఆయన అన్నట్లు తెలిసింది. జిల్లాల్లో పరిశ్రమలు ఇతర రంగాలకు భూములు కేటాయించే అంశాలపై ఇన్‌ఛార్జ్ మంత్రులు స్పందించకపోవడం సరికాదని కూడా వ్యాఖ్యానించారు. మిమ్మల్ని కూడా నేను సమీక్షించాల్సిన పరిస్థితి తీసుకురావద్దని తేల్చిచెప్పారు. ఇకనైనా మంత్రులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు తమతమ విధులను సక్రమంగా నిర్వహించాలని హితవు పలికారు.

ఇళ్ల నిర్మాణంపై ఎలా

స్థలాలు కేటాయించినా ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణ జరగని అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. జగనన్న కాలనీల్లో ఇంకా ఇళ్లు నిర్మించుకోలేదని, అందువల్ల ఆ లబ్ధిదారుల పట్టాలను రద్దు చేయాలని కొంతమంది మంత్రులు సూచించినట్లు తెలిసింది. చాలా ప్రాంతాల్లో నిర్మాణాలు జరగని స్థలాలు వృధాగా పడి ఉన్నాయని కూడా వారు చెప్పడం విశేషం. అయితే ఇప్పటికే లబ్ధిదారుల పేరున పట్టాలు రిజిస్టర్ అయిన కారణంగా వాటిని రద్దు చేయడం సాధ్యం కాదని సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పినట్లు తెలిసింది. కొంతమంది అధికారులు కూడా దీనిని సమర్థించినట్లు సమాచారం. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ ఇళ్లు నిర్మించుకుంటారా లేదా అన్నదానిపై లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చి వివరాలు తెలుసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిసింది. ఇల్లు నిర్మించుకోకపోతే కొత్త లబ్ధిదారులకు మూడు సెంట్లు ఇవ్వాలని గతంలోనే తాను ఆదేశించిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు.

సూర్యఘర్ పథకానికి సంబంధించిన ఉచిత విద్యుత్ అంశం ఇంకా ఆర్థికశాఖ వద్దనే పెండింగ్‌లో ఉన్నట్లు పలువురు మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

దీనివల్ల చేనేతలకు ఉచిత విద్యుత్ అమలు జరగడం లేదని కూడా చెప్పడం విశేషం. దీనిపైనా ముఖ్యమంత్రి స్పందిస్తూ తక్షణమే ఈ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే విశాఖలోని రుషికొండ భవనాలను ఎలా ఉపయోగించుకోలన్న అంశంపై మంత్రివర్గ ఉపసంఘం త్వరగా తేల్చాలని అన్నారు.

పరిశోధకులు, విద్యావేత్తల బృందంతో సిఎం చంద్రబాబు నాయుడు

పరిశోధనలకు కేంద్రంగా క్వాంటం వ్యాలీ

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అమరావతిలో ఏర్పాటు అవుతున్న క్వాంటం వ్యాలీ ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. పరిశోధకులు, విద్యావేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల బృందంతో రాష్ట్ర సచివాలయంలో సిఎం గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, ఔషధాల రూపకల్పన సహా వివిధ రంగాల్లో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంగా పని చేయాలని అన్నారు. వైద్యారోగ్యం, ఔషధాల రూపకల్పన సహా వివిధ అంశాల్లో విస్తృతంగా పరిశోధనలు జరగాల్సి ఉందన్నారు. క్వాంటం పరిశోధనలతో బయోసెన్సార్ల లాంటి అప్లికేషన్లను కూడా ప్రజా ప్రయోజనాల కోసం అందుబాటులోకి తేవాల్సి ఉందని తెలిపారు. ఐబిఎం, టిసిఎస్, ఎల్ అండ్ టి సంస్థలు ఈ క్వాంటం కంప్యూటింగ్ కేంద్రన్ని ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. నేషనల్ క్వాంటం ఎకో సిస్టం అమరావతికి వస్తోందని సిఎం పేర్కొన్నారు.క్వాంటం గురించి అంతా ఆలోచిస్తున్న సమయంలో ఆ రంగంలో పని చేయడానికి ఔత్సాహిక కంపెనీలు రాష్ట్రాన్ని సంప్రదిస్తున్నాయని తెలిపారు. అమరావతిలో ఏర్పాటు కానున్న క్వాంటం కంప్యూటర్ కేంద్రం ద్వారా పరిశోధనలు చేసి ఔషదాలు, మెరిటీయల్ సైన్స్ సహా వివిధ అంశాల్లో వినూత్న ఆవిష్కరణలు తీసుకురావాలన్నారు. వైద్య రంగంలో నూతన ఔషదాల రూపకల్పనతో పాటు మెటీరియల్ సైన్స్‌పై పరిశోధనలకు గ్లోబర్ క్వాంటం బయో ఫౌండ్రీని ఏర్పాటు చేసేందుకు సిద్ధమని పరిశోధకులు, విద్యావేత్తల బృందం ముఖ్యమంత్రికి తెలిపింది. దేశంలోనే తొలి క్వాంటం బయోమెడికల్ రీసెర్చ్ ఎకో సిస్టంగా ఏర్పాటు అవుతున్నట్లు వివరించింది.

భారత్‌పై మెక్సికో 50 శాతం టారిఫ్‌లు

- ట్రంప్ బాటలో దక్షిణాసియా దేశాలపై సుంకాలు

న్యూఢిల్లీ : దక్షిణాసియా దేశాలపై మెక్సికో వాణిజ్య యుద్ధం ప్రకటించింది. భారత్‌పై అమెరికా అధిక సుంకాల ప్రతికూలత కొనసాగుతుండగానే అదే బాటలో మెక్సికో టారిఫ్‌లను పెంచింది. భారత్ సహా పలు దక్షిణాసియా దేశాలపై సుంకాలు విధిస్తూ మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ నిర్ణయం తీసుకున్నారు. భారత్, చైనా, దక్షిణ కొరియా వంటి పలు దక్షిణాసియా దేశాల నుంచి వచ్చే దిగుమతులపై భారీగా సుంకాల్ని పెంచే బిల్లుకు మెక్సికన్ సెనెట్ బుధవారం ఆమోదం తెలిపింది. కనీసం 5 శాతం నుంచి 50 శాతం వరకు దిగుమతి టారిఫ్‌లను పెంచే బిల్లుకు మెక్సికో సెనెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు 76 మంది అనుకూలంగా, ఐదు మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. కొత్త టారిఫ్‌లు నూతన సంవత్సరం నుంచి అమల్లోకి రానున్నాయి. దుస్తులు, లోహాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, ప్లాస్టిక్ ఉత్పత్తులు, ఉక్కు సహా అనేక ఉత్పత్తులపై వీటి ప్రభావం పడనుందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తోన్నాయి. స్థానిక తయారీని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు క్లాడియా ప్రభుత్వం తెలిపింది.

అమెరికాలో తగ్గిన వడ్డీ రేట్లు

- మార్కెట్ల వరుస నష్టాలకు బ్రేక్

న్యూఢిల్లీ : అమెరికా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేటులో 25 బేసిస్ పాయింట్ల మేర కోత విధించింది. ఇటీవలి యుఎస్ ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇవ్వడం కోసం వడ్డీ రేటును 0.25 శాతం తగ్గించి 3.50 – 3.75 శాతంగా నిర్ణయించింది. ఇంతక్రితం సెప్టెంబరు, అక్టోబరు సమావేశాల్లోనూ అమెరికా ఫెడ్ రేట్ల కోత విధించింది. అమెరికా వడ్డీ రేట్ల తగ్గింపునతో భారత స్టాక్ మార్కెట్లలో కొనుగోళ్ల మద్దతు చోటు చేసుకుంది. గురువారం బిఎస్‌ఇ సెన్సెక్స్ 427 పాయింట్ల లాభంతో 84,818 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 140.55 పాయింట్ల లాభంతో 25,899 వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఎటెర్నల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ షేర్లు అధికంగా లాభపడగా.. ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాలను చవిచూశాయి.

ఆ ప్రయాణికులకు ఇండిగో ట్రావెల్ వోచర్లు

న్యూఢిల్లీ : బడ్జెట్ ఎయిర్‌లైన్స్ ఇండిగో సంక్షోభంతో ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రయాణికులకు ఆ కంపెనీ రూ.10,000 విలువైన వోచర్‌ను పరిహారం కింద ఇస్తామని తెలిపింది. డిసెంబర్ 3–5 మధ్య సర్వీసుల రద్దు కారణంగా ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుపోయారు. అలా తీవ్రంగా ఇబ్బందులుపడిన ప్రయాణికులకు ఇండిగో పరిహారం ప్రకటించింది. రానున్న 12 నెలల్లో ఇండిగో ప్రయాణంలో వాటిని వాడుకోవచ్చని తెలిపింది. విమానం బయల్దేరడానికి 24 గంటలలోగా విమాన సర్వీసు రద్దయితే.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన పరిహారానికి ఇది అదనమని తెలిపింది. గురువారం నడపనున్న 1950కి పైగా సర్వీసుల్లో దాదాపు మూడు లక్షల మంది ప్రయాణించినట్లు పేర్కొంది. మొత్తంగా ఇండిగో 2200 విమానాలు నడపాల్సి ఉండగా.. ఇప్పటికీ వందలాది విమానాల రద్దు కొనసాగింది.

యుఎస్‌తో భారత్ అప్రమత్తంగా ఉండాలి

వాణిజ్య చర్చలపై జిటిఆర్‌ఐ

న్యూఢిల్లీ : అమెరికాతో భారత్ వాణిజ్య చర్చలను వేగవంతం చేస్తోన్న వేళ మేధో పరిశోధన సంస్థ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జిటిఆర్‌ఐ) కీలక సూచనలు చేసింది. ఈ వాణిజ్య చర్చల్లో భారత్ సమతుల్యం పాటించాలని తెలిపింది. ముఖ్యంగా వ్యవసాయం, జన్యుమార్పిడి పంటల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. తమకు భారత్ నుంచి అత్యుత్తమ వాణిజ్య అవకాశాలు అందాయని అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్ వ్యాఖ్యల నేపథ్యంలో జిటిఆర్‌ఐ ఈ ప్రకటన చేసింది. అమెరికాతో జరుగుతున్న చర్చల్లో భారత్ వాణిజ్యంలో సమతూల్యతను పాటించాలని కోరింది. భారత్‌లో భాగస్వామ్యానికి యుఎస్ కట్టుబడి ఉంటే.. ముందుగా భారత ఎగుమతులపై విధించిన టారిఫ్‌లను 50 శాతం నుంచి 25 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేయాలని సూచించింది. భారత ప్రతిపాదనల్లో అమెరికా అందుకున్న వాటిల్లో అత్యుత్తమమైనవని అంటూ గ్రీర్ చేసిన వ్యాఖ్యలను అంగీకరించడం కష్టమని తెలిపింది.

మలేసియా వంటి దేశాలు ట్రంప్‌తో వాణిజ్య ఒప్పందం కోసం తమ ప్రధాన విధానాల విషయంలో కూడా రాజీపడాల్సి వచ్చిందని జిటిఆర్‌ఐ గుర్తు చేసింది. ట్రంప్ సుంకాలు విధించే అధికారంపై అమెరికా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈ తీర్పు వెలువడేవరకు.. చర్చల్లో భారత్ ఎలాంటి హామీలు ఇవ్వకుండా ఉండటమే మంచిదని సూచించింది. ప్రస్తుతం అమెరికా డిప్యూటీ వాణిజ్య ప్రతినిధి రిక్ స్విట్జర్ నేతృత్వంలో, భారత్ తరపున వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ఆధ్వర్యంలో అధికారులు చర్చలు జరుపుతున్నారు.

మార్చి కల్లా డీల్ : సిఇఎ అనంత నాగేశ్వరన్

వచ్చే ఏడాది మార్చి కల్లా భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదురొచ్చని ప్రభుత్వ ముఖ్య అర్థిక సలహాదారు (సిఇఎ) అనంత నాగేశ్వరన్ పేర్కొన్నారు. మార్చి నాటికి ఈ ఒప్పందం ఖరారయ్యే అవకాశాలున్నాయన్నారు. పలు అంశాలపై ఇరుదేశాల ప్రతినిధులు ఏకాభిప్రాయం సాధిస్తున్నారన్నారు.

కొనసాగుతోన్న రూపాయి రికార్డ్ పతనం

- డాలర్‌తో పోల్చితే 90.33కి క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ కుప్పకూలుతోంది. భారతదేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో పతనమవుతోంది. అమెరికా, భారత్ మధ్య చోటు చేసుకుంటున్న టారిఫ్ ఆందోళనలు, దేశీయ, అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి రూపాయి విలువను అగాధంలోకి నెట్టింది. గురువారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 39 పైసలు పతనమై 90.33కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 89.95 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 54 పైసలు కోల్పోయి 90.48 ఇంట్రాడేలో ఆల్‌టైం కనిష్టాన్ని చవి చూసింది. బుధవారం 7 పైసలు తగ్గి 89.94 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర 1.25 శాతం తగ్గి 61.43 డాలర్లుగా నమోదయ్యింది. మార్కెట్ల వరుస పతనం, తరలిపోతున్న విదేశీ సంస్థాగత మదుపర్ల (ఎఫ్‌ఐఐ) పెట్టుబడులు భారత కరెన్సీకి విలువ లేకుండా చేస్తోన్నాయి. బుధవారం సెషన్‌లో భారత స్టాక్ మార్కెట్ల నుంచి రూ.1,651.06 కోట్ల ఎఫ్‌ఐఐలు తరలిపోయాయి.

పర్యాటక కేంద్రంగా పటేల్ విగ్రహం

- ఐక్యత నగర్ పేరుతో అభివృద్ధి
- అథారిటీ ఛైర్మన్ ముఖేష్ పూరి వెల్లడి



(అహ్మదాబాద్ నుంచి ప్రత్యేక ప్రతినిధి) : నర్మదా ప్రాజెక్టు వద్ద 189 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన సర్దార్ పటేల్ భారీవిగ్రహం పర్యాటక కేంద్రంగా మారింది. రూ.మూడు వేల కోట్లతో ప్రధాని మోడీ ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాంతంలో డ్యాముతోపాటు ఆహ్లాదకరమైన కొండలు, పచ్చని చెట్లు ఉండటంతో పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఇక పటేల్ విగ్రహం ఓ ప్రత్యేకత. కింది భాగంలో ప్రదర్శన కేంద్రాలు, ఛాయాచిత్రాలు, పటేల్ రాజకీయ విశేషాలను పర్యాకులకు సిబ్బంది వివరిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. విగ్రహం మధ్యలో రెండు లిఫ్టులు ఏర్పాటు చేశారు. 138 అడుగుల ఎత్తు వరకూ వెళ్లి విగ్రహం ఎలా నిర్మించారనేది చూస్తున్నారు. ఇక దీని అభివృద్ధికి సీనియర్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారితో అథారిటీని ఏర్పాటు చేశారు. ఛైర్మన్‌గా ఉన్న ముఖేష్ పూరీ ఎపి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. భవిష్యత్‌లో ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. గిరిజనులు ఎక్కువగా నివసిస్తున్నందున వారికీ ఉపాధి కల్పించే చర్యలు చేపట్టామన్నారు. ఇక్కడ మ్యూజియం, పార్కులు, రెస్టారెంట్లు, హోటళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్లు, రైలు మార్గాలు ఉన్నాయన్నారు. ఉచిత బస్సులు ఏర్పాటు చేశామని చెప్పారు. 1700 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని, వివిధ రంగాల్లో స్థానిక గిరిజనులకు ఉపాధి కల్పించినట్లు వెల్లడించారు. ఏటా జరిగే ఉత్సవాలకు ప్రధాన మోడీ వస్తారని, దీన్ని స్ఫూర్తిదాయక పర్యాటక కేంద్రంగా తెర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఎన్నో అవాంతరాలను అధిగమించి కట్టిన డ్యామ్ వల్ల గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలకు సాగు, తాగునీరు అందుతుందని తెలిపారు. బహుళ ప్రయోజనాల కోసం ఆనాడు సర్దార్ ఎంతో శ్రమించారన్నారు. అందుకు స్ఫూర్తిగా ఇక్కడ ఆయన భారీ విగ్రహాన్ని పెట్టి ఈ ప్రాంతాన్ని పెద్ద పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఎపి డైరెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రెబ్స్ బయోకెమికల్స్ యూనిట్‌ను శాశ్వతంగా మూసివేయాలి

- రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి

అధ్యక్షులు కృష్ణయ్యకు ఇఎఎస్. శర్మ లేఖ

ప్రజాశక్తి- విశాఖపట్నం

అనకాపల్లి జిల్లా కశింకోట మండలం కొత్తపేట గ్రామంలో ఉన్న క్రెబ్స్ బయోకెమికల్స్ యూనిట్‌ను శాశ్వతంగా మూసివేయించాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధ్యక్షులు డాక్టర్ పి.కృష్ణయ్యకు కేంద్ర ప్రభుత్వ పూర్వ కార్యదర్శి ఇఎఎస్.శర్మ లేఖ రాశారు. కాలుష్య నిబంధనలను ఈ కంపెనీ తరచూ ఉల్లంఘించడం, ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించడం ఆనవాయితీగా మారిందని, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, యాజమాన్యం ఒత్తిడికి లొంగకుండా శాశ్వతంగా యూనిట్‌ను మూసివేయించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన నోటీసును అనుసరించి క్రెబ్స్ తన యూనిట్‌ను కొన్ని రోజులు మూసివేసిందని, ఆ తర్వాత మళ్లీ పని ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రజల నుంచి మళ్లీ ఫిర్యాదులు రావడంతో 2025 ఫిబ్రవరి ఏడున క్రెబ్స్ యూనిట్‌ను కాలుష్య నియంత్రణ మండలి మూసివేయించిందని గుర్తుచేశారు. ఆ యూనిట్ యజమానులు రాష్ట్ర రాజకీయ నేతలను కలిసి కాలుష్య నియంత్రణ మండలి మీద ఒత్తిడి తీసుకొస్తున్నారని, యూనిట్‌ను మళ్లీ ప్రారంభించవచ్చనే వార్తలు వెలువడుతున్నాయన్నారు. నెల్లూరులో ఈ పరిశ్రమ నడిపిస్తున్న రసాయన పదార్థాల యూనిట్ కూడా కాలుష్య నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గతంలో క్రెబ్స్ యాజమాన్యాన్ని హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేశారు. కొత్తపేట గ్రామంలోని క్రెబ్స్ బయోకెమికల్స్ యూనిట్ మళ్లీ పని మొదలు పెడితే కాలుష్య నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించదనే విషయాన్ని నమ్మడం కష్టమని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడటం సమంజసం కాదని పేర్కొన్నారు.

హాకి కోచ్ శ్రీజేశ్ సలహాతోనే..

ఎఫ్‌ఐహెచ్ ప్రపంచకప్ జూనియర్ హాకీలో భారత్‌కు కాంస్యం

చెన్నై వేదికగా ముగిసిన 14వ హాకీ జూనియర్ ప్రపంచకప్‌లో భారతజట్టు అంచనాలకు మించి రాణించింది. ఒలింపిక్స్‌లో భారత హాకీజట్టు కాంస్య పతకం సాధించడంలో కీలకపాత్ర పోషించిన శ్రీజేశ్.. ఆ తర్వాత అంతర్జాతీయ హాకీ మ్యాచ్‌లకు గుడ్‌బై చెప్పాడు. అనంతరం జూనియర్ హాకీ జట్టుకు కోచ్‌గా ఎంపికైన గోల్‌కీపర్ శ్రీజేశ్ సలహాలతోనే భారత జూనియర్ హాకీ జట్టు కాంస్య పతకం సాధించగలిగింది. గత రెండు సీజన్‌లలో సెమీస్‌కు చేరినా.. నాల్గో స్థానానికే పరిమితమైన భారత జూనియర్ హాకీ జట్టు ఈసారి కాంస్య పతకం చేజిక్కించుకోవడంలో కోచ్ పాత్ర మరువలేనిది. ఆ పతకం కూడా ఆషామాషీగా ఏం దక్కలేదు. మూడు క్వార్టర్ల సమయం ముగిసేసరికి భారతజట్టు 0–2 గోల్స్‌తో అర్జెంటీనా చేతిలో వెనుకబడింది. ఈసారి కూడా భారతజట్టు 4వ స్థానానికే పరిమితం అనుకున్న దశలో అద్భుతం చేసింది. మ్యాచ్ ముగియడానికి ఉన్న చివరి 12 నిమిషాల సమయంలో ఏకంగా 4గోల్స్ కొట్టి కాంస్య పతకాన్ని అర్జెంటీనా నుంచి లాగేసుకుంది. ఇందులో మూడు గోల్స్ పెనాల్టీ కార్నర్ల ద్వారా లభించగా.. మరో గోల్ పెనాల్టీ స్ట్రోక్ ద్వారా దక్కింది. దక్షిణ అమెరికా జట్టు తరపున తొలి గోల్‌ను నికోలాస్ రోడ్రిగేజ్ మ్యాచ్ ప్రారంభమైన తొలి 5 నిమిషాల్లోనే కొట్టి అర్జెంటీనాను 1–0 ఆధిక్యతలో నిలిపాడు. మూడో క్వార్టర్ చివర్లో అర్జెంటీనా తరపున శాంటియాగో 44వ ని.లో ఫీల్డ్ గోల్ చేయడంలో ఆ జట్టు 2–0 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది.

శ్రీజేశ్ సలహాలు పనిచేశాయి...

ఆ తర్వాత మూడో క్వార్టర్ బ్రేక్ సమయంలో కోచ్ శ్రీజేశ్ ఆటగాళ్లలో స్ఫూర్తి నింపాడు. అతని మాటలు ఆటగాళ్లలో మనోధైర్యాన్ని పెంచాయి. ఆ విరామ సమయం ముగిసి మైదానంలోకి దిగిన ఆటగాళ్లు ఒక్కసారిగా దెబ్బతిన్న పులుల్లా రెచ్చిపోయారు. 48వ నిమిషం నుంచి 58వ నిమిషంలోపు కేవలం 10 నిమిషాల వ్యవధిలో ఏకంగా నాలుగు గోల్స్ కొట్టారు. అందులో మూడు పెనాల్టీ కార్నర్ల ద్వారా లభించగా.. ఒకటి పెనాల్టీ స్ట్రోక్ ద్వారా దక్కింది. మూడు క్వార్టర్‌లకు ముందు భారతజట్టుకు లభించిన పెనాల్టీ కార్నర్లను గోల్స్‌గా మలచలేని ఆటగాళ్లు.. చివరి క్వార్టర్‌లో లభించిన ప్రతి పెనాల్టీ కార్నర్‌ను గోల్స్‌గా మలిచారు. అవన్నీ కోచ్ శ్రీజేశ్ ఇచ్చిన సలహాలతోనే దక్కాయి. అదే కోచ్ శ్రీజేశ్ చేసింది. అంతకుముందు రెండుసార్లు టైటిల్ విజేతగా నిలిచిన భారతజట్టు ఈసారి పతకంతో మెరవడం శుభపరిణామమే. సెమీస్‌లో జర్మనీ చేతిలో 5–1గోల్స్ తేడాతో చిత్తుగా ఓడిన భారతజట్టు కాంస్య పతక పోరులో చివరి 10 నిమిషాల్లో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయడం విశేషం.

మరోవైపు జర్మనీ జట్టు ఏకంగా 8వ సారి స్వర్ణ పతకాన్ని చేజిక్కించుకొని సత్తా చాటింది. ఆ జట్టు 10వ సారి ప్రపంచకప్ బరిలోకి దిగి ఇందులో 8సార్లు టైటిల్ విజేతగా నిలవడం గమనార్హం. బుధవారం జరిగిన ఫైనల్లో స్పెయిన్ జట్టుపై పెనాల్టీ షూటౌట్‌లో 3–2గోల్స్ తేడాతో విజయం సాధించింది. రెండు యూరోపియన్ జట్ల మధ్య 5వ స్థానానికి జరిగిన పోటీలో బెల్జియం జట్టు పెనాల్టీ స్ట్రోక్స్‌లో 4–3గోల్స్ తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించింది. ఇక గత రెండు సీజన్లలో ఫైనల్‌కు చేరిన ఫ్రాన్స్ జట్టు ఈసారి కేవలం 7వ స్థానానికే పరిమితమై నిరాశపరిచింది. 7వ స్థానానికి న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫ్రాన్స్ జట్టు 4–1గోల్స్ తేడాతో విజయం సాధించింది. మూడో క్వార్టర్ ముగిసేసరికి ఫ్రాన్స్ 3–0 ఆధిక్యతలో నిలువగా.. చివరి క్వార్టర్‌లో ఇరుజట్లు ఒక్కో గోల్ చేశాయి. దీంతో నవంబర్ 28న చెన్నై, మధురై వేదికలుగా మొత్తం 13రోజులపాటు సాగిన 14వ ఎఫ్‌ఐహెచ్ ప్రపంచకప్ జూనియర్ హాకీ టోర్నీ పోటీలు దిగ్విజయంగా ముగిసాయి.

– స్పోర్ట్స్ కరస్పాండెంట్

మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు పటిష్ట భద్రత

- తెలంగాణ రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి
- ఏర్పాట్లపై ఉప్పల్ స్టేడియంలో అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 13న ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సితో ఫుట్‌బాల్ మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మ్యాచ్‌కు తీసుకోవాల్సిన భద్రతాపరమైన, ఇతర ఏర్పాట్లపై రాచకొండ సుధీర్ బాబు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి డీజీపీ గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మ్యాచ్‌కు సంబంధించిన సమగ్ర ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిహెచ్‌ఎంసి, విద్యుత్ శాఖ, వాటర్ వర్క్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణకు చెందిన అధికారులతో పాటు మ్యాచ్ నిర్వాహకులు కూడా ఈ సమావేశానికి హాజరై ఏర్పాట్లను డిజిపికి వివరించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.. మ్యాచ్‌కు తరలివచ్చే ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారికి సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, ఫుట్‌బాల్ ప్రొఫెషనల్ క్రీడాకారుడు లియోనల్ మెస్సికి ఉన్న ప్రపంచవ్యాప్త ఇమేజ్ దృష్ట్యా, సిఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నందున భద్రతాపరమైన ఏర్పాట్లు అత్యంత పటిష్టంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రేక్షకులకు సంబంధించిన మార్గదర్శకాలను, భద్రతా నియమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఇందుకోసం మెట్రో రైళ్లలోనూ, నగరంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసే ప్రచార బోర్డుల ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారాన్ని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ట్రాఫిక్ మళ్లింపు వివరాలను తెలియజేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా, అధికారులు ఉప్పల్ స్టేడియం భద్రతాపరమైన అనుకూలతలను డిజిపికి వివరించారు. 23 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉందని, సెక్యూరిటీ పరంగా చాలా అనువైనదని వారు తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ మ్యాచ్‌ను ఎటువంటి లోపాలు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని డిజిపి తెలిపారు. ఈ సమావేశంలో శాంతిభద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం.భగవత్, డిజి ఎస్‌పిఎఫ్ స్వాతి లక్రా, అడిషనల్ డిజిపి (సిఐడి) చారు సిన్హా, అడిషనల్ డిజిపి (ఇంటెలిజెన్స్) విజయకుమార్, డిజి, ఫైర్ సర్వీసెస్ విక్రమ్ సింగ్ మాన్, జాయింట్ సిపి (ట్రాఫిక్) జోయల్ డేవిస్, మల్కాజిగిరి డిసిపి శ్రీధర్, నార్కోటిక్స్ బ్యూరో ఎస్‌పి పద్మజ, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె శివసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.100కే టి20 ప్రపంచకప్ టిక్కెట్

- ధరల వివరాలను ప్రకటించిన ఐసిసి



దుబాయ్: భారత్, శ్రీలంక వేదికలుగా వచ్చే ఏడాది జరిగిన టి20 ప్రపంచకప్ ధరల వివరాలను అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించింది. ప్రత్యక్షంగా వీక్షించేవారి సంఖ్యను గణనీయంగా పెంచడమే లక్ష్యంగా టిక్కెట్ ధరలను తగ్గిస్తున్నట్లు ఐసిసి గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. గురువారం నుంచి టిక్కెట్ల అమ్మకాలు ప్రారంభించినట్లు... కొన్ని వేదికల్లో జరిగే మ్యాచ్‌లకు టికెట్ ధరను రూ.100 నుంచి రూ.1000 వరకు మాత్రమే పరిమితం చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. 10వ టి20 ప్రపంచకప్ టోర్నీ ఇరుదేశాల్లో కలిపి మొత్తం 20 వేదికల్లో జరగనున్నట్లు భారత్‌లో అహ్మద్‌బాద్, చెన్నై, న్యూఢిల్లీ, ముంబయి, కోల్‌కతా ఆతిథ్య నగరాలుగా ఉన్నట్లు పేర్కొంది. అలాగే శ్రీలంకలోని కొలంబో, కాండీ వేదికలుగా ఈసారి మెగా టోర్నీ జరగనున్నట్లు తెలిపింది. టోర్నీ ప్రారంభం రోజు జరిగే మూడు మ్యాచ్‌లలో ఒక దానిలో ఆతిథ్య భారతజట్టు అమెరికాతో తలపడుతుందని, ఐసిసి సిఇవో సంజోగ్ గుప్తా తెలిపారు. టోర్నీ చరిత్రలో తొలిసారి ఈసారి 20జట్లు టైటిల్‌కు తలపడనున్నాయి. 2026 టి20 ప్రపంచకప్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8వరకు జరగనున్న సంగతి తెలిసిందే.

మహిళా క్రికెటర్ల మ్యాచ్ ఫీజులు పెంపు?

- 22న బిసిసిఐ సమావేశంలో చర్చ

ముంబయి: భారత క్రికెట్ కంట్రోల్ మండలి(బిసిసిఐ) మరో కీలక నిర్ణయం తీసుకోనుంది. ఐసిసి వన్డే ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియా మహిళా క్రికెటర్లకు ప్రోత్సాహకంగా మ్యాచ్ ఫీజులను పెంచనుంది. డిసెంబర్ 22న జరుగనున్న సమావేశంలో మ్యాచ్ ఫీజుల సవరణ అంశం ప్రధానంగా చర్చకు రానుంది. ఈమధ్యే స్వదేశంలో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు తొలిసారి విశ్వవిజేతగా నిలిచింది. మహిళా క్రికెట్ చరిత్రలో తొలి ఐసిసి ట్రోఫీతో దేశం గర్వపడేలా చేసింది భారత మహిళలజట్టు. దాంతో.. దేశవాళీలో మహిళా క్రికెటర్లకు వేతనాలు పెంచాలనే నిర్ణయానికొచ్చింది బిసిసిఐ. ప్రస్తుతం దేశవాళీ మ్యాచ్‌లకు చెల్లిస్తున్న మ్యాచ్ ఫీజుల సవరణపై డిసెంబర్ 22న వర్చువల్‌గా జరిగే సమావేశంలో బిసిసిఐ ప్రతినిధులు చర్చించనున్నారు.

అరుణాచల్ ప్రదేశ్‌లో ఘోరం

- ట్రక్కు లోయలో పడి 18 మంది మృతి
- ఆలస్యంగా వెలుగులోకి
- మృతులంతా నిర్మాణ రంగ కార్మికులే

ఇటానగర్ : అరుణాచల్ ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రక్కు లోయలో పడి 18 మంది మృతి చెందారు. ఈ నెల 8 తేదీన జరిగిన ఈ ప్రమాదం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతులంతా నిర్మాణ రంగానికి చెందిన కార్మికులే. ఈ ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన ఒక వ్యక్తి తన ఇంజనీర్‌ను సంప్రదించడంతో ఈ విషయం రెండు రోజుల తరువాత బయటకు తెలిసింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజాద్ జిల్లాలోని మెటెంగ్లియాంగ్ సమీపంలో 40 నెంబర్ మైలు రాయి వద్ద ట్రక్కు లోయలో పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. అస్సాంలోని టిన్సుకియా జిల్లా నుంచి చగ్లాగామ్ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో ట్రక్కులో 22 మంది ఉన్నట్లు సమాచారం. ప్రమాదం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి ఆర్మీ, పోలీస్, ఎన్‌డిఆర్‌ఎఫ్, జనరల్ రిజర్వ్ ఇంజనీర్ ఫోర్స్‌కు బృందాలు అక్కడ చేరుకున్నాయి. మృతదేహాలను వెలికితీశాయి. ఈ దుర్ఘటన జరిగిన ప్రాంతం చాలా ప్రమాదకరంగా ఉంటుందని, వాతావరణం విభిన్నంగా ఉంటుందని స్థానికులు, అధికారులు చెప్పారు.

దళితుల కరెంటు బిల్లుకు సబ్సిడీ ఏదీ?

- పింఛను డబ్బులు కట్‌చేసి విద్యుత్ బిల్లు కట్టించిన లైన్‌మెన్

ప్రజాశక్తి - బలిజిపేట

పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలంలోని పెదగర గ్రామం ఎస్‌సి గడివాడ కాలనీలో ఉంటున్న దళితుడు లింగాల అసిరయ్యకు నవంబర్ నెల కరెంటు బిల్లు రూ.5800 వచ్చింది. అతన్ని బెదిరించి పింఛన్ డబ్బుల్లో రూ.1000 లైన్‌మెన్ కట్ చేసుకున్నారు. మరలా డిసెంబర్ నెల బిల్లు 5,433 వచ్చింది. మరి ఈయన కట్టిన వెయ్యి రూపాయలు ఎక్కడ కట్ అయినట్టు, సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని అసిరయ్య ప్రశ్నిస్తున్నాడు. సెంటు భూమిలేని నిరుపేదకు రూ. వేలల్లో బిల్లు రావడం, మరో పక్క భార్య పెరాలసిస్‌తో బాధపడుతూ ఉండటే ఈ విధంగా దగా చేయడం ఎంత వరకూ సమంజసమని బాధితుడు లబోదిబోమంటున్నాడు. తక్షణం అధికారులు స్పందించి ఈయనకు సబ్సిడీ వచ్చేలా చర్యలు తీసుకోవాలని, లైన్‌మేన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

13 జిల్లాలకు గ్రంథాలయ సంస్థ చైర్మన్ల నియామకం

అమరావతి : రాష్ట్రంలోని 13 జిల్లాలకు గ్రంథాలయ సంస్థ చైర్మన్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టిడిపి 10, జనసేన 2, బిజెపికి ఒకటి కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

శ్రీకాకుళం : పి.విఠల్‌రావు (టిడిపి)
విజయనగరం: డి.రామకృష్ణ (టిడిపి)
విశాఖపట్నం: వి.సతీష్ కుమార్ (జనసేన)
తూర్పుగోదావరి: భూపతిరాజు ఈశ్వర్ రాజు వర్మ (టిడిపి)
పశ్చిమగోదావరి: జె.నాగరాజు (జనసేన)
కృష్ణా: ఎంఎస్ బేగ్ (టిడిపి)
గుంటూరు: వందనాదేవి (టిడిపి)
ప్రకాశం: సుచిత్ర ముప్పవరపు (టిడిపి)
నెల్లూరు: శాంత కుమారి (టిడిపి)
చిత్తూరు: ఆర్.గురవారెడ్డి (టిడిపి)
కడప: భానుప్రకాశ్ దాసరి (బిజెపి)
కర్నూలు: టి.నాగేంద్ర (టిడిపి)
అనంతపురం: వడ్డే వెంకట్ (టిడిపి)

రక్షణ బిల్లులో చైనాపై ఆంక్షలు

అమెరికా కాంగ్రెస్ ఆమోదం

వాషింగ్టన్ : రక్షణ బిల్లులో చైనాపై మరిన్ని ఆంక్షలు విధించేందుకు అమెరికా ప్రతినిధి సభ ఆమోదం తెలిపింది. అత్యంత కీలకమైన రంగాలలో చైనా పెట్టుబడులను ఈ బిల్లు నిరాకరిస్తోంది. చైనాకు చెందిన బయోటెక్నాలజీ కంపెనీలపై అమెరికా ఆధారపడటాన్ని ఈ బిల్లు తగ్గిస్తోంది. చైనా సైనిక శక్తిని బలోపేతం చేసేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం కోసం పెట్టే అమెరికా పెట్టుబడులను తనిఖీ చేసే నిబంధనను కూడా బిల్లులో చేర్చారు. మూడు వేల పేజీలతో కూడిన ఈ బిల్లును అమెరికా కాంగ్రెస్ బుధవారం ఆమోదించింది. ఇప్పుడది సెనెట్ ముందుకు వెళ్తుంది. అలాగే, బ్లాక్‌లిస్టులో పెట్టిన చైనా బయోటెక్నాలజీ కంపెనీల నుంచి సేవలు, పరికరాల కొనుగోలు కోసం ప్రభుత్వ సొమ్మును వినియోగించడాన్ని ఈ బిల్లు నిషేధిస్తోంది. అంతేకాక తైవాన్‌కు భద్రతా పరమైన సహకారం కోసం కాంగ్రెస్ ఆమోదించిన రక్షణ బిల్లు ఈ సంవత్సరం కేటాయింపులను బిలియన్ డాలర్ల నుంచి 300 మిలియన్ డాలర్లకు పెంచింది. తైవాన్‌లో సంయుక్త డ్రోన్, యాంటీ-డ్రోన్ కార్యక్రమం చేపట్టడానికి రక్షణ శాఖకు అనుమతి ఇచ్చింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలో వేదికలకు తైవాన్ చేస్తున్న ప్రయత్నాలకు కూడా బిల్లులో నిబంధనలు మద్దతు ఇచ్చాయి. ఇదిలావుండగా తైవాన్‌కు మరింత మద్దతు అందించేందుకు అమెరికా నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ చట్టం వీలు కల్పిస్తోంది. చైనా కమ్యూనిస్టు పార్టీని ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న తీవ్రమైన, వ్యూహాత్మక వైఖరికి ఈ చర్యలు అద్దం పడుతున్నాయని హౌస్ సెలెక్ట్ కమిటీలోని డెమొక్రటిక్ పార్టీ సభ్యుడు రాజా కృష్ణమూర్తి చెప్పారు. అమెరికా అధ్యక్ష భవనం ఇటీవలి కాలంలో చైనా విషయంలో కొంత మెతక వైఖరి ప్రదర్శిస్తోంది.

చైనాతో అమెరికా ఆర్థిక సంబంధాలను తిరిగి సమతుల్యం చేసుకుంటామని ట్రంప్ ప్రభుత్వం ఇటీవల చెప్పింది. చైనాకు అత్యాధునిక కంప్యూటర్ చిప్‌ను విక్రయించేందుకు అధ్యక్ష భవనం ఈ వారంలోనే ఎన్విడియా కంపెనీని అనుమతించింది. అయితే అమెరికా ప్రతినిధి సభ మాత్రం చైనా పట్ల కఠినంగా వ్యవహరించడం గమనార్హం.

బిల్లుపై మండిపడిన చైనా

కాంగ్రెస్ ఆమోదించిన బిల్లును వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం తప్పుపట్టింది. చైనా ముప్పు అంటూ అసత్య కథనాలను పదేపదే ప్రచారం చేస్తూ తైవాన్‌కు సైనిక మద్దతు ఇవ్వాలని ఈ బిల్లు కోరుతోంది. చైనా ఆర్థికాభివృద్ధిని అడ్డుకోవడానికి ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ద్వైపాక్షిక వాణిజ్య, ఆర్థిక సంబంధాలను పరిమితం చేస్తున్నారు. ఇది చైనా సార్వభౌమాధికారం, భద్రత, అభివృద్ధి ప్రయోజనాలను దెబ్బతీస్తుంది. ద్వైపాక్షిక సంబంధాలను స్థిరీకరించడానికి ఇరు పక్షాలు చేస్తున్న ప్రయత్నాలకు ఆటంకం కలిగిస్తోంది' అని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి లియు పెంగ్యూ విమర్శించారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

- ఏడు రోజుల సిట్ కస్టడీకి మాజీ ఐజీ ప్రభాకర్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు గురువారం దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలతో కీలక మలుపు తిరిగింది. ఇప్పటివరకు ముందస్తు బెయిల్‌పై ఉన్న ఎస్‌ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును సిట్ ఏడు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించవచ్చని సుప్రీం ఇచ్చిన ఆదేశాలు సర్వత్రా ఉత్కంఠను రేపుతున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ప్రభాకర్‌రావు గత మే నెలలో సుప్రీం నుంచి ముందస్తు బెయిల్‌ను పొందారు. ఆనాటి నుంచి ఆయనను అరెస్టు చేయడానికి అనుమతి కోరుతూ సిట్ అధికారులు సుప్రీంలో పిటిషన్‌లు వేస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే తాజా తీర్పు వెలువడింది. దీంతో శుక్రవారం నుంచి ఆయనను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు అధికారులు జూబ్లీహిల్స్ ఎసిబి కార్యాలయంలో ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సిట్ దర్యాప్తుకు నేతృత్వం వహిస్తున్న ఎసిబి వెంకటగిరి గురువారం ఉన్నతాధికారులతో చర్చించి, విచారణలో ఏయే అధికారి ఉండాలనే దానిపై నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల సందర్భంలో ప్రతిపక్షాలకు చెందిన అనేక మంది నాయకుల ఫోన్‌లను ట్యాపింగ్ చేయడం, వాటి సమాచారాన్ని పై అధికారులతో పాటు అప్పటి బిఆర్ఎస్ కీలక నాయకత్వానికి సమాచారం ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడినట్లు సిట్ తేల్చింది. అంతేకాక, ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి ఇంటి సమీపంలోనే ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏర్పాటు చేసుకున్నట్టు ధృవీకరించింది. ఆయనతో పాటు కుటుంబ సభ్యుల ఫోన్ కాల్స్‌ను వదిలి పెట్టలేదని బయటపడింది. ఈ వ్యవహారాలన్నింటినీ అప్పటి ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే చేసినట్టు, అందుకు అవసరమైన స్ట్రాంగ్‌రూంను ఎస్ఐబి కార్యాలయంలోనే ఏర్పాటు చేసుకున్నట్టు వెల్లడైంది. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు కాకముందే ఆ సమాచారం అందుకున్న ప్రభాకర్‌రావు అమెరికా వెళ్లిపోయారు. ఆయన కోసం సిట్ అధికారులు గాలించి చివరకు ఆయన దేశం దాటి వెళ్లిపోయినట్టు నిర్ధారించుకుని, రెడ్ కార్నర్ నోటీసును జారీ చేశారు. ఈ విషయంలో రంగంలోకి దిగిన సిబిఐ అధికారులు ఈ నోటీసును ఇంటర్‌పోల్‌కు అందజేశారు. వారి ద్వారా ప్రభాకర్‌రావు కోసం గాలింపు జరుగుతుండగానే తాను అమెరికాలో ఉన్నట్టు, తనకున్న దీర్ఘకాలిక వ్యాధికి శస్త్రచికిత్స చేయించుకుంటున్నానని, త్వరలోనే ఇండియాకు వస్తానని, నాంపల్లిలోని సంబంధిత కోర్టుకు సమాచారం అందించారు. అయినప్పటికీ ప్రభాకర్‌రావును అరెస్ట్ చేయవలసిందిగా నాంపల్లి కోర్టు నుంచి సిట్ అధికారులు ఆదేశాలు అందుకుని ఆ దిశగా చర్యలు ముమ్మరం చేశారు. ఈ మధ్యలోనే హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన ప్రభాకర్‌రావుకు విచారణకు రమ్మని ఆదేశించారు. దీంతో సిట్ ఎదుట దాదాపు 15 సార్లు హాజరయ్యారు.

సినీ పరిశ్రమ బలోపేతానికి కృషి

రాష్ట్రంలోని సినీ పరిశ్రమ అభివృద్ధితోపాటుగా నటులు, క్యారెక్టర్ ఆర్టిస్టులు, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని ఎపి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (ఎపి మా) ప్రధాన కార్యదర్శి చవల మురళీకృష్ణ అన్నారు. విజయవాడలోని సంఘ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో ప్రభుత్వ పెద్దలను కలిసి సినీ పరిశ్రమ ఆంధ్రాలో అభివృద్ధి అంశంపై సుదీర్ఘంగా చర్చిస్తామన్నారు. ఆంధ్రాకు పరిశ్రమ తరలిరావాలంటే ప్రభుత్వ పెద్దలు స్పందించాలని కోరారు. సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ వీరంకి వెంకట నర్సింహారావు అధ్యక్షత వహించారు. పూల శ్రీను, ఎన్ఎస్ నాయుడు, జానపాటి విశ్వేశ్వరరావు, కొండపల్లి అప్పారావు , పోలుదాసు రంగనాయుకులు, సయ్యద్ జాఫర్, బొజ్జా గురవయ్య, ఆవుల వీరశేఖర్ యాదవ్, దర్శకుల సంఘం ప్రధాన కార్యదర్శి తోరం రాజా, శగ్గం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'లేచింది మహిళా లోకం' ఫస్ట్ లుక్

మంచు లక్ష్మీ ప్రసన్న, అనన్య నాగళ్ల, శ్రద్ధాదాస్, సుప్రీతా నాయుడు, హరితేజ, హేమ వంటి తారలు ప్రధాన పాత్రల్లో వస్తోన్న చిత్రం 'లేచింది మహిళా లోకం'. 2022లో ప్రారంభమైన ఈ సినిమా ఇప్పుడు రిలీజ్‌కు రెడీ అయింది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా ఈ చిత్రం నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. కార్తీక్ అర్జున్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా, హైమా రాజశేఖర్, శ్వేత మహి, నిరోషా నవీన్ నిర్మించారు. త్వరలో థియేటర్లకు రానుంది.

లోకేష్ బ్యానర్‌లో '29'

విదు, తెలుగమ్మాయి ప్రీతి అశ్రాని జంటగా తమిళంలో రూపొందుతున్న చిత్రం 'ట్వంటీనైన్ '29'. లోకేశ్ కనగరాజ్ తన జీ స్క్వాడ్ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మిస్తోండగా రచయిత రత్నకుమార్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా పేరును ప్రకటిస్తూ చిత్రబృందం టైటిల్ టీజర్‌ను విడుదలచేసింది.

'అన్నగారు...' రావట్లేదు

తమిళ నటుడు కార్తీ హీరోగా తెలుగులో రానున్న 'అన్నగారు వస్తారు' చిత్రం విడుదల మళ్లీ వాయిదా పడింది. గతంలో డిసెంబర్ 5న తీసుకు వస్తున్నట్లు ప్రకటించారు. అప్పుడు రిలీజ్ కాలేదు. ఆ తరువాత డిసెంబరు 12 వస్తామని ప్రకటించారు. ఆ తేదీన అఖండ 2 వస్తుండడంతో 13 తేదీన వస్తామని ప్రకటించారు. ఇప్పుడు ఆ డేట్‌కు కూడా రావడం లేదని ప్రకటించారు. ఈ సినిమాను స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఫైనాన్స్ కంపెనీతో వచ్చిన విభేదాల కారణంగా విడుదల విషయం కోర్టుకి వెళ్లింది. విచారణలో భాగంగా ఫైనాన్స్ నుండి క్లియరెన్స్ లెటర్ రాకపోవడంతో కోర్టు సినిమా విడుదలపై స్టే విధించింది. దీంతో మళ్లీ వాయిదా పడింది.

నేడు 'ఎవడి సినిమాకు వాడే హీరో'

పలువురు నటీనటులు నటించిన సరికొత్త కుటుంబ కథా చిత్రం 'ఎవడి సినిమాకు వాడే హీరో'. సింహాచలం ఆలయంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఈ చిత్ర యూనిట్ నిర్వహించింది. ప్రతి కుటుంబంలో జరిగే సాధారణ విషయాలను ఇతివృత్తంగా ప్రేమలు, ఆప్యాయతలు, గొడవలు అంశాల మేళవింపుతో ఈ సినిమా తెరకెక్కింది. ఎవరి జీవితానికి వారే నాయకుడు అన్న పద్ధతుల్లో, మన ఇంట్లో తల్లిదండ్రులే మనకు హీరోలు అనే ఇతివృత్తంతో ఈ సినిమా తెరకెక్కిందని సినీనటుడు కుమార్‌నాయక్ తెలిపారు. తాను ఈ సినిమాలో ప్రతినాయకుడు పాత్రలో నటించినట్లుగా తెలిపారు.

సైబర్ ప్రమాదాన్ని హెచ్చరించేలా 'రీబూట్'

'నేటి సమాజంలో ప్రతిఒక్కరూ ఎదుర్కొంటున్న భయపడుతున్న అంశం సైబర్ మోసాలకు గురికావటం. టెక్నాలజీని అభివృద్ధికి వాడటం మంచిదే కానీ. ఆ జ్ఞానాన్ని చెడుకు వాడితే వచ్చే ప్రమాద భూతమే సైబర్ క్రైమ్స్. ప్రజలు ఎదుర్కొంటున్న సైబర్ మోసాలు, డీప్‌ఫేక్ లాంటి సమస్యలను పట్టిచూపుతూ, వాటికి పరిష్కార మార్గాలను తెలియజేసేలా తెరకెక్కిన సినిమానే 'రీబూట్'.

యువతకు మంచి భవిత ఉండాలనే లక్ష్యంతో ఈ సినిమాను నిర్మించాం. సమాజానికి మంచి సందేశం ఇవ్వాలనేది మా ఆశయం. మరికొన్ని సందేశాత్మక చిత్రాలు నిర్మించాలనే ఆలోచనతో ఉన్నాం' అని నిర్మాత ఈదర వెంకట పూర్ణచంద్ అన్నారు. కనపర్తి రత్నాకర్ దర్శకత్వంలో ఈదర టాకీస్ బ్యానర్‌పై నిర్మాత ఈదర వెంకటపూర్ణచంద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే పోస్ట్‌ప్రొడక్షన్ వర్కును పూర్తిచేసుకున్న ఈ సినిమా త్వరలోనే విడుదలకు సిద్ధమవుతోంది. ప్రచార కార్యక్రమంలో ఈ సినిమాలో వసంత యామిని, సునీత, దేవి తేజస్వి, శేఖర్, సోమేష్, వెంకట్, అయినాల మల్లేశ్వరరావు, మధుకర్ నటించారు.

జమిలి ఎన్నికల బిల్లు పరిశీలన కమిటీ కాలపరిమితి పొడిగింపు

న్యూఢిల్లీ : లోక్‌సభ, రాష్ట్ర శాసన సభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహించాలని తలపెట్టే జమిలి ఎన్నికల (ఒకే దేశం, ఒకే ఎన్నిక) బిల్లును పరిశీలించే పార్లమెంటరీ కమిటీ కాలపరిమితిని పొడిగించారు. గురువారం లోక్‌సభ ఈ నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లుల కాల పరిమితిని 2026 బడ్జెట్ సమావేశాల చివరి వారం మొదటి రోజు వరకు పొడిగించాలని కోరుతూ కమిటీ ఛైర్మన్ పిపి చౌదరి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. గతేడాది డిసెంబర్‌లో ఏర్పాటైనప్పటి నుండి ఈ కమిటీ రాజ్యాంగ నిపుణులు, ఆర్థిక వేత్తలు, లా కమిషన్ ఛైర్మన్ దినేష్ మహేశ్వరి, ఇతరులతో సమావేశం అయింది.

ఘోర రోడ్డు ప్రమాదం.. కారులో ఐదుగురు సజీవ దహనం

లక్నో : యుపిలోని బారాబంకి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ హైవేపై రెండు కార్లు ఢీకొని మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు కారులోనే సజీవ దహనమయ్యారు. మృతుల్లో తల్లి, నలుగురు పిల్లలు ఉన్నారు. ఐదుగురు గాయపడ్డారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు ఎస్పి అర్పిత్ విజయ వర్గీయా తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారు ఆజంగఢ్‌లో విధులు నిర్వర్తిస్తున్న వారణాసికి చెందిన కానిస్టేబుల్ జావెద్ అఖ్తర్ భార్య, ముగ్గురు కుమార్తెలు, కొడుకు ఉన్నట్లు తెలిపారు. పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ హైవే పై కారు కొద్దిసేపు ఆపగా.. ఇదే సమయంలో ఆజంగఢ్ నుండి వస్తున్న బ్రెజ్జా కారు వెనుక నుండి ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ప్రమాదం జరిగినట్లు స్థానిక ఎసిపి తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
రికవరీ సెక్షన్, గురునానక్ కాలనీ, విజయవాడ. ఫోన్: 0866-2468600

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **మరణించిన ఋణగ్రహీత శ్రీ లేటు పలగాని జయలక్ష్మి కాంత్ యొక్క చట్టపరమైన వారసులు 1. శ్రీమతి పలగాని వరలక్ష్మి, భర్త : లేటు పలగాని జయలక్ష్మి కాంత్, 2. మైనర్ పలగాని దేదీప్య దుర్గ (ఆమె సహజ సంరక్షకురాలు శ్రీమతి పలగాని వరలక్ష్మి ప్రాతినిధ్యం వహిస్తున్నారు), తండ్రి : లేటు పలగాని జయలక్ష్మి కాంత్, 3. మైనర్ పలగాని దీప్తి గాయత్రి (ఆమె సహజ సంరక్షకురాలు శ్రీమతి పలగాని వరలక్ష్మి ప్రాతినిధ్యం వహిస్తున్నారు), తండ్రి : లేటు పలగాని జయలక్ష్మి కాంత్,** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ. 15,44,387.46 (అక్షరాల పదిహేను లక్షల నలభై నాలుగు వేల మూడు వందల ఎనభై ఏడు రూపాయలు మరియు నలభై ఆరు పైసలు మాత్రమే)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **29.09.2025**న **డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **09.12.2025 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్,** MPF **విజయవాడ బ్రాంచ్** వారికి చెల్లించవలిసిన బకాయి **తేది.22.11.2025** నాటికి **రూ.15,72,609.46/-** + వడ్డీ మరియు కాస్ట్స్ కలిపి మొత్తమునకు లోబడి వుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

కృష్ణా జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, నున్న ఎస్ఆర్ఓ పరిధి, నున్న, విజయవాడ రూరల్, ఫిర్యాది నైనావరం గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.18, డోర్ నెం.1-79, ఆర్ ఎస్ నెం.65 నందు విస్తీర్ణం 118.33 చ॥గ॥లు (98.39 చ॥మీ॥లు) లోని ఖాళీ భూమితో పాటు ప్రతిపాదిత G+1 నిర్మాణం. **హద్దులు: తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్డు - 30.0 అ॥లు, **దక్షిణం** : ప్లాట్ నెం.17, గిఫ్ట్ డీడ్ - 36.0 అ॥లు, **పడమర** : శ్రీ వాసి రెడ్డి రవి కుమార్ & ఇతరులకు చెందిన ఆస్తి - 30.0 అ॥లు, **ఉత్తరం** : ప్లాట్ నెం.19, గిఫ్ట్ డీడ్ - 36.0 అ॥లు. పై నాలుగు హద్దుల యందు విస్తీర్ణం 118.33 చ॥గ॥లు (98.39 చ॥మీ॥లు) లోని ఖాళీ భూమితో పాటు ప్రతిపాదిత G+1 నిర్మాణం అన్ని ఈజిమెంట్ & సాధారణ హక్కులతో కలదు.

తేది : 09.12.2025
స్థలం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. **శ్రీ శ్రీనివాసరావు సందు, తండ్రి: పిచ్చయ్య,** 5-154, కెన్నడి హైస్కూల్ దగ్గర, బ్యాంక్ కాలనీ, కానూరు, విజయవాడ-520007 (ఋణగ్రహీత/తనఖాదారు).
2. **శ్రీ శ్రీనివాసరావు సందు, తండ్రి: యస్. పిచ్చయ్య,** శ్రీ సాయి మౌనిక టవర్స్, SF-1, ఓల్డ్ ఏజ్ హోమ్ రోడ్డు, కానూరు, విజయవాడ-520007 (ఋణగ్రహీత/తనఖాదారు).
3. **శ్రీమతి సునీత సందు, భర్త: ఎస్. శ్రీనివాసరావు,** డి.నెం.2-188/1, SF-1, శ్రీ సాయి మౌనిక టవర్స్, ఓల్డ్ ఏజ్ హోమ్ రోడ్డు, కానూరు, విజయవాడ - 520007 (ఋణగ్రహీత).
4. **శ్రీ సందు సురేష్,** డి.నెం.5-93/4, డిఎన్ఆర్ కాలనీ, కానూరు, విజయవాడ-520007 (హామీదారు).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, కార్ల్‌మార్క్స్ రోడ్డు బ్రాంచ్ (13750) నుండి **శ్రీనివాసరావు సందు మరియు శ్రీమతి సునీత సందు** పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	బకాయి మొత్తం	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 37509740000065	రూ. 20,00,000/- తేది: 02.07.2016	రూ. 21,75,391.74	11.05%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని 29.11.2025 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.21,75,391.74 (అక్షరాల ఇరవై ఒక్క లక్ష డెబ్బై ఐదు వేల మూడు వందల తొంభై ఒక్క రూపాయలు మరియు డెబ్బై నాలుగు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

సెర్సాయి ఐడి:400013062081: షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయితీ ఏరియా, కానూరు గ్రామం, ఆర్.ఎస్. నెం. 154/1, 157/A,B, ప్లాట్ నెం.175 మొత్తం 333.3 చ॥గ॥ లేదా 278.6 చ॥మీ॥లలో అవిభాజ్యపు ఉమ్మడి వాటా 27.0 చ॥గ॥ లేదా 22.57 చ॥మీ॥ స్థలం. **హద్దులు: తూర్పు:** 33.0 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.174, **పడమర:** ప్లాట్ నెం.170, **ఉత్తరం:** ప్లాట్ నెం.176.

షెడ్యూల్-బి: పైన తెలిపిన "**శ్రీ సాయి మౌనిక టవర్స్**", **2వ అంతస్తులో** ప్లింత్ ఏరియా 600 చ॥అ॥ కలిగి అన్ని సౌకర్యాలతో నున్న ఫ్లాట్ నెం. **SF-1. హద్దులు: తూర్పు:** శూన్యాకాశం, **దక్షిణం:** శూన్యాకాశం, **పడమర:** లిఫ్ట్, మెట్లు మరియు ఉమ్మడి వరండా, **ఉత్తరం:** ఈ ఫ్లాట్‌కి మరియు ఫ్లాట్ నెం. SF-2 మధ్య ఉమ్మడి గోడ. **టైటిల్ హోల్డర్: శ్రీ శ్రీనివాసరావు సందు, తండ్రి: పిచ్చయ్య**

తేది: **03.12.2025,** ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
గురునానక్ రోడ్డు బ్రాంచి
గురునానక్ రోడ్డు, డి.నెం. 59ఎ 6 11, ప్లాట్ నెం. 114, సర్వే నెం. 132 8, న్యూ పిటి కాలనీ, రోడ్డు నెం. 4, గురునానక్ రోడ్డు, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008.

డిమాండ్ నోటీసు

Notice under Sec.13(2) read with Sec.13(3) of Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

ఋణగ్రహీత: శ్రీ బొమ్మినేని వెంకట సాయి నవీన్, చిరునామా-1: ఫ్లాట్ నెం. 402, సాయి ఎన్‌క్లేవ్, పటమట చెరువు ఎదురుగా, రావి బజార్, ఏపిహెచ్‌బి కాలనీ, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్. **చిరునామా-2: 2-162,** ఫ్లాట్ నెం. 203, 1వ అంతస్తు, విఘ్నేశ్వర ఎన్‌క్లేవ్, గోసాల గ్రామం, పెనమలూరు మండలం-521151, ఆంధ్రప్రదేశ్. **సహ-దరఖాస్తుదారు: శ్రీ బొమ్మినేని అమర్ నాగ సాయి,** చిరునామా-1: ఫ్లాట్ నెం. 402, సాయి ఎన్‌క్లేవ్, పటమట చెరువు ఎదురుగా, రావి బజార్, ఏపిహెచ్‌బి కాలనీ, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్. **చిరునామా-2:** 2-162, ఫ్లాట్ నెం. 203, 1వ అంతస్తు, విఘ్నేశ్వర ఎన్‌క్లేవ్, గోసాల గ్రామం, పెనమలూరు మండలం-521151, ఆంధ్రప్రదేశ్.

టైప్ ఆఫ్ ఫెసిలిటీ	ఎన్.పి.ఎ తేది 03.11.2025 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ	పీనల్ వడ్డీ (సాధారణ)	ది. 10.11.2025 నాటికి బకాయి మొత్తం (రూ.)
Housing Loan 279516650000055	Rs. 28,46,399/-	Rs. 56,009/-	2%	Rs. 29,02,408/-
279516590000023	Rs. 61,883/-	Rs. 1,711/-	2%	Rs. 63,594/-

గౌరవనీయులైన సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) తో చదవబడే సెక్షన్ 13(3) క్రింద **ది. 11-11-2025**వ తేదీన అధీకృత అధికారి మీకు చెందిన లోన్ ఖాతా/ల లోని బకాయిలను తిరిగి చెల్లించమని మీరు చివరిగా తెలిపిన చిరునామాకు నోటీసును అందిచలేకపోయాము. కాబట్టి చెప్పబడిన డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తా పత్రికలో ప్రచురిస్తున్నాము. మీరు పొందిన క్రెడిట్ సౌకర్యాలు / ఋణ సౌకర్యాలను **ది. 03-11-2025**న నిరర్థక ఆస్తి (**NPA**) గా పరిగణిస్తున్నాము. మీరు ఋణాన్ని పొందినప్పుడు ఋణపత్రాలను అమలు చేసి బ్యాంక్‌కు అనుకూలంగా భద్రతా ఆస్తిని సృష్టించారు. క్రెడిట్ సౌకర్యాలు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. **ది. 10-11-2025** నాటికి బకాయి మొత్తం **రూ. 29,66,002/-** (అక్షరాలా ఇరవై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల రెండు రూపాయలు మాత్రమే).

స్థిరాస్తి వివరములు

ఎ-షెడ్యూల్: ఐటమ్ నెం. 1: కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, గోసాల గ్రామంలో, గోసాల గ్రామ పంచాయతీ పరిధిలో, సబ్-రిజిస్ట్రార్ కంకిపాడు అధికార పరిధిలో ఉన్న ఆర్.ఎస్. నెం. 59/11, 59/12 లలో ప్లాట్ నెం. 113 యొక్క మొత్తం 637.33 చదరపు గజాలు లేదా 532.87 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గల స్థలము. **హద్దులు: తూర్పు:** ఐటమ్ నెం. 2 ఆస్తి - 59.9 అడుగులు, **పడమర:** ఇతరుల ఆస్తి - 59.9 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 112 ఆస్తి - 96.0 అడుగులు, **దక్షిణం:** ఖాళీ స్థలం- 96.0 అడుగులు, పై నాలుగు హద్దుల్లో మొత్తం 637.33 చదరపు గజాలు లేదా 532.87 చదరపు మీటర్ల విస్తీర్ణం.

ఐటమ్ నెం. 2: కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, గోసాల గ్రామంలో, గోసాల గ్రామ పంచాయతీ పరిధిలో, సబ్-రిజిస్ట్రార్ కంకిపాడు అధికార పరిధిలో ఉన్న ఆర్.ఎస్. నెం. 59/12 లలో ఉన్న మొత్తం 46.47 చదరపు గజాలు లేదా 38.87 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గల స్థలము. **హద్దులు: తూర్పు:** 40.0 అడుగుల వెడల్పు గల దారి, **పడమర:** ఐటమ్ నెం. 1 ఆస్తి, **ఉత్తరం:** ప్లాట్ నెం. 112 ఆస్తి, **దక్షిణం:** ఖాళీ స్థలం.

బి-షెడ్యూల్: పైన తెలిపిన ఎ-షెడ్యూల్‌లో ఉన్న మొత్తం స్థలంలో "విఘ్నేశ్వర ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ పేరు మరియు శైలితో, అసెస్మెంట్ నెం. 1855, డోర్ నెం. 2-162 గల భవనంలో, మొదటి అంతస్తులో ఉన్న శ్రీ బొమ్మినేని వెంకట సాయి నవీన్ మరియు శ్రీ బొమ్మినేని అమర్ నాగ సాయి గారి యాజమాన్యంలో ఉన్న ఫ్లాట్ నెం. 203. **హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, లిఫ్ట్ మరియు మెట్ల మార్గం, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13 (2) ప్రకారం పైన పేర్కొన్న **ది. 10.11.2025** నాటికి **రూ. 29,66,002/-** (అక్షరాలా ఇరవై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల రెండు రూపాయలు మాత్రమే) మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. మీరు దానిని పాటించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి మేము అర్హులము. చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, నోటీసు అందిన తేదీ నుండి మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు బ్యాంక్ ముందస్తు అనుమతి లేకుండా బదిలీ చేయకూడదు. సెక్యూర్డ్ ఆస్తులను అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను దయచేసి గమనించగలరు.

తేది : 11.11.2025
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

మరణించిన సహ-ఋణగ్రహీత యొక్క చట్టపరమైన వారసుల కొరకు డిమాండ్ నోటీసు

టు:
1. **శ్రీమతి పోలుకొండ దుర్గా భవాని (చట్టపరమైన వారసుని సామర్థ్యంలో) (ఋణగ్రహీత & తనఖాదారు), భర్త : లేటు శ్రీ శ్రీనివాసరావు పోలుకొండ,** డి నెం.21-9-43/1ఎ, నరసరాజు వీధి, మధురానగర్, విజయవాడ-520011.
2) **మైనర్ పోలుకొండ హర్షిత్ (చట్టపరమైన వారసుని సామర్థ్యంలో) (ఆమె సహజ సంరక్షకురాలు శ్రీమతి పోలుకొండ దుర్గా భవాని ప్రాతినిధ్యం వహిస్తున్నారు), తండ్రి : లేటు శ్రీ శ్రీనివాసరావు పోలుకొండ,** డి నెం.21-10/2-257, గౌతమ్ హైట్స్, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.203, విజయవాడ-520003.
3) **మైనర్ పోలుకొండ గౌరవ్ (చట్టపరమైన వారసుని సామర్థ్యంలో) (అతని సహజ సంరక్షకురాలు శ్రీమతి పోలుకొండ దుర్గా భవాని ప్రాతినిధ్యం వహిస్తున్నారు),** డి నెం.21-10/2-257, గౌతమ్ హైట్స్, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.203, విజయ వాడ-520003.
4) **శ్రీమతి పోలుకొండ దుర్గా భవాని (చట్టపరమైన వారసుని సామర్థ్యంలో) (ఋణగ్రహీత & తనఖాదారు), భర్త : లేటు శ్రీ శ్రీనివాసరావు పోలుకొండ,** డి నెం.21-10/2-257, గౌతమ్ హైట్స్, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.203, విజయవాడ-520003.
5) **మైనర్ పోలుకొండ హర్షిత్ (చట్టపరమైన వారసుని సామర్థ్యంలో) (అతని సహజ సంరక్షకురాలు శ్రీమతి పోలుకొండ దుర్గా భవాని ప్రాతినిధ్యం వహిస్తున్నారు),** డి నెం.21-9-43/1ఎ, నరసరాజు వీధి, మధురానగర్, విజయవాడ-520011.
6) **మైనర్ పోలుకొండ గౌరవ్ (చట్టపరమైన వారసుని సామర్థ్యంలో (అతని సహజ సంరక్షకురాలు శ్రీమతి పోలుకొండ దుర్గా భవాని ప్రాతినిధ్యం వహిస్తున్నారు),** డి నెం.21-9-43/1ఎ, నరసరాజు వీధి, మధురానగర్, విజయవాడ-520011.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, విజయవాడ భారతీ నగర్ రింగ్ రోడ్డు బ్రాంచ్ నుండి శ్రీమతి పోలుకొండ దుర్గా భవాని మరియు లేటు శ్రీ శ్రీనివాసరావు పోలుకొండ వారు పొందిన లోన్ వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు (2% పీనల్ వడ్డీతో కలిపి) (సం॥కి)
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 160000001781	రూ.37,40,000/- తేది. 08.12.2020	రూ. 39,85,178.87/-	10.30%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది.23.11.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.39,85,178.87/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల నూట డెబ్బై ఎనిమిది రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ రిజిస్ట్రేషన్ జిల్లా, గుణదల రిజిస్ట్రార్ ఆఫీస్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, జాగీర్ మాచవరం సర్వే చేయని మెట్ట బ్లాక్ నెం.6, N.T.S. నెం.26, రెవెన్యూ వార్డు నెం.16, డోర్ నెం.21-10/2-257, బ్లాక్ నెం.5, ప్లాట్ నెం.5,6,7,8 నందు విస్తీర్ణం 800 చ॥గ॥లు. **హద్దులు : తూర్పు** : అంగిరేకుల కోటయ్య గారి ఆస్తి - 118.0 అ॥లు, **దక్షిణం** : పిల్లా రవి గారి ఆస్తి - 61.0 అ॥లు, **పడమర** : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు - 118.0 అ॥లు, **ఉత్తరం** : చిన్ని వీరమ్మ గారి ఆస్తి - 61.0 అ॥లు.

పై నాలుగు హద్దుల యందు విస్తీర్ణం 800 చ॥గ॥లు స్థలం నందు అవిభాజ్యమైన ఉమ్మడి వాటా 48.0 చ॥గ॥లు లేదా 40.13 చ॥మీ॥లులోని స్థలం కలదు.

షెడ్యూల్-బి : పై ఎ-షెడ్యూల్ స్థలం నందు "**గౌతమ్ హైట్స్**" అను పేరు మరియు స్టైల్‌తో నిర్మించబడిన మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.203 కలదు. **హద్దులు : తూర్పు** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : కామన్ కారిడార్, లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

పై నాలుగు హద్దుల యందు ఫ్లాట్ యొక్క ప్లింత్ ఏరియా 933 చ॥అ॥లు, కామన్ ఏరియా 225 చ॥అ॥లు, కార్ పార్కింగ్ ఏరియా 120 చ॥అ॥లు మరియు అన్ని ఈజిమెంట్ హక్కులతో కలదు.

CERSAI ID : **400052019565, టైటిల్ హోల్డర్ : శ్రీమతి పోలుకొండ దుర్గా భవాని**

తేది: **26.11.2025,** ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

అందరి ధ్యాస

చక్కని భాషే తెలుగు
పచ్చని శ్వాసే తెలుగు
తెల్లని పాలే తెలుగు
చల్లని గాలే తెలుగు

కోయిల పాటే తెలుగు
ఊయల ఆటే తెలుగు
తేనెల తేటే తెలుగు
వెన్నెల బాటే తెలుగు

మల్లెల మాలే తెలుగు
పల్లెల మూలం తెలుగు

మయూరి నాట్యం
తెలుగు
వయ్యారి హాస్యం
తెలుగు
ఆమని రాకే తెలుగు
ఈవని ఆశే తెలుగు
వీణా నాదం తెలుగు
వేణువు గానం తెలుగు

వీనుల విందే తెలుగు
కోవెల గంటే తెలుగు
కొలనుల కలువే తెలుగు
కన్నుల వెలుగే తెలుగు

ముంగిట ముగ్గే తెలుగు
అన్నింట మొగ్గే తెలుగు
సుందర యాసే తెలుగు
అందరి ధ్యాసే తెలుగు

- గుండాల నరేంద్రబాబు,
94932 35992.

లక్ష్యం

ముందా వెనుకా
పోటీ కాదిది!
సాగి పోవడమే
ప్రదానమైనది!

వెనుకబడడం
చాలా సహజం!
వెనుకంజ వేయడం
పిరికితనం!

ఆలస్యం
ఆటంకం కాదు!
అలసిపోవడం
అరుదూ కాదు!

నడుస్తూ పోతే
ఏదో రోజుకు చేరుతాం!

ఆగిపోతే
ఇక ఎప్పటికీ చేరలేం!

'లక్ష్యం' లేని మనిషి
దారం తెగిన గాలి
పటం!
ఏ దరి చేరునో
అ'గమ్య' గోచరం!

- తిప్పాన హరి రెడ్డి,
విజయవాడ,
94938 32412.

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని మీరు నింపండి.



నేను గీసిన బొమ్మ

దాసరి శాంతి, 6వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
లక్ష్మీపూర్, ఆదిలాబాద్ జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పవర్ 'ప్రగతి'.. పట్టుదలతో ఎదిగింది!

ప్రగతి.. వయసు 49. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఇండస్ట్రీలో 25 ఏళ్ల అనుభవం. జిమ్ వర్కౌట్ వీడియోలతో సోషల్ మీడియాలో పాపులర్. సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో కనిపించే నటి గురించి ఇంతకంటే ఎక్కువ పరిచయం అక్కర్లేదు. కానీ, ప్రగతి గురించి ఇంకా చెప్పకోవాలి. ఒంటరి తల్లిగా ఇద్దరు బిడ్డలని ప్రయోజకులని చేయడం కోసం 24 ఏళ్ల వయసు నుండే తన ఈడు నటీనటులకి తల్లి పాత్రలు వేసింది. నిండైన ఆత్మవిశ్వాసంతో ఎప్పుడూ గంభీరంగా కనిపించే ప్రగతి.. ఫిట్‌నెస్‌పై ఉన్న శ్రద్ధతో పవర్ లిఫ్టింగ్‌లో శిక్షణ తీసుకుంది. ఇప్పుడు ఆ ఆసక్తి ఆమెని మరో మైలురాయి ఎక్కించింది. ఇటీవల టర్కీలో జరిగిన ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగు పతకాలు సాధించింది. డెడ్ లిఫ్ట్ విభాగంలో గోల్డ్ మెడల్, బెంచ్, స్క్వాడ్ విభాగంలో రెండు వెండి పతకాలు సాధించింది. చివరి విభాగంలో పోటీ పడి రజతం సొంతం చేసుకుంది.

ప్రగతి పుట్టి పెరిగింది అంతా హైద్రాబాద్. ఆమె తల్లి సొంత ఊరు ఒంగోలులోని ఉలవపాడు. చిన్నప్పుడు అమ్మమ్మ ఇంటికి వచ్చి పోయే ప్రగతికి ప్రకాశం జిల్లా యాసలో మాట్లాడడం చాలా ఇష్టం. తండ్రి చిన్నప్పుడే మరణించడంతో ఒంటరి తల్లి పెంపకంలో పెరిగింది. టామ్ బాయ్‌గా ఎదిగింది. చదువు అంటే అసలు ఇష్టం లేదు. 'ఎలాగో కష్టపడి డిగ్రీ పూర్తి చేశాను' అని నవ్వుతూ చెబుతుంది. మాటపడని మనస్తత్వం ఆమెపై చిన్నప్పటి నుండే అహంకారి అన్న ముద్ర కూడా వేసింది. పెళ్లి, పిల్లలతో గృహిణిగా స్థిరపడాలనుకున్న తన కోరిక నెరవేరదని తెలిసి వివాహబంధాన్ని వదులుకుని ఇండస్ట్రీకి వచ్చింది.

సాధారణంగా ఇండస్ట్రీలో మహిళలపై ఒకింత చిన్నచూపు ఉంటుందని గతంలో ఎంతోమంది నటీమణులు తమ అనుభవాల ద్వారా చెప్పారు. కానీ, ప్రగతికి ఈ విషయంపై చాలా స్పష్టమైన అభిప్రాయాలు ఉన్నాయి. గతంలో పలు ఇంటర్వ్యూల్లో ఆమె చెప్పిన విషయాలు ఒక మహిళగా తనని తాను శక్తిమంతంగా నిలబెట్టుకునేందుకు ఆమె పడిన తపనని కళ్లకి కట్టినట్లు చూపిస్తాయి.

భాగ్యరాజ సినిమాలో హీరోయిన్‌గా ...

'ఒంటరి తల్లి పెంపకంలో పెరిగాను. ఇబ్బందులని చూస్తూ, అనుభవిస్తూ పెరిగాను. మా అమ్మ చాలా శక్తిమంతురాలు. ధైర్యంగా ఉండేది. మేము ఉన్న కమ్యూనిటీ మమ్మల్ని ఎప్పుడూ చులకనగా చూడలేదు. అమ్మ ఎప్పుడూ అబద్ధాలు చెప్పకూడదు. కష్టపడాలి. ఎవరితో మాట పడకూడదు. దొంగతనాలు, తప్పుడు పనులు చేయకూడదు' అని చెప్పేది. 10వ తరగతి తరువాత చెన్నైకి వెళ్లాం. డిగ్రీలో ఉండగా హీరోయిన్ ఛాన్స్ వచ్చింది. తెలిసిన వాళ్ల ద్వారా భాగ్యరాజా సినిమాలో అవకాశం వచ్చింది' అని తన తొలి ప్రయాణం గురించి ఆమె చెప్పారు. ఈ అవకాశం రాక ముందు నుండే ప్రగతి పలు యాడ్ కంపెనీలకి మోడల్‌గా, కామిక్ పాత్రలకి డబ్బింగ్ చెప్పారు.

19 ఏళ్లు నిండకుండానే హీరోయిన్ వేషం వేసిన ప్రగతి చాలా తక్కువ సినిమాలే చేశారు. కెరియర్ పుంజుకునే సమయంలో చేస్తున్న పాత్రని మధ్యలోనే ఆపేసి వచ్చి మరీ ఇండస్ట్రీకి దూరమయ్యారు. ఆ సంగతి గురించి ఆమె ఇలా చెప్పారు.

దుస్తులు కంఫర్ట్‌గా లేవని..

'నాది మొదట నుండి గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలి అనే మనస్తత్వం. సినిమాల్లోకి వెళ్లేటప్పటికీ ఆ వాతావరణం నాకు నచ్చలేదు. ఏం చెప్పినా చెయ్యాలన్నట్లు మాట్లాడేవారు. ఒక సినిమాలో రెయిన్ డ్యాన్స్‌కి వేసుకోమన్న కాస్ట్యూమ్స్ నాకు కంఫర్ట్‌గా అనిపించలేదు. ఆ విషయం చెబితే 'వేసుకోవాల్సిందే' అని ఖరాఖండిగా చెప్పారు. అప్పటికప్పుడే 'నేను ఈ పాత్ర చేయను' అని ఇంటికి వచ్చేశాను. ఒక పాత్ర నచ్చక ఇండస్ట్రీపై అయిష్టం పెంచుకున్నాను. అవకాశాలు వచ్చినా ఒప్పుకోలేదు. ఒకరు చేసిన చెడ్డ పని మొత్తం వ్యవస్థపై రుద్దకూడదని ఆ తరువాత తెలిసింది' అని చాలా లోతుగా మాట్లాడిన ప్రగతి, 20 ఏళ్లు నిండకుండానే ప్రేమ పెళ్లి చేసుకున్నారు.

బిడ్డల పోషణ కోసం

భర్తతో తలెత్తిన మనస్పర్థల కారణంగా కొడుకు, కూతురు పుట్టాక, వివాహబంధం నుండి బయటికి వచ్చేశారు. అవకాశాల కోసం మళ్లీ ఇండస్ట్రీ గడప ఎక్కారు. అయితే ఈసారి ఆమెకి హీరోయిన్ పాత్రలు రాలేదు. ఆంటీ, అత్త పాత్రలు చూపించారు. బిడ్డలని పోషించుకోవాలనుకుని గట్టి నిశ్చయంతో ఉన్న ప్రగతి తన 24 ఏళ్ల వయసు నుండి క్యారెక్టర్ పాత్రలు వేస్తున్నారు. మొట్టమొదటిసారి అమ్మ పాత్ర వేసినప్పుడు ఎదురైన అనుభవాన్ని ఆమె ఇలా చెప్పారు.

> **'నా ఇంటికి నేనే ఆడ, నేనే మగ'**
>
> 'నా ఇల్లు నేను నడుపుతున్నాను. ఆత్మవిశ్వాసం మీకు ఎంత ఉంటుందో.. నాకూ అంతే.. నాతో ఎవరైనా తప్పుగా ప్రవర్తించినా, తప్పు దారిలో నడవమని చెప్పినా నేను సహించను. అప్పటికప్పుడే వారికి చాలా గట్టిగా బుద్ధి చెబుతాను. నా వరకు మన ప్రవర్తనని బట్టే ఇతరులు మనతో వ్యవహరించే తీరు ఉంటుంది. నేను ఎప్పుడూ నా ప్రవర్తనని హుందాగా ఉంచుకుంటాను. సెట్‌కి వెళ్లానా, వచ్చానా, నా డ్యూటీ అవ్వగానే పేకప్ అంతే..' అని చాలా గట్టిగా చెప్పారు.

వెక్కి వెక్కి ఏడ్చాను

'క్యారక్టర్ ఆర్టిస్ట్‌గా చంద్రమోహన్ పక్కన భార్య పాత్ర అది. సెట్‌కి జడ వేసుకుని వచ్చాను. 'ఏంటి ఈ అమ్మాయి ఇలా వచ్చింది. జుట్టు ముడి వేసుకోమని చెప్పండి. తన ఈడు అమ్మాయికి తల్లి పాత్ర చెయ్యాలి. ఇలా యంగ్‌గా ఉండకూడదు' అని చెప్పారు. అప్పుడు మేకప్ రూమ్‌కి వెళ్లి వెక్కివెక్కి ఏడ్చాను. సాదా చీర కట్టుకుని, ముడివేసుకుని ఏజ్డ్ పాత్రలో బయటికి వచ్చాను. అప్పటి నుండి వెనక్కి చూడలేదు. ఇచ్చిన పాత్ర చేసుకుని పోతున్నాను. ఇండస్ట్రీలో నాకు ఎవరూ మిత్రులు లేరు. అలాగని శత్రువులూ లేరు' అని నవ్వుతూ చెబుతున్న ప్రగతి మాటల వెనుక ఆమెలో దాగున్న ఎన్నో 'లోతులు' కనిపిస్తాయి.

ఫిట్‌నెస్ కోసం హీరోహీరోయిన్లు జిమ్‌కి వెళ్లడం సాధారణంగా కనిపించేదే. అందం పాడవ్వకుండా ఉండాలని, ఆరోగ్యం కాపాడుకోవాలని చేసే వాళ్లు కూడా ఉంటారు. అయితే ప్రగతి జిమ్‌కి వెళ్లి చేసే వర్కౌట్స్ వెనుక వేరే విషయం ఉంది. దాని గురించి కూడా ఆమె ఇలా చెప్పారు.

అంత:సౌందర్యం కోసం...

'శక్తిమంతంగా ఉండడం నాకు ఇష్టం. అది మానసికంగా గానీ, శారీరకంగా గానీ. అందుకే నేను జిమ్‌కి వెళ్లి వర్కౌట్స్ చేస్తాను. నేను చేసే వర్కౌట్స్ అందంగా తయారవ్వడం కోసం కాదు, నా ఆత్మవిశ్వాసం పెంచుకోవడానికి. 24 ఏళ్ల నుండి తల్లి పాత్రలు చేస్తున్నాను. ఇప్పుడు ప్రత్యేకంగా ఏమీ చేయక్కర్లేదు. కానీ నేను చేసేది నా అంత:సౌందర్యం మెరుగుపరుచుకోవడానికి. ఫిట్‌నెస్ నా ఆసక్తి. ఒక్కొక్కరికి ఒక్కోటి ఉంటుంది. నాకు ఇది అంతే' అని అంటున్న ప్రగతి రెండేళ్ల సాధనలోనే రాష్ట్ర, జాతీయ స్థాయికి వెళ్లారు. తాజా విజయంతో అంతర్జాతీయంగా ప్రతిభ చూపినట్లైంది.

ఒంటరి తల్లిగా ఇండస్ట్రీలో మీ ప్రయాణం ఎలా సాగింది? ఏవైనా ఇబ్బందులు వచ్చాయా? ఎవరైనా మీతో అసభ్యంగా ప్రవర్తించారా? అని అడిగితే ప్రగతి చెప్పిన సమాధానం చాలా ఆశ్చర్యంగా కాదు, అందంగా కనిపిస్తుంది.

పెళ్లి ఖర్చు వాళ్లదే..

పిల్లల పెళ్లిళ్ల విషయంలో ప్రగతి చెప్పిన మాటలు ఆలోచింపజేసేవిగా ఉన్నాయి. 'పిల్లల పెళ్లిళ్ల విషయంలో నాకు ఒక క్లారిటీ ఉంది. పెళ్లి కోసం నా సంపాదన నుండి ఒక్క రూపాయి ఖర్చు పెట్టను. మీ కెరియర్ కోసం ఎంతైనా ఖర్చుపెడతాను అని చెప్పాను. ఇప్పుడు పిల్లలెవరూ 19, 20 ఏళ్లకి పెళ్లి చేసుకోవడం లేదు. సెటిల్ అయ్యాక పెళ్లి చేసుకునేటప్పుడు ఖర్చు అంతా తల్లిదండ్రుల మీద పెడితే ఎలా? పిల్లల పెళ్లి కోసం తల్లిదండ్రులు అప్పుల పాలవ్వడం నాకు నచ్చదు. వాళ్ల పెళ్లికి వాళ్లే ఖర్చు పెట్టుకోవాలి' అని మాట్లాడారు.

పవర్ లిఫ్టింగ్ ప్రయాణం

తను ఉండే గేటెడ్ కమ్యూనిటీ ప్రాంతంలో బుల్లెట్‌పై తిరుగుతూ బుల్లెట్ యాక్ట్రెస్ అని గుర్తింపు పొందిన ప్రగతి ఈ ఏడాది హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌గా నిలిచి, ఆ వెంటనే తెలంగాణ ఛాంపియన్ అయ్యారు. కేరళలో జరిగిన జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని స్వర్ణం సొంతం చేసుకున్నారు.

తన జిమ్, వర్కౌట్స్ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేసినప్పుడు ఎంతోమంది అసభ్యకరమైన రీతిలో ఆమెని ట్రోల్ చేశారు. ఈ వయసులో అవసరమా అంటూ 'బాడీ షేమింగ్' చేసారు. అయితే ఇవేవీ ఆమెని నిరుత్సాహపరచలేదు. తన పని తాను చేసుకుంటూ పోయింది. చివరికి చరిత్రలో నిలిచిపోయిన సక్సెస్‌ని అందించింది. దేశం గర్వపడేంత విజయంతో వెనక్కి వచ్చింది. ఏ ప్రయాణం మొదలు పెట్టడానికైనా సాధించడానికైనా వయసుతో సంబంధం లేదని నిరూపించిన ప్రగతి 'జరిగిపోయిందాని గురించి బాధపడుతూ కూర్చొంటే ముందుకు సాగలేం. సానుభూతి ఎప్పటికీ మిమ్మల్ని ఓదార్చదు' అని అంటారు.

తిలక్ వర్మ పోరాటం వృధా

- రెండో టి20లో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఓటమి
- డి కాక్ మెరుపు ఇన్నింగ్స్
- బార్ట్‌మన్‌కు నాలుగువికెట్లు

డికాక్ (90 పరుగులు)

ఛండీగఢ్: పంజాబ్‌లోని ముల్లన్‌పూర్ స్టేడియంలో జరిగిన రెండో టి20లో టీమిండియా 51 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 213 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. ఛేదనలో భారతజట్టు 19.1ఓవర్లలో 162 పరుగులకే కుప్పకూలింది. హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ అర్ధసెంచరీకి తోడు జితేశ్ శర్మ(27), అక్షర్ పటేల్(21), హార్దిక్ పాండ్యా(20) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. 5వికెట్ల నష్టానికి 157 పరుగులతో పటిష్టంగా ఉన్న టీమిండియా కేవలం 5పరుగుల వ్యవధిలో చివరి ఐదు వికెట్లను చేజార్చుకోవడం విశేషం. దక్షిణాఫ్రికా బౌలర్లు బార్ట్‌మన్‌కు నాలుగు, సిపమ్లా, ఎన్గిడికి రెండేసి వికెట్లు దక్కాయి.

అంతకుముందు దక్షిణాఫ్రికా బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఓపెనర్ డికాక్(90) ధనా ధన్ ఇన్నింగ్స్‌కి తోడు చివర్లో ఫెరైరా(30), డేవిడ్ మిల్లర్(22) బ్యాటింగ్‌లో మెరిసారు. ఆ జట్టు పవర్ ప్లే 6 ఓవర్లు ముగిసేసరికి వికెట్ నష్టపోయి 53 పరుగులు చేసింది. హెండ్రిక్స్(8) నిరాశపరిచినా.. డికాక్-మార్క్రమ్ కలిసి 2వ వికెట్‌కు 83పరుగులు జతచేశారు. ఆ తర్వాత కెప్టెన్ మార్క్రమ్ ఔటైనా.. డికాక్ జోరు కొనసాగింది. తొలి టి20లో ఓటమితో ఈ మ్యాచ్‌లో సఫారీ బ్యాటర్లు సమిష్టిగా చెలరేగారు. చివర్లో డేవిడ్ మిల్లర్-ఫెరైరా జంట కేవలం 25 బంతుల్లోనే 53పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారీస్కోర్‌కు దోహదపడ్డారు. ఓపెనర్ క్వింటన్ డికాక్(90 : 46 బంతుల్లో 5 ఫోర్లు,7 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరగాడు. తొలి ఓవర్లోనే సిక్సర్ బాదిన ఈ లెఫ్ట్ హ్యాండర్.. ఆ తర్వాత అర్ష్‌దీప్ ఓవర్లో 4, 6తో తన విధ్వంసానికి తెరలేపాడు. తొలుత హెండ్రిక్స్-డికాక్ ఇద్దరూ బుమ్రా బౌలింగ్‌లో చెరో సిక్సర్ బాది 16 రన్స్ రాబట్టారు. ఈ ద్వయాన్ని వరుణ్ చక్రవర్తి విడదీశాడు. సిక్సర్ల మోత మోగించిన అతడిని జితేశ్ శర్మ స్టంపౌట్ చేసి బ్రేకిచ్చాడు. కానీ, ఆఖర్లో డొనోవాన్ ఫెరీరా(30 నాటౌట్), డేవిడ్ మిల్లర్(20 నాటౌట్)లు ధనాధన్ ఆడారు. చివరి మూడు ఓవర్లలో ఈ ద్వయం 49 పరుగులు పిండుకోగా నిర్ణీత ఓవర్లలో ప్రొటీస్ టీమ్ 4 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. టీమిండియా బౌలర్లు వరుణ్ చక్రవర్తికి రెండు, అక్షర్ పటేల్‌కు ఒక వికెట్ దక్కాయి. కటక్ టి20లో 74 పరుగులకే కుప్పకూలిన సఫారీ జట్టు మూడు మార్పులతో బరిలోకి దిగింది. స్టబ్స్, మహరాజ్, ఎంగిడి స్థానంలో రీజా హెండ్రిక్స్, బార్ట్‌మన్, లిండేలకు చోటు కల్పించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ డికాక్‌కు లభించగా.. మూడో టి20 14న ధర్మశాలలో జరగనుంది.

స్కోర్‌బోర్డు...

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: డికాక్ (రనౌట్) జితేశ్ శర్మ 90, హెండ్రిక్స్ (బి)వరుణ్ చక్రవర్తి 8, మార్క్రమ్ (సి)అక్షర్ (బి)వరణ్ చక్రవర్తి 29, బ్రెవీస్ (సి)తిలక్ వర్మ (బి)అక్షర్ 14, ఫెరైరా (నాటౌట్) 30, డేవిడ్ మిల్లర్ (నాటౌట్) 20, అదనం 22. (20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 213 పరుగులు. **వికెట్ల పతనం:** 1/38, 2/121, 3/156, 4/160 **బౌలింగ్:** అర్ష్‌దీప్ 4-0-54-0, బుమ్రా 4-0-45-0, వరుణ్ చక్రవర్తి 4-0-29-2, అక్షర్ పటేల్ 3-0-27-1, హార్దిక్ పాండ్యా 3-0-34-0, దూబే 2-0-18-0

ఇండియా ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (సి)డికాక్ (బి)యాన్సెన్ 17, శుభ్‌మన్ (సి)హెండ్రిక్స్ (బి)ఎన్గిడి 0, అక్షర్ పటేల్ (సి)హెండ్రిక్స్ (బి)బార్ట్‌మన్ 21, సూర్యకుమార్ యాదవ్ (సి)డికాక్ (బి)యాన్సెన్ 5, తిలక్ వర్మ (సి)మార్క్రమ్ (బి)సిపమ్లా 62, హార్దిక్ పాండ్యా (సి)బ్రెవీస్ (బి)సిపమ్లా 20, జితేశ్ శర్మ (సి)బార్ట్‌మన్ (బి)సిపమ్లా 27, దూబే (బి) బార్ట్‌మన్ 1, అర్ష్‌దీప్ (సి)మిల్లర్ (బి)బార్ట్‌మన్ 4, వరణ్ చక్రవర్తి (సి)మార్క్రమ్ (బి)బార్ట్‌మన్ 0, బుమ్రా (నాటౌట్) 0, అదనం 5. (19.1ఓవర్లలో ఆలౌట్) 162పరుగులు.

వికెట్ల పతనం: 1/9, 2/19, 3/32, 4/67, 5/118, 6/157, 7/158, 8/162, 9/162, 10/162 **బౌలింగ్:** ఎన్గిడి 3.1-0-26-2, యాన్సెన్ 4-0-25-2, సిపమ్లా 4-0-46-2, ఫెరైరా 1-0-14-0, బార్ట్‌మన్ 4-0-24-4, లిండ్గే 3-0-23-0.

దేశవాళీ క్రికెట్ ఆడనున్న కోహ్లి, పంత్

విజయ్ హజారే వన్డే టోర్నీకి ఢిల్లీ ప్రాబబుల్స్‌లో చోటు

న్యూఢిల్లీ: టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లి సంచలన నిర్ణయం తీసుకున్నాడు. దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారేలో ఆడనున్నాడు. ఈ విషయాన్ని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్(డిడిసిఎ) గురువారం ప్రకటించింది. విజయ్ హజారే టోర్నీలో ఆడనున్నట్లు కోహ్లి స్వయంగా తెలిపాడని డిడిసిఎ ఆ ప్రకటనలో పేర్కొంది. దీంతో విజయ్ హజారే ట్రోఫీ తాజా సీజన్ ప్రాబబుల్స్‌లో కోహ్లి పేరును చేర్చింది. అలాగే టీమిండియా యువ క్రికెటర్ రిషబ్ పంత్ కూడా ఢిల్లీ తరఫున ఆడేందుకు అంగీకరించాడని డిడిసిఎ తాజా ప్రకటనలో పేర్కొంది. డిడిసిఎ ప్రాబబుల్స్ లిస్ట్‌లో పంత్ పేరు కూడా ఉంది. టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఒత్తిడితో టెస్టులకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి గుడ్ బై చెప్పారని అంశాన్ని ప్రక్కన పెట్టినా.. బిసిసిఐ నిబంధనలకు అనుగుణంగా వీరిద్దరూ దేశవాళీ క్రికెట్‌లో ఆడేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

ఢిల్లీ ప్రాబబుల్స్ జట్టు: కోహ్లి, పంత్, లక్రా, యుగళ్ సైనీ, దివిజ్ మెహ్రా, సుజల్ సింగ్, రజనీశ్, అమన్ భార్తి, గోవింద్ మిట్టల్, సుమిత్, శుభమ్ దూబే, కేశవ్ దబాస్, రాహుల్ చౌదరి, సమర్థ్ సేఠ్, శివమ్ త్రిపాఠి, అన్మోల్, శివమ్ గుప్తా, లక్షయ్, మనన్ భరద్వాజ్, రౌనక్, మయాంక్ గుసైన్, కేశవ్ ఆర్‌సింగ్, లక్ష్మణ్, దివాన్ష్ రావత్, ప్రణవ్ రాజ్‌వన్షీ, ప్రన్ను విజయరణ్.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68